



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

మంగళవారం 17-03-2026 పేజీలు: 25


## కోడి పందేళ్ల పై టాస్కోర్స్ పంజా..



➤పద్మనాభం అడ్డలో భారీ పందేలకు కళ్ళు దువ్విన కోడి ➤పక్క సమాచారంతో టాస్కోర్స్ దాడులు ➤కోడి పందేళ్ల రైడ్స్ లో 73 మంది అరెస్ట్

2వ పేజీలో

## "ఒన్ వైజాగ్ - ఒన్ యాప్"తో ప్రజా సేవలు



2వ పేజీలో

- జీరో పావర్టీ దిశగా అడుగులు వేగవంతం చేయాలి
- స్వర్ణాంధ్ర లక్ష్యాల అమలులో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రతి కుటుంబానికి బేసిక్ సదుపాయాలు అందించడమే లక్ష్యం

విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్

# నేడు ప్రజా పాలనకు తెర..!!






3వ పేజీలో

☆ ముగినున్న జీవీఎంసీ కౌన్సిల్ కాల పరిమితి
☆ కొనసాగునున్న స్పెషల్ ఆఫీసర్ పాలన
☆ ఆరు నెలల కాలంలో వివాదాస్పద ఘటనలు



## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు రంగం సిద్ధం..



4వ పేజీలో

➪ నక్కపల్లిలో కార్యక్రమ స్థలాన్ని పరిశీలించిన హోం మంత్రి అనిత

## ఉల్లాస్ పరీక్ష లో బరితెగింపు.

●చూచిరాతలు., చేతిరాతలే.! ●మూడు శాఖల అధికారుల అండతో బరితెగించిన, ఇన్స్ట్రక్టర్లు, ఇన్విజిలేటర్లు.! ● ఇన్స్ట్రక్టర్లు, ఇన్విజిలేటర్లు అభ్యాసకుల గా మారిన వేళ.! ●జవాబు పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్.!



6వ పేజీలో

## భీమిలి శ్రీ నూకాలమ్మ అమ్మవారు ఉత్సవం కు భారీ బందోబస్తు



6వ పేజీలో

➲ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కటు ్టదిట్టమైన నిఘా ➲రికార్డింగ్ డ్యాన్సులు, అసభ్య కర నృత్యాలు చేస్తే ఉపేక్షించేది లేదు ➲సామాన్య భక్తులకు దర్శనం సజావుగా జరిగేలా చూడాలని సూచన

నార్త్ సబ్ డివిజన్ ఏసిపి అప్పలరాజు

# కోడి పందేళ్లపై టాస్క్ఫోర్స్ పంజా..

➤పద్మనాభం అడ్డలో భారీ పందేలకు కళ్ళు దువ్విన కోడి ➤పక్క సమాచారంతో టాస్కోర్స్ దాడులు ➤కోడి పందేళ్ల రైడ్స్ లో 73 మంది అరెస్ట్ ➤రూ.7,56,600 లక్షల నగదు,11 కోళ్లు,8 కార్లు,3 ద్విచక్ర వాహనాలు సీజ్ ➤ అసాంఘిక శక్తులపై దూకుడు పెంచిన టాస్క్ ఫోర్స్ ➤టాస్క్ ఫోర్స్ టీమ్ పనితీరు సీపీ హర్షం

క్రైం బ్యూరో, పద్మనాభం, మేజర్న్యూస్: విశాఖ టాస్క్ ఫోర్స్ పోలీసులు అసాంఘిక శక్తులపై దూకుడు పెంచారు.పక్కా సమాచారంతో ఆకస్మిక దాడులు నిర్వహిస్తూ, నేరస్తులకు నిద్ర లేకుండా చేస్తున్నారు. 24 గంటలు ఆన్ డ్యూటీ లో ఉంటూ,చీమ చిటుక్కుమన్న స్పందిస్తూ, నేరస్తులకు భయాన్ని పుట్టిస్తున్నారు. స్థానిక పోలీసుల కంటే ముందు గా సమాచారం సహకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆకస్మిక సోదాలు నిర్వహించి, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఈ క్రమంలోనే నార్త్ సబ్ డివిజన్ లో ఇటీవల పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించారు.పలువురు పై నిఘా పెట్టారు. పక్క ఆధారాలతో వారిని అరెస్టు చేసేందుకు సమాయత్తమవుతున్నారు.ఈ విషయంలో ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ముందుకు దూసుకుపోతూ, తమకు అప్పగించిన బాధ్యతలను కచ్చితత్వంతో నిర్వహిస్తున్నారు. భీమిలి,ఆనందపురం, పద్మనాభం శివారు ప్రాంతాల్లో జోరుగా సాగుతున్న కోడిపందాలపై కూడా టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించారు. అర్ధరాత్రి వరకు ఈ ప్రాంతాలలో పందెం రాయుళ్లు రెచ్చిపోతున్నారు. భారీగా కోడి పందేలు కాస్తూ, పెద్ద ఎత్తున నగదు చేతుల్లో మారుస్తున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన టాస్కోర్స్ పోలీసుల ఆపరేషన్ లో ఈ భారీ బాగోతం వెలుగులోకి వచ్చింది.పద్మనాభం మండలం, రేవిడి పంచాయతీ, రెడ్డి వారి కల్లాలు, రాయల్ గార్డెన్స్ లో యదేచ్ఛగా కోడి పందేలు జరుగుతూ ఉండటంతో, ఆ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులను నిర్వహించారు. ఉత్తరాంధ్రలో ఇప్పటివరకు ఇంత పెద్ద ఎత్తున టాస్క్ ఫోర్స్ జరిపిన దాడిగా స్థానికులు అభివర్ణిస్తున్నారు. కోడి పందేళ్ల స్థావరాలపై టాస్క్ ఫోర్సు నిర్వహించిన దాడులలో సుమారు 73 మందిని అరెస్ట్ చేశారు. ఈ దాడులలో రూ. 7,56,600 లక్షల నగదు, 11 కోళ్లు,8 కార్లు, 3 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. నిందితులకు 41 ఏ నోటీసులు జారీ చేశారు. సీఐ భాస్కర్ టీం చాలా చాకచక్యంగా పనిచేసి కోడి పందేల రాయుళ్లను కటకటాల వెనక్కి పంపించింది.



## - కేసు నమోదు పై సరిహద్దు సమస్య ?

టాస్క్ ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా కోడి పందేల రాయులను పట్టుకున్నప్పటికీ ఈ కేసు ఏ స్టేషన్ పరిధిలోకి వస్తుందని మీమాంస మొదలైంది. పద్మనాభం, భీమిలీ పోలీసుస్టేషన్ల సరిహద్దు కావడంతో అర్ధరాత్రి విఆర్వో కొలతలు వేసి పద్మనాభంగా తేల్చడం జరిగింది.దీని కోసం నగరంలో ఉన్న ఓ ఏసీపీ సైతం తర్జనభర్జన పడినట్లు తెలుస్తుంది. చివరకి పద్మనాభం సీఐ శ్రీధర్ కేసు నమోదు చేయడం జరిగింది. తర్వాత ఎటువంటి సమస్య లేకుండా కేసు ఒక కొలిక్కి తీసుకొచ్చారు.అర్ధరాత్రి వరకు టాస్కోర్స్ పోలీసులతో సమన్వాయం తో పద్మనాభం పోలీసులు గట్టి విధులు నిర్వహించారు.అనుక్షణం నిఘా పెట్టినప్పటికీ ఈ దాడులు జరగడం పై పద్మనాభం సీఐ కోడి పందేళ్ల నిర్వాహకుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్ లో పద్మనాభం మండలం కోడి పందేళ్లు అనే మాట వినపడకుండా చేస్తానని హెచ్చరించారు.

## - భీమిలీ ఎమ్మెల్యే అడ్డాలో అసాంఘిక కార్యకలాపాలు..

భీమిలి ఎమ్మెల్యే అడ్డాలోని నార్త్ సబ్ డివిజన్ ఎంచుకొని కోడి పందేలు అడిస్తున్న నేతలు ఎక్కువైపోయినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న పొలం అసాంఘిక కార్యకలాపాలు స్థానిక నేతల కనుసన్నలలో జరుగుతున్నట్లు కూడా చెబుతున్నారు. స్థానిక పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా కొందరు పోలీసుల కళ్ళు గప్పి తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. గతంలో పేకాట స్థావరాలు కొనసాగగా, నేడు కోడిపందాల బరులు నిర్వహిస్తూ వస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, నేతల అండదండలతో పబ్బం



గడుపుకుంటున్నారు. కొందరు కూటమి నేతలు అసాంఘిక శక్తులకు వంతపాడుతూ, వారికి సహకరిస్తూ ఉండటంవల్ల ఈ ప్రాంతంలో ఆసాంఘిక శక్తులు చెలరేగిపోతున్నాయి. యదేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. పోలీసుల అంటే భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఒకసారి పోలీసులను రాజకీయ నేతలు పేరు చెప్పి బెదిరిస్తున్నారు.

## - టాస్క్ ఫోర్స్ దూకుడు..

స్థానిక పోలీసుల వ్యవహారం ఎలా ఉన్నప్పటికీ కూడా టాస్క్ ఫోర్స్ పోలీసులు మాత్రం తమకు సమాచారం అందిన వెంటనే స్పందిస్తూ ఆకస్మిక సోదాలు చేపడుతూ నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నారు. ఇటీవల కాలంలో నార్త్ డివిజన్ పై అనేక కేసుల్లో టాస్క్ ఫోర్స్ దూకుడు పెంచింది. బెల్ట్ షాపులు,పేకాట స్థావరాలు,కోడి పందేళ్లు.. ఇలా అనేక కేసులు పట్టుకోవడం జరిగింది. ప్రత్యేకంగా సీపీ పర్యవేక్షణలో టాస్కోర్స్ ఈ దూకుడును మరింత పెంచింది. అది పగలైనా రాత్రయినా సరే, ఎలాంటి ప్రాంతం అయినా సరే, కరడుగట్టిన నేరస్తులైనా సరే, విషమ పరిస్థితి అయినా సరే వెనకంజ వేయకుండా, టాస్క్ ఫోర్స్ ధైర్యంగా ముందుకు వెళు తూ నేరస్తుల పై పంజా విసురుతుంది. స్థానిక పోలీసులకు భయపడిన నేరస్తులు టాస్క్ ఫోర్స్ అంటేనే హడలెత్తిపోతున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు వచ్చారంటే పరుగులు పెడుతున్నారు. ప్రస్తుతం విశాఖలో టాస్క్ ఫోర్స్ పోలీసులు కచ్చితత్వంతో పనిచేస్తూ, విశాఖ పోలీసు శాఖకు మరింత గౌరవాన్ని తీసుకువస్తున్నారు.

# ఒన్ వైజాగ్ - ఒన్ యాప్ తో ప్రజా సేవలు

● స్వర్ణాంధ్రఏ2047 లక్ష్యాల సాధనకు అధికారుల సమన్వయం కీలకం ● జీరో పావర్టీ దిశగా అడుగులు వేగవంతం చేయాలి ● స్వర్ణాంధ్ర లక్ష్యాల అమలులో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి ● ప్రతి కుటుంబానికి బేసిక్ సదుపాయాలు అందించడమే లక్ష్యం ● విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్

**విశాఖపట్నం, మార్చి 16, మేజర్న్యూస్:** స్వర్ణాంధ్రఏ2047 లక్ష్యాల సాధనలో భాగంగా నిర్ణయించిన పది సూత్రాల అమలుపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఆదేశించారు. రాష్ట్రాన్ని జీరో పావర్టీ దిశగా తీసుకెళ్లేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబానికి బేసిక్ ఫ్యామిలీ ఎమెనిటీస్ అందేలా చూడడంతో పాటు కమ్యూనిటీ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు కనెక్టివిటీ పెంపు, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, స్ట్రీట్ లైట్లు సమర్థంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెత్త నుంచి సంపద సృష్టించే వేస్ట్ టు వెల్త్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ఇటీవల ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల అమలుపై సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సేవల నాణ్యత పెంపు, ప్రభుత్వ ప్రధాన పథకాల అమలు, వాట్సాప్ గవర్నెన్స్పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్గదర్శి -- బంగారు కుటుంబం పథకం కింద ఫ్యామిలీ కార్డు ద్వారా కుటుంబాలకు అవసరమైన అన్ని ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బంగారు మిత్రులు, సీఎస్సార్ దాతలు, ఆన్లైన్ క్రౌడ్ సోర్సింగ్, అడాప్ట్ కార్యక్రమాల ద్వారా నిధులు సమీకరించి ప్రజలకు మరింత సహాయం అందించేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఫ్లాగ్షిప్ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో అమలు చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) వినియోగాన్ని పెంచాలని చెప్పారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.



## ఒన్ వైజాగ్ - ఒన్ యాప్ ద్వారా సేవలు విస్తరణ

పౌర సేవలను మరింత సులభతరం చేసేందుకు “ఒన్ వైజాగ్ -- ఒన్ యాప్” ద్వారా సేవలను విస్తృతంగా అందించడంతో పాటు సిటిజన్ సర్వీసుల్లో నాణ్యత పెంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలను మరింత వేగంగా అందించాలని సూచించారు. గ్రీవెన్స్‌లను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడుతూ 32 రంగాల్లో ఒక లక్ష మందికి స్కిల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా, అందులో 5,043 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. ఇక నుంచి జిల్లా ఉపాధి కల్పనాధికారిని స్కిల్ అధికారిగా కూడా పరిగణించనున్నట్లు వెల్లడించారు. పాప్యులేషన్ మేనేజ్‌మెంట్ విధానానికి అనుగుణంగా జిల్లాలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా ఒక శనివారం ప్రజా వేదికల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్‌చార్జ్ డీఆర్వో శేషశైలజ, సీపీవో శ్రీనివాసరావు, ఏడీసీ సత్యవేణి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా పాలనకు తెర !!

**ముగినున్న జీవీఎంసీ కౌన్సిల్ కాల పరిమితి ➡ కొనసాగునున్న స్పెషల్ ఆఫీసర్ పాలన ➡ ఆరు నెలల కాలంలో వివాదాస్పద ఘటనలు ➡ మారిన రాజకీయ పరిణామాలు ➡ ఐదేళ్ల పాలనలో మేయర్ ను మార్చడం ఇదే తొలిసారి..! ➡ ఈ ఏడాది చివరి వరకు జీవీఎంసీ ఎన్నికలు లేనట్లే ? ➡ కూటమి నేతల్లో మళ్ళీ నిరాశ..!!**

**విశాఖ సిటీ, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ కౌన్సిల్ కాలపరిమితి ముగియనుండడంతో ప్రజాపాలనకు తెరపడనుంది. ఐదేళ్ల కాలంలో జరిగిన రాజకీయ పరిణామాలు అనేక చర్చలకు దారి తీసింది. ముఖ్యంగా మేయర్ ను అవిశ్వాస తీర్మానం పెట్టి తొలగించడం రాజకీయ చర్చకు తెర లేపింది. అధికారంలో కూటమి ప్రభుత్వం ఉండటంతో జీవీఎంసీ మేయర్ పగ్గాలు కూడా కూటమికే ఉండాలని ఆలోచనతో విశాఖలో తొలిసారిగా ఒక మేయర్ ను అవిశ్వాస తీర్మానంతో తొలగించడం జరిగింది. ఆ తర్వాత కూటమి నుంచి టిడిపి అభ్యర్థి పీలా శ్రీనివాసరావు మేయర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జీవీఎంసీ చుట్టూ అనేక వివాదాలు చుట్టుముట్టాయి. కౌన్సిల్ పలు వివాస్పద నిర్ణయాలు తీసుకొని ప్రజల ఆగ్రహానికి గురైంది. మేయర్ గా ఓటమి అభ్యర్థి పదవి కాలం సుమారు 6 నెలలే అయినప్పటికీ కూడా కావాలని పట్టు పట్టి మరి వైసీపీ మేయర్ ను అవిశ్వాస తీర్మానంతో తొలగించడం వివాదాస్పదమైంది. అయితే అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కూటమి దగ్గర సరైన సంఖ్య లేనప్పటికీ వైసీపీ నుంచి కొందరు కార్పొరేటర్లను ప్రలోభ పెట్టి, వారిని తమ పార్టీలోకి చేర్చుకుని, వారి ఓటు ద్వారానే తీర్మానం నెగ్గి వైసిపి మేయర్ ను తొలగించి టిడిపి అభ్యర్థి నేరుగా పదవి అలంకరించడం జరిగింది. సుమారు నాలుగున్నరేళ్లు వైసిపి జీవీఎంసీపై పట్టు సాధించింది. వైసీపీ కార్పొరేటర్లు ఐక్యతగా ఉంటూ మేరకు అన్ని విధాలుగా సపోర్ట్ చేస్తూ, కూటమి కార్పొరేటర్ల వాగ్దాటిని ఎదుర్కొంటూ, జీవీఎంసీపై వైసీపీ తన బలాన్ని చూపించింది. అయితే అధికారంలో ఉన్నది కూటమి ప్రభుత్వం అయినప్పటికీ, జీవీఎంసీ పరంగా ఇక్కడ వారి ఆధిపత్యం లేకపోవడంతో టిడిపి, జనసేన, బిజెపి జీవీఎంసీ పై పట్టు కోసం ప్రయత్నాలు ప్రారంభించాయి. తన అప్పటికే జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ జీవీఎంసీ పరంగా సాగుతున్న అవినీతిని, కుంభకోణాలను ఎండ గడుతూ వైసీపీకి కొరకరాని కొయ్యగా మారారు. అయితే అదే సమయంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో చోటుచేసుకుంటున్న అవినీతిని కూడా ప్రశ్నించడం మొదలుపెట్టారు. దీంతో ఆయన కూటమి ప్రభుత్వానికి ఇబ్బందిగా మారారు. ఇదిలా ఉండగా అని టిడిపి, జనసేన వైసిపి కార్పొరేటర్ ల పై కూడా కొన్ని ఆరోపణలు ఉన్నాయి. వైసిపి కార్పొరేటర్ దీనిపై కూడా హిరంగంగా వ్యాఖ్యలు చేస్తూ నిలదీయడం ప్రారంభించారు. వైసిపి కార్పొరేటర్ మాత్రమే కాదు విశాఖకు చెందిన కీలక వైసిపి నేతలు కూడా ప్రెస్ మీట్ లు పెట్టి మరి ప్రశ్నించడం మొదలుపెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ జీవీఎంసీ పరంగా తమకు సరైన పట్టు లేకపోవడం, మరోపక్క వైసీపీ నేతలు ప్రభుత్వ విధానాలను ఎండగట్టడం చేస్తూ ఉండటంపై విసిగిపోయిన కూటమినేతలు ఎలాగైనా జీవీఎంసీ మేయర్ కుర్చీని కైవసం చేసుకోవాలని గట్టిగా అనుకోవడం జరిగింది. అప్పటికే కౌన్సిల్ కాల పరిమితి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయింది. ఇక ఆరు నెలల కాలపరిమితి మాత్రమే ఉంది. ఈ ఆరు నెలలలో పెద్దగా ఏమి చేయడానికి ఉన్నప్పటికీ కూడా, కూటమి అభ్యర్థి కచ్చితంగా మేయర్ గా ఉండాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఈ విషయంలో టిడిపి క్రియాశీలకంగా వ్యవహరించింది. అప్పటికే టిడిపి – జనసేన పార్టీ నేతల మధ్య కోల్డ్ వార్ నడుస్తుంది. ప్రభుత్వ కార్యక్రమాలలో జనసేన నేతలకు ప్రాధాన్య ఇవ్వడం లేదంటూ బహిరంగంగా చెప్పడం జరిగింది. ఒతటితో ఆగకుండా విషయాన్ని జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. జనసేన పార్టీని విశాఖలో టిడిపి నేతలు ప్రతిపక్షంగా చూస్తున్నారు. అసలు తమను పట్టించుకోవడం లేదు. చిన్న చూపు చూస్తూ, తమ నేతలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అంటూ జనసేన పార్టీ నేతలు బాహటంగానే తమ అసహనాన్ని తెలియజేయడం జరిగింది. ఇక బిజెపి నేతలు అయితే కూటమిలో ఉన్నప్పటికీ కూడా విభజనకు దూరంగా ఉంటూ వస్తున్నారు. విశాఖలో టిడిపి నేతలు రాజకీయంగా, అధికారకంగా ఆధిపత్యం చూపిస్తూ ఉండటం జనసేన నేతలు సహించలేకపోయారు. కొన్ని సందర్భాలలో ఇరు పార్టీ నేతలు మధ్య చిన్న పార్టీ గొడవలు కూడా జరిగినట్లు తెలుస్తుంది. తమ పార్టీ లేకపోతే మీ పార్టీ అధికారంలోకి వచ్చి ఉండేది కాదంటూ జనసేన – టిడిపి నేతలు రచ్చ రచ్చ చేసుకున్నారు. విశాఖ రాజకీయ పరిస్థితులపై ఎప్పటికప్పుడు టిడిపి అధిష్టానానికి నివేదికలు వెళ్తూ ఉండేవి. జనసేన పార్టీ అధినేతకు కూడా సమాచారం వెళ్తూ ఉండేది. అయితే విశాఖ మేయర్ పీఠం పై కూటమి ప్రభుత్వం కన్నేయడంతో అగ్గి మీద గుగ్గిలం అవుతూ వస్తున్న రెండు పార్టీ నేతలు పార్టీ అధిష్టానం ఆదేశాలతో ఒకటిగా పని చేయాల్సి వచ్చింది. బిజెపిని కూడా కలుపుకొని పూర్తిస్థాయిలో రంగంలోకి దిగి పని చేయడం మొదలు పెట్టడం జరిగింది. అప్పటికే సంఖ్యా బలం ఎక్కువ ఉన్న వైసిపి నుంచి కొంత మంది కార్పొరేటర్ లను ప్రలోభ పెట్టి తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేయడం ప్రారంభించారు. కొందరికి అనుకూలంగా తాయిలాలు కూడా ప్రకటించారు. అయితే కూటం ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ప్రభుత్వం నుంచి ఎటువంటి వేధింపులు ఉండవనే ఆలోచనతో, వార్డుల అభివృద్ధికి పుష్కలంగా నిధులు వస్తాయనే ఆలోచనతో, వైసిపి కార్పొరేటర్ కొందరు కూటమితో చేతులు కలిపి, వైసిపి మేయర్ ను కదిరి నుంచి దించేందుకు తమ పూర్తి సహకారాన్ని అందించారు. అయితే ఇక్కడ కూడా పెద్ద బాల విషయంలో జనసేనకు అన్యాయం జరిగిందని చెప్పవచ్చు. జీవీఎంసీలో కీలక పదవుల కోసం ఆశించి జనసేన చివరికి భంగ పడింది. ఎట్టకేలకు కూట మేయర్ అభ్యర్థిగా పీలా శ్రీనివాసరావును ఎన్నుకోవడం జరిగింది. ఆయన బాధ్యతలు చేపట్టడం కూడా జరిగింది. కానీ అప్పటినుంచే సమస్యలు మొదలయ్యాయి. కీలక అంశాలపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ విపక్షాలపై దాడిని ప్రారంభించడం జరిగింది. జీవీఎంసీ కౌన్సిల్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, ఏ నిర్ణయం తీసుకున్న ఇతర కౌన్సిల్ సభ్యులకు తెలియచేయకుండా, అప్పటికప్పుడే తీర్మానాలు చేయడం, వాటిని అమలు చేయడం పరిపాటిగా మారింది. పీలా శ్రీనివాసరావు ఆరు నెలల పదవీకాలంలో ఎన్నో అంశాలపై ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమ ఆధిపత్యం ప్రదర్శిస్తూ ఉండటం విపక్ష పార్టీలకు ఆగ్రహం తెప్పించింది. వైసిపి నేతలు అలాగే వామపక్ష పార్టీ నేతలు మేయర్ నిర్ణయాలను నిలదీస్తూ బహిరంగ ప్రశ్నిస్తూ ప్రజల తరపున పోరాటం చేస్తూ వచ్చారు. తమ గొంతు ఎంత విప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గీతం యూనివర్సిటీ భూముల విషయంలో మేయర్ కీలకపాత్ర వహించి ఏకపక్షంగా తీర్మానం చేసి, యూనివర్సిటీ కి కట్టబెట్టడంలో ఆయన సహకారం చేశారు. గీతం భూముల విషయంలో వైసిపి పార్టీ నేతలు అలాగే సిపిఐ సిపిఎం పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. గీతం ఆక్రమించిన భూములలో నిరసనలు కూడా నిర్వహించారు. ధర్నాలు చేపట్టారు. అయినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఈ ఒక్క విషయమే కాదు చాలా విషయాలలో ప్రజలకు సంబంధించిన అంశాలలో మేయర్ తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారాయి. ముఖ్యంగా గీతం యూనివర్సిటీ లో ఉన్న ప్రభుత్వ భూములు క్రమబద్ధీకరణ కు ఆమోదించడం తో కూటమి సర్కార్ తీరుపై అలాగే కౌన్సిల్ సభ్యులు పై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఈ నెల 17 తో కౌన్సిల్ కాల పరిమితి ముగియడంతో పూర్తిగా స్పెషల్ ఆఫీసర్ పాలనకు తెర పడనుంది. అయితే ఇప్పటికిప్పుడే జీవీఎంసీ ఎన్నికలు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ ఏడాది చివరి వరకు స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగే అవకాశం ఉంది. ఈ మేరకు ప్రభుత్వం తీసుకుంటున్న, చర్యలు నిర్ణయాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. కూటమి మేయర్ పదవిని ఆరు నెలలు పాటు కొనసాగించినప్పటికీ విశాఖ ప్రజలకు పెద్దగా ఒరిగింది ఏమీ లేదని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ ఆరు నెలల కాలంలో అనేక వివాదాలు జివిఎంసిని చుట్టుముట్టాయని ఆరోపిస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడే జివిఎంసి ఎన్నికలు జరిగితే మాత్రం ఫలితాలలో చాలా మార్పు వచ్చే అవకాశం ఉందని రాజకీయ పండితులు చెబుతున్నారు. కొన్ని నియోజకవర్గాలలో పూర్తిగా ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, ఆ వ్యతిరేకత ప్రజల తమ ఓటు ద్వారా చూపించే అవకాశం ఉందని అందువల్లే ఎన్నికలు త్వరగా జరిపించకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు.

## జివిఎంసి పీజీఆర్‌ఎస్‌కు 117 వినతులు



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 117 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం లో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, పి.నల్లనయ్య లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 117 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 25, ఈస్ట్ జోన్ కు 21, వెస్ట్ జోన్ కు 06, నార్త్ జోనుకు 25, సౌత్ జోన్ కు 07, పెందుర్తి జోన్ కు 11, అగనంపూడి జోన్ కు 01, గాజువాక జోన్ కు 07, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ఊ అకౌంట్సు విభాగమునకు 05, రెవెన్యూ విభాగమునకు 21, ప్రజారోగ్య విభాగమునకు 09, పట్టణ ప్రణాళిక విభాగమునకు 64, ఇంజినీరింగు విభాగమునకు 13, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 04 కలిపి మొత్తంగా 117 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి.విజయ భారతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.రమణ, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసీపీ లు, ఏసీపీ లు, యు సి డి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి కుమారి, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

: అల్లంపల్లి



**ఆరిలోవ, మార్చి 16, మేజర్‌న్యూస్:** ఆరిలోవ ప్రాంతానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ పార్టీ నాయకులు అల్లంపల్లి రాజబాబుకి అనకాపల్లి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం పరిశీలకులుగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు టి. జె. ఆర్. సుధాకర్ బాబు, శాసన మండలి సభ్యులు, పార్టీ ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ, రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, గోదావరి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు. కె. కె. రాజు, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, వీరి సహాయ సహకారం తో అనకాపల్లి జిల్లా ఎస్సీ విభాగం పరిశీలకులుగా పదవి రావడానికి కృషి చేసారని వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయడానికి, నా వంతు కృషి చేస్తానని రాష్ట్రంలో ఎస్సీలు అభివృద్ధి చెందాలంటే జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు.

# సూర్య అనకాపల్లి జిల్లా

## సజ్జల రామకృష్ణ రెడ్డి ని కలిసిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు



**పరవాడ, మార్చి 16, మేజర్‌న్యూస్:** విజయవాడ , తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలికలు సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు పైల శ్రీనివాసరావు . అనంతరం పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకలాపాలు, ప్రజల సమస్యలు మరియు భవిష్యత్తు కార్యక్రమాలపై సజ్జల రామకృష్ణ రెడ్డి తో పైల శ్రీనివాసరావు విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యల పై కూడా సూచనలు పొందినట్లు చెప్పారు., అదేవిధంగా మాడుగుల నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు, నాయకులు మరియు కార్యకర్తల సమన్వయంపై కూడా చర్చ జరిగినట్లు ఆయన వెల్లడించారు. పార్టీ శ్రేణులు మరింత ఐక్యంగా పని చేసి వైసీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి

**- అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత**

**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 16, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన,



నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను విని, వారికి భరోసాను కల్పిస్తూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు....జిల్లా జాయింట్ కలెక్టర్ .సౌర్య మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా అధికారులు కృషి చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ కు విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 145 అర్జీలు అందాయి. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్ కు 169 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

## ఎం.వి.ఆర్ తీర్థయాత్ర బస్సులు ప్రారంభం

**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 16, మేజర్‌న్యూస్:** వ్యాపారవేత్త సంఘ సేవకుడు ఆధ్యాత్మికుడు అయిన ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) నేతృత్వంలో గల ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తీర్థయాత్రల కోసం ప్రత్యేక బస్సులు నర్సింగరావు పేటలోని ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం నుండి ఆదివారం కొండుపాలెం గ్రామ భక్తులతో ఘనంగా బయలుదేరాయి. ఈ మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన సింహాచలం, రుషికొండ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం అలాగే అన్నవరం మొదలగు ఆలయాల దర్శనాల కోసం ఈ బస్సులు బయలుదేరాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం సాగేందుకు ట్రస్ట్ తరపున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా, భక్తులకు తాగునీరు, టిఫిన్, భోజనం వంటి సౌకర్యాలు కల్పించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని తీర్థయాత్ర బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. భక్తులు ఆనందోత్సాహాలతో తీర్థయాత్రకు



బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి గైపూరి రాజు తో పాటు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు రంగం సిద్ధం..

- హోం మంత్రి అనిత
- ప్లాంట్ శంకుస్థాపన చేయనున్న ప్రాంతాన్ని పరిశీలించిన హోం మంత్రి అనిత
- ఈ నెల 23వ తేదీన స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్
- కూటమి నాయకులంతా బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- మంత్రులు కొల్లు రవీంద్ర, అనిత



**నక్కపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్:** ఈ నెల 23న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాయకరావుపేట నియోజకవర్గం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై సోమవారం నక్కపల్లిలో హోం మంత్రి వంగలపూడి అనిత నివాసంలో కూటమి నేతల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లి రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భద్రతా బందోబస్తు, కార్యక్రమ నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. పర్యటనకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో జనసమీకరణ, ఆహారం, రవాణా తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి తొలిసారి పాయకరావుపేటకు వస్తున్న నేపథ్యంలో భారీ స్థాయిలో స్వాగత ఏర్పాట్లు చేయాలని హోం మంత్రి అనిత అధికారులకు సూచించారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో జిల్లాలో వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ప్రణాళికలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ఈ లక్ష్యాలను ప్రజలందరికీ తెలియజేసేలా కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. కూటమి నాయకులంతా బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ఆశయాలు, ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జోన్-1 కోఆర్డినేటర్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, కార్పొరేషన్ చైర్మన్లు మల్ల సురేంద్ర, పి.జి.వి.ఆర్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్లో జరిగే నెలరోజుల ఉత్సవాలను జయప్రదం చేయండి

**- శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ**



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 16, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరను రాష్ట్ర పండుగగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా గత ఏడాది జాతర నెల రోజులు అనకాపల్లి పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్ నందు ప్రతిరోజు అనకాపల్లి ప్రాంత ప్రజలకు చుట్టుపక్కల గ్రామ ప్రజలకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని భక్తి భావాన్ని, పంచే విధంగా పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్నలను పొందిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో రేపటి నుంచి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజు జరిగే కార్యక్రమాలను వీక్షించి అమ్మవారి నెలరోజుల ఉత్సవాలను జయప్రదం చేయాలని పట్టణ ప్రజలను శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఒక ప్రకటనలో కోరారు.




## ఉద్యాన పంటలకు అధిక రాయితీలు

### కనిమెల్లలో రైతన్న మీకోసం వారోత్సవాల ప్రారంభం



**పూసపాటిరేగ, మార్చి 16, మేజర్ న్యూస్ :** ఉద్యానవన పంటలకు ప్రభుత్వం అధిక రాయితీలను కల్పిస్తుందని మండల వ్యవసాయ అధికారిని కె నీలిమ అన్నారు. మండలంలోని కనిమెల్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వారోత్సవాలు సోమవారం ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీలిమ మాట్లాడుతూ రైతులందరూ అధునాతన వ్యవసాయ సాంకేతికత ఉపయోగించి వ్యవసాయం చేయాలని తద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయం అలవాటు చేసుకోవాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతు కూడా ఏపీ ఏఐఎంఎస్ యాప్ ఇనిస్టాల్ చేసుకోవాలని దీనిలో ఆయా రైతు పొలాలు, తాజా వ్యవసాయ సూచనలు, వాతావరణం సమాచారం, చీడపీడల నివారణలు,అధికారుల వివరములు, మార్కెట్ ధరలు,పంట నష్టాలు మొదలైనవి తెలుసుకోవచ్చని అన్నారు. అలాగే 1.నీటి భద్రత 2.డిమాండ్ ఆధారిత పంటల సాగు 3.అగ్రి టెక్ 4.ఫుడ్ ప్రాసెసింగ్ 5.ప్రభుత్వం నుండి మద్దతు ధర అనే 5 సూత్రాలు పాటించాలని తెలిపారు.ఖరీఫ్ పంటల ప్రణాళిక సాగు పీఎండిఎస్ గురించి చర్చించారు. అదే విధంగా ఉద్యాన వన సాగు కు ప్రభుత్వం వారు అధిక రాయితీ ఇస్తున్నారని ఎవరైనా కొత్తగా ఉద్యాన వన పంటలు వేయదలచిన రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శంకరరావు, మాజీ ఎంపీపీ చిన్నంనాయుడు, కనిమెళ్ళ గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



**నెల్లిమర్ల, మార్చి 16 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగానే కాకుండా, ఒక లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పేర్కొన్నారు. నెల్లిమర్ల మండలం రామతీర్థంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్య సాధనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడంలో రైతుల పాత్ర కీలకమని, అందుకే వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మి, టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు, నాయకులు పోతల రాజప్పన్న, తాడ్డి సత్యనారాయణ, బొంతు వెంకటరమణ పాల్గొన్నారు.

## అయిదేళ్లలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు







**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం పాలక వర్గ సభ్యుల సాధారణ సమావేశం జరిగింది. అజెండాలో పొందుపర్చిన 14 అంశాలతో పాటు, టేబుల్ అజెండాలో పెట్టిన మూడు అంశాల్లో కూడిన ఎజెండాలో 15 అంశాలకు ఆమోదం తెలిపి, విజ్జి మైదానంలో నిర్మించిన మరుగుదొడ్లకు రూ.10 లక్షలు చెల్లించాలని పెట్టిన అంశాన్ని కౌన్సిల్ తిరస్కరించింది. అలాగే మూడు టేబుల్ ఎజెండాలోను అంశాల్లో ఒకటి ఎత్తుబ్రిడ్జి కింద ఉన్న ఆరు గదులు భవనం పిఏసిఎస్‌కు లీజుకు ఇచ్చే అంశాన్ని తిరస్కరించి అంశాలను ఆమోదించింది.

**నేటితో ముగిసిన పదవీకాలం : అభివృద్ధికి సహకరించిన అధికారులకు ధన్యవాదాలు**

పాలకవర్గం పదవీకాలం మంగళవారంతో ముగిసిన నేపథ్యంలో చిట్టచివరి పాలకవర్గ సభ్యుల సాధారణ సమావేశంలో నగర అభివృద్ధికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు మేజర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి,ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేశ్వరరావు (రాజేశ్) తోపాటు పలువురు సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. పదవీకాలం ముగిసినప్పటికీ విజయనగరం అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. ముందుగా సీనియర్ కార్పొరేటర్ ,ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, అల్లు చాణక్య, రామకృష్ణ, ప్రభాకరరావు, పి.పద్మావతి, రూపాదేవి, కె. తవిటి రాజు, 45 వ డివిజన్ కార్పొరేటర్ సంతోషి మరికొంతమంది కార్పొరేటర్లు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో పాలనాపరమైన అంశాలను, ప్రజలకు మెరుగైన సేవలు అందించామని తెలిపారు. ఐదేళ్ల కాలంలో రూ200 కోట్లతో 11 వాటర్ ట్యాంక్ లు, 28 ఫౌంటెన్లు, మహిళా పార్కు, చిల్డ్రన్ పార్కు, జూనియర్ కళాశాల, మెడికల్ కళాశాల, ఆచంట గార్డెన్, చెరువులు సుందరీకరణ పనులు చేపట్టామని చెప్పారు. అనంతరం టిడిపి సభ్యురాలు కె.రాధమణి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి శూన్యమని, అవమానాలు, ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కమిషనర్ బి బాలస్వామి, అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు,ఈఈ పిఎస్ వివి ప్రసాద్,డీఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఏడు ఎకరాల భూ వివాదంపై

## ఎమ్మెల్యే బేబి నాయనను ఫోన్ చేసిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల

### - నేరుగా మిమ్మల్ని కలసి మాట్లాడుతా : బేబి నాయన - నో చెప్పిన షర్మిల



**బొబ్బిలి, మార్చి 16: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం పారాది గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు మల్లంపేటకు చెందిన వారు ఎమ్మెల్యే బేబినాయన తమ భూములను వాడుకున్నారని ఫిర్యాదు చేశారు. బొబ్బిలిలో 1991 ఏడాది లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 635 సర్వే ఏడు ఎకరాల భూమిని పేదలకు ఇచ్చారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బేబినాయన ఆయన అనుచరులు తమ భూములను లాక్కున్నారని తెలిపారు. అలాగే ఇప్పుడు కూడా తమకు రైతు భరోసా అందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బేబినాయనకు నేరుగా ఫోన్ చేయడం జరిగింది. ఈ మేరకు షర్మిల బేబి నాయనతో మాట్లాడుతూ పేద ప్రజలకు సంబంధించిన భూములను మీరు,మీ మనుష్యులు వాడుకున్నారని మీ పై ఆరోపణలు చేయడం జరిగిందని చెప్పారు.

దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరుగా మిమ్మల్ని కలసి మాట్లాడుతానని చెప్పగా, ఆమె నో చెప్పడం తో అక్కడ ఉన్న వారు ఆశ్చర్య పోయారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె! మజాకా అని ఆశ్చర్యపోయారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ తనతో మాట్లాడవలసిన అవసరం లేదని నేరుగా మీ ఫిర్యాదు దారులతో మాట్లాడాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బేబి నాయన మాట్లాడుతూ తాము వందలాది ఎకరాలు దానం చేశాం వారి భూములు మాకెందుకు అంటూ షర్మిల మేడం కు సమాధానం ఇచ్చారు. అనంతరం ఆమె పేద రైతులు తో మాట్లాడుతూ కలెక్టర్ దృష్టికి వెళ్ళి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు



**రామభద్రపురం, మార్చి 16 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో సోమవారం ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. రెండు సెంటర్లలో జరిగిన ఈ పరీక్షలకు ఒక సెంటర్లో 218 మందికి గానూ ఇద్దరు గైర్హాజరయ్యారు. మరొక సెంటర్లో 230 మందికి 230 మంది హాజరయ్యారు. ఎటువంటి మాస్ కాపియింగ్ గానీ జరగకుండా వ ఎండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి చర్యలు చేపట్టారు. అలాగే ఈ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తూ ఎస్ఐ వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో సీతారామ్‌కు కాంస్య పతకం



**విశాఖసిటీ, మార్చి 15, మేజర్‌న్యూస్:** మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో నగరానికి చెందిన జి. సీతారామ్ కాంస్య పతకం సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా సోమవారం హెచ్‌ఎల్‌సీ--2లో స్టేట్ బ్యాంక్ తరపున ఆయనను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎల్‌సీ--2 ఏజీఎం కె. మల్లికార్జునరావు మాట్లాడుతూ కృషి ఉంటే వయస్సుతో సంబంధం లేకుండా విజయాలు సాధించవచ్చని జి. సీతారామ్ నిరూపించారని అన్నారు. ఆయన గతంలో డిఫెన్స్ విభాగంలో ఆర్మీ సిబ్బందిగా పనిచేసి దేశానికి సేవలందించారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం స్టేట్ బ్యాంక్‌లో చేరి తన సేవలను కొనసాగిస్తున్నారని చెప్పారు. 50 సంవత్సరాల వయసులో మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికై థాయిలాండ్‌లోని రచ్చబూరి నగరంలో జరిగిన పోటీల్లో 400 మీటర్ల పరుగు విభాగంలో కాంస్య పతకం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి తగిన ప్రోత్సాహం లభించకపోయినా ఆర్థిక పరిస్థితుల కారణంగా ఉద్యోగంలో చేరాల్సి వచ్చిందన్నారు. పదవీ విరమణ అనంతరం స్టేట్ బ్యాంక్‌లో చేరిన తర్వాత బ్యాంకు సిబ్బంది ప్రోత్సాహంతో తాను వయసును మరిచి క్రీడల్లో ముందుకు సాగగలిగానని తెలిపారు. తనకు ప్రోత్సాహం అందించిన బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు ఆర్. శ్రీనివాసు, బసవ శ్రీనివాసరావు, పి. సూర్యశంకర్‌తో పాటు హెచ్‌ఎల్‌సీ--2 ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భీమిలి శ్రీ నూకాలమ్మ అమ్మవారు ఉత్సవంకు భారీ బందోబస్తు

**★ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ★ రికార్డింగ్ డ్యాన్సులు, అసభ్యకర నృత్యాలు చేస్తే ఉపేక్షించేది లేదు ★ సామాన్య భక్తులకు దర్శనం సజావుగా జరిగేలా చూడాలని సూచన ★ నార్త్ సబ్ డివిజన్ ఏసిపి అప్పలరాజు**



**భీమిలి, మార్చి 16, మేజర్‌న్యూస్:** మార్చి 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు భీమిలిలో జరగనున్నటువంటి శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకొని 250 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించినట్లు నార్త్ సబ్ డివిజన్ ఏసిపి అప్పలరాజు తెలిపారు. ఎంతో విశిష్టత కలిగినటువంటి శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉండటంతో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు ఏసిపి తెలియజేశారు. ముఖ్యంగా పెద్ద ఎత్తున భక్తులు రావడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా రూట్ మార్పుకు సన్నాహాలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అమ్మవారి పండగ సందర్భంగా రికార్డింగ్ డాన్స్ లు అసభ్యకర నృత్యాలు చేస్తే ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసిపి అప్పలరాజు హెచ్చరించారు. అమ్మవారి ఉత్సవంను పురస్కరించుకొని పెద్ద ఎత్తున ప్రముఖులు వచ్చే అవకాశం ఉండడంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. మరీ ముఖ్యంగా సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా దర్శనాలు అందేలా చూడాలని భీమిలి పోలీసులను ఆయన ఆదేశించారు. అమ్మవారి ఉత్సవం సందర్భంగా భీమిలి ప్రాంత ప్రజలు కుటుంబాలతో కలిసి సంతోషంగా పండుగను జరుపుకోవాలని, అలాకాకుండా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన, జూదం ఆడిన ఏ స్థాయి వ్యక్తులనైనా విడిచిపెట్టేది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.మరీ ముఖ్యంగా భీమిలి ప్రాంతంలో ఉన్నటువంటి రౌడీషీటర్స్ ఎవరైతే ఉన్నారో, వాళ్లు అమ్మవారి పండగ సందర్భంగా భీమిలి ప్రాంతంలో ఎటువంటి అల్లర్లు, దాడులు నిర్వహించిన, అటువంటి వారిపై కేసు నమోదు చేస్తామని ఏసిపి హెచ్చరించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ కమిటీతో భీమిలి పోలీసులు సమీక్ష కార్యక్రమం నిర్వహించారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు

**- జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసిన నగర పోలీసు కమిషనర్**





**విశాఖ క్రైం, మార్చి 16 మేజర్ న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నగర పోలీసు కమిషనర్ శంఖబత్రబాగ్చి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నగర పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1901 మార్చి 16న ప్రస్తుత చెన్నై నగరంలో పొట్టి శ్రీరాములు జన్మించారని తెలిపారు. చిన్నప్పటి నుంచే ఆయనలో సేవాభావం, దేశభక్తి, నిబద్ధత వంటి గొప్ప లక్షణాలు ఉన్నాయని పేర్కొన్నారు. దేశ సేవ కోసం తన సుఖవంతమైన జీవితాన్ని త్యాగం చేసి స్వాతంత్ర్య సమరయోధుడిగా మారారని చెప్పారు. అలాగే మహాత్మా గాంధీ ఆలోచనల ప్రభావంతో అహింసా మార్గంలో పోరాటం చేసిన మహనీయుడని గుర్తుచేశారు. అప్పటి మద్రాసు రాష్ట్రంలో ఉన్న తెలుగు మాట్లాడే ప్రాంతాలను ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ 1952 అక్టోబర్ 19న మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. 58 రోజుల పాటు నిరాహార దీక్షను కొనసాగిస్తూ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. అనంతరం భాషా ప్రాతిపదికన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ఆయన త్యాగాన్ని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరవలేరని చెప్పారు. యువత పొట్టి శ్రీరాములు జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# ఉల్లాస్ పరీక్ష లో బరితెగింపు చూచిరాతలు చేతిరాతలే!

**- మూడు శాఖల అధికారుల అండతో బరితెగించిన, ఇన్స్ట్రక్టర్లు, ఇన్విజిలేటర్లు.! - ఇన్స్ట్రక్టర్లు, ఇన్విజిలేటర్లు అభ్యాసకుల గా మారిన వేళ.! - జవాబు పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్.!**

**మెరకముడిదాం, మార్చి 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అక్షరాస్యతను పెంపొందించే లక్ష్యంతో "అక్షర ఆంధ్ర" పేరుతో 2029 నాటికి నూరు శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా "ఉల్లాస్ అక్షర ఆంధ్ర" పరీక్ష అనగా సంఖ్య శాస్త్ర మూల్యాంకన పరీక్షను ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లోనూ నిర్వహించడం జరిగింది. మండలంలో 53 కేంద్రాలలో ముందుగా నమోదు చేసిన ప్రకారం 2977 మంది అభ్యాసకులు ఉండగా, ఆ సంఖ్య 2805 తగ్గింది. గౌరవ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలతో 2805 మందికి మాత్రమే ఈ పరీక్షలు నిర్వహించారు. ఇందులో 2641 మంది మాత్రమే పరీక్షకు హాజరైనట్లు పరీక్ష నిర్వహణ అధికారుల్లో ఒకరైన మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. పరీక్ష నిర్వహణ, ఉత్తీర్ణత శాతంపై మండల విద్యాశాఖ అధికారిని ప్రశ్నించగా ఈ ప్రశ్నాపత్రాలను ఇంకా మూల్యాంకనం జరపలేదని అన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఈ పరీక్షా పత్రాలు పంపించి మూల్యాంకన చేసిన పిమ్మట మాత్రమే మిగతా విషయాలు వెల్లడిస్తామని వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఈ ఉల్లాస్ పరీక్ష నిర్వహణ అంతా ఉత్తి బఫ్ఫే.. పరీక్ష జరిగిన విధానాన్ని బట్టి చూస్తే, ఈ ఏడాదికి ఇదో పెద్ద ఫ్రాడ్ కార్యక్రమముగా అభివర్ణించాల్సి ఉంటుందని, ఈ పరీక్ష జరిగే విధానమును చూసిన మేధావి వర్గం కూడా ఈ పరీక్ష జరిగిన విధానంపై విమర్శనాస్త్రాలు ఎక్కిపెడుతుంది. ఆదివారం ఉల్లాస్ పరీక్ష కు హాజరయ్యే 2805 మంది అభ్యాసకులను ఎలాగైనా పాస్ చేయించాలని కృతనిచ్చయంతో ఉన్న మండల విద్యాశాఖ, మండల వెలుగు, ఉపాధి హామీ కార్యాలయ అధికారులు అందుకు అనుగుణంగా ఇన్విజిలేటర్లకు, ఇన్స్ట్రక్టర్లకు మౌఖిక ఆదేశాలు ముందే జారీ చేసినట్లు తెలియవచ్చింది. అభ్యాసకులను పాస్ చేయించే బాధ్యత మీదేనని వారికి ముందు రోజే మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అందుకు అనుగుణంగానే పరీక్షా కేంద్రాల్లో చూచి రాతలు, చేతిరాతలు అభ్యాసకుల అయిన వాళ్లు, అభ్యాసకులు కాని వాళ్ళు అందరూ కలిపి మొత్తానికి ఎలా గోలా అభ్యాసకులకు ప్రభుత్వం నిర్ధారించిన మార్కులను వేసి పాసు చేయించి చేతులు దులుపు కొన్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు ఈ ఉల్లాస పరీక్షను తమ అధికారులు సమర్థవంతంగా నిర్వహించారని భావించి ఉంటే కనక, ఒక్క సారి ఈ పరీక్షా పత్రాలను పరిశీలిస్తే ఈ చూచి రాత, చేతి రాత బండారం, బాగోతం బయటపడే అవకాశము లేకపోలేదని మేధావి వర్గం భావిస్తోంది. నిజానికి చెప్పాలంటే పరీక్ష మొదలు, చివరిదాకా అంతా చూచి రాతలు, చేతిరాతలే ! ఒక పక్క ఎడమచేత్తో, మరో పక్క కుడిచేత్తో ఒకరే రాసినట్టు అర్థమయిపోతుందని, రకరకాలుగా విన్యాసాలు చేస్తూ ఈ పరీక్షలు రాసిన దాఖలాలు ఆధారాలతో సహా వెలుగులోకి వచ్చాయి. పరీక్షలు కండక్ట్ చేసిన మండలంలోని మూడు శాఖల అధికారులే ఇలా ప్రోత్సాహం అందించడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పరీక్షను కండక్ట్ చేసిన మండల విద్యాశాఖ, మండల వెలుగు, ఉపాధి హామీ అధికారులు అండతో ఇన్స్ట్రక్టర్లు, ఇన్విజిలేటర్లు బరితెగించి ఈ పరీక్షలు పోటీ పడి అభ్యాసకులు రాకుండానే, పరీక్షలు మొదలెట్టి "తొందరపడి ఓ కోయిల ముందే కూసింది" అన్నట్లు సమయం పూర్తి కాకపోయినా పరీక్షా సమయం ముగియక పోయినా ముందుగానే మంగళం పాడేశారు. ఉన్నతాధికారులు వద్ద మాట పడకుండా ఉండడానికి మాత్రం ఫోటోలతో అభ్యాసకులు పరీక్ష రాస్తున్న కలరింగ్ ఇచ్చేసి జాగ్రత్త పడినట్లు విమర్శలు వస్తున్నాయి. పరీక్ష పత్రంలో పొందుపరిచిన మూడు విభాగాలలో ఒక్కో విభాగానికి 50 మార్కులు చొప్పున 150 మార్కులు ఉంటాయి. ఒక్కో విభాగంలో 17 మార్కులు అభ్యాసకుడు పొందవలసి ఉంటుంది. అలా పొంద గోరని యెడల ఆ అభ్యాసకునికి ఐదు గ్రేస్ మార్కులు ను నిబంధనల ప్రకారం ఇన్విజిలేటర్ కలపవలసి ఉంటుంది." కంచే చేను మేసిన చందాన" ఇన్స్ట్రక్టర్లు, ఇన్విజిలేటర్లే, అభ్యాసకుల గా వ్యవహరించి ఈ ఉల్లాస్ పరీక్షను అభ్యాసకుల తో సంబంధం లేకుండా రాసి పడేశారన్న విమర్శలు ఉన్నాయి. అవసరం మేరకు ప్రశ్నా పత్రాల మార్కులను సర్దుబాటు చేసి ఈ "ఉల్లాస్" కార్యక్రమాన్ని అభాసపాలు చేశారని బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరీక్షలు అంతా ఫ్రాడ్ అని ముందు నుంచే పత్రికలు, ప్రసార సాధనాలు గగ్గోలు పెట్టినా జిల్లా ఉన్నతాధికారులు మాత్రం దీనిపై ఇసుమంత అయినా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఆదివారం మండలంలో జరిగిన పరీక్షా పత్రాలుపై జిల్లా అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి తప్పుడు లెక్కలు లేకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




# పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

**- పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ , యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**



**నరసన్నపేట, మార్చి 16 మేజర్ న్యూస్:**స్థానిక వైయస్సార్ కార్యాలయంలో అమర్ జీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించి నేడు ఆంధ్రుడు సగర్వంగా తలెత్తుకునేలా నిలబెట్టిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, గతం మర్చిపోతే భవిష్యత్తు ఉండదని తెలిపారు. యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ పొట్టి. శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమని, 56 రోజులు పాటు రాష్ట్ర అవతరణ కోసం నిరాహార దీక్ష చేసి తెలుగువాడి ఆత్మగౌరం కాపాడేందుకు తను ప్రాణాలు విడిచిపెట్టి తెలుగు జాతి ఖ్యాతిని దేశ నలుమూల చాటిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు వాన గోపి, ముద్దాడ బైరాగి నాయుడు, రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న,జిల్లా కార్యదర్శి మెజ్జాడ శ్యామలరావు , మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు , రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి బంకుపల్లి శర్మ,వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు , జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, మండల విభాగం అధ్యక్షులు దుల్ల రమణ, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగవంసపు డేవిడ్ , పొట్నూరు పృధ్విరాజ్ , కోటిపల్లి శ్రీనివాస్, తోట భార్గవ్, కనపల అరవింద్, చిట్టి రవి , బాన్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్టర్లకు దోచి పెట్టేలా మోడీ కొత్త చట్టం

**-ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో పేదలకు భారం**
**-మోదీ తెచ్చిన గ్రామ్ జీ చట్టం తో గ్రామ స్వరాజ్యం వినాశనం-పిసిసి అధ్యక్షురాలు షర్మిల**



**ఆమదాలవలస, మార్చి 16, మేజర్న్యూస్:**మోడీ తెచ్చిన గ్రామజీ చట్టంతో గ్రామ స్వరాజ్యం వినాశనం చేస్తుందని, ఈ చట్టం కాంట్రాక్టర్లకు దోచి పెట్టేలా మోడీ కొత్త చట్టం చేశారని రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఆమదాల వలస మండలం కొర్లకోట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాటా- మంతి కార్యక్రమం జిల్లా డిసిసి అధ్యక్షులు సనపల అన్నాజీ రావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిలరెడ్డి మాట్లాడుతూ 125 రోజులు పనికల్పన పచ్చి అబద్ధమని సగటున 52 రోజులు పని కల్పించలేకపోయారని అన్నారు. గ్రామాలకు హాని చేసే చట్టానికి చంద్రబాబు, పవన్ మద్దతు తెలపడం సిగ్గుచేటుని దుయ్యబట్టారు.రాష్ట్ర హక్కులపై మోడీ కాలర్ పట్టుకుంటా అని చెప్పిన జగన్ మోదీకి బానిస గా మారారని అన్నారు.ముగ్గురు కలిసి ఆంధ్ర రాష్ట్ర ఆత్మగౌరవాన్ని మోడీ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే చట్టాన్ని పునరుద్ధరిస్తాం.150 రోజులకు పని దినాలను పెంచుతాం అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ నిర్వీర్యం చేసిందని, గాంధీ పేరు తొలగించడం దారుణ మన్నారుపేద ప్రజల పొట్టగొట్టే చట్టం మన్రేగా చట్టానికి గ్రామ్ జి చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. మన్రేగా చట్టం కింద పనుల నిర్ణయాధికారం గ్రామసభలది, మోడీ తెచ్చిన కొత్తచట్టంలో పనులు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.గ్రామాల్లో ఎం పనులు చేయాలో ఢిల్లీలో కూర్చున్న వాళ్లకు ఏం తెలుస్తుందని అన్నారు.40 శాతం నిధులు రాష్ట్రంపై మోపడం ఏపీ భరిస్తుందా,గ్రామ్ జి చట్టం రాష్ట్రానికి 5 వేల కోట్ల భారం గ్రామ్ జి చట్టంతో రాష్ట్రంపై భారం పడుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మద్దతు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే రాష్ట్రం 12 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని,అప్పుల రాష్ట్రంలో ఉపాధికి 5 వేల కోట్లు కేటాయిస్తారా అని ప్రశ్నించారు. చట్టానికి మద్దతు ఇచ్చి మోడీ దగ్గర నిధులు ఇవ్వాలని ఎందుకు దేహి అంటున్నారని మండి పడ్డారు.మోదీ చట్టానికి జగన్ సైతం వ్యతిరేకించడం లేదని, జగన్ సైతం మోదీకి బానిస, కీలు బొమ్మగా మారారని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన , వైసీపీ పార్టీలు మోదీకి గులాం గురి చేసే పార్టీలగా తయారయ్యారని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తే మార్పు వస్తుందని, కాంగ్రెస్ అధికారంలో వస్తే రాష్ట్రం బాగుపడుతుంది.కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్రంలో సువర్ణ అధ్యాయం మొదలు అవుతుందని పిసిసి అధ్యక్షురాలు షర్మిల అన్నారు. వైయస్సార్ హయాంలో ఆనాడు రాష్ట్రంలో 1.10 కోట్ల కార్డులు ఉండేవని, గడిచిన 5 ఏళ్లలో 50 లక్షల కార్డులు తొలగించారని షర్మిల అన్నారు. గ్రామ్ జి చట్టం పేదల పొట్ట కొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపుతుందని అన్నారు. 80 వేల కోట్లను మోదీ తరుపు బడా కాంట్రాక్టర్లకు దోచి పెట్టేలా కొత్త చట్టం ఉందని తెలిపారు. పని గంటలు 12 గంటలకు పెంచడం దారుణం అని అన్నారు. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామ్ జి చట్టం రద్దు చేసేవరకు కాంగ్రెస్ ఉద్యమం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, మాజీ కేంద్రమంత్రి జెడి శీలం, జిల్లా డిసిసి అధ్యక్షులు సనపల అన్నాజీరావు, పేడాడ పరమేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొడ్డేపల్లి గోవింద్ గోపాల్, బసవ షణ్ముఖరావు, బొత్స రమణ, జిల్లా నాయకులు, మండల నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం



**- పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం**
**- ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**
**-డాక్టర్ దానేటి శ్రీధర్ అందజేసిన వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం**

**ఆమదాలవలస, మార్చి 16, మేజర్ న్యూస్:**ఆమదాలవలస పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. ఆమదాలవలస మున్సిపాలిటీకి డాక్టర్ దానేటి శ్రీధర్ అందజేసిన మంచినీటి వాటర్ ట్యాంకర్, ట్రాక్టర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 8.5 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన వాటర్ ట్యాంకర్ ను అందించినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమని తెలిపారు. పట్టణంలో నీటి అవసరాలు ఉన్న ప్రాంతాలకు ఈ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయడం సులభమవుతుందని చెప్పారు. సమాజ సేవలో భాగంగా దానేటి శ్రీధర్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఈ ట్యాంకర్‌ను అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో తమ ట్రస్ట్ ఎప్పటికప్పుడు సహకరిస్తుందని తెలిపారు. ఈ వాటర్ ట్యాంకర్ ద్వారా పట్టణ ప్రజలకు వేసవికాలంలో తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత విద్యాసాగర్, మాజీ వైస్ చైర్ పర్సన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, అట్ల టిడిపి అధ్యక్షులు సంపద రావు మురళి, టిడిపి మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, ఇంజరాపు విశ్వనాథం, కూన ఆంజనేయులు, పాతిన రమణ, సనపల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవికి ఘన నివాళులు



**శ్రీకాకుళం మార్చి 16 మేజర్ న్యూస్:**అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఈ రోజు డి. ఆర్. ఒ. లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ. మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయునిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన జీవితమంతా సమాజ సేవ, హరిజనోద్ధరణ, ఖాదీ ప్రచారం వంటి ప్రజాహిత కార్యక్రమాలకు అంకితం చేశారని. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర స్థాపన కోసం ఆయన దీక్ష చేపట్టారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యువతరం ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిస్తూ తెలుగు జాతి ఐక్యత, అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని వక్తలు కోరారు.కార్యక్రమంలో డి. ఎస్. ఓ. సూర్య ప్రకాష్, ఎ. ఓ. సూర్యనారాయణ, కలెక్టర్ కార్యాలయం సూపరిండెంట్లు, మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు



**పాచిపెంట, మార్చి 16, మేజర్ న్యూస్ :** మండలంలో సోమవారం ప్రారంభించిన 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకు 560 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఐదుగురు గైర్హాజరయ్యారు. పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలుగు పరీక్షకు196 మంది హాజరు కావలసి ఉండగా నలుగురు గైర్హాజరైనట్లు ఇక్కడ పరీక్షల నిర్వహణ అధికారి సి.వెంకట్రావు తెలిపారు. బద్నాయక వలస ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు 209 మందికి గాను ఒకరు గైర్హాజరయ్యారు. అలాగే పి కోనవలస గిరిజన బాలురు రెసిడెనిషయల్ పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు 158 హాజరు కావలసి ఉండగా 100% హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్ బి.మల్లేశ్వరరావు తెలిపారు.

# ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే

## 'వాట్సాప్ గవర్నెన్స్' బోర్డులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, మార్చి 16 : మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వాట్సాప్ గవర్నెన్స్' స్టాండింగ్ బోర్డులను జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జిల్లాకు 81 స్టాండింగ్ బోర్డులు మంజూరయ్యాయని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. బాలమన్ సింగ్ కలెక్టరుకు వివరించారు. ఈ బోర్డుపై ఉన్న క్యూఆర్ కోడ్ లేదా వాట్సాప్ నంబర్ (95523 00009) ద్వారా ప్రజలు ఒకే ఒక్క మెసేజ్‌తో దాదాపు 300కు పైగా ప్రభుత్వ సేవలను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ బోర్డులను ప్రజలు ఎక్కువగా సందర్శించే ప్రాంతాలైన గ్రామ/వార్డు సచివాలయాలు, బస్టాండ్లు మరియు ఇతర జనసమూహ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా, ఇంటి నుంచే తమ మొబైల్ ద్వారా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల చేతిలో ప్రభుత్వం అనే నినాదంతో దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ వినూత్న డిజిటల్ గవర్నెన్స్ అమలు అవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ అధికారులు ఎం.గజపతిరావు, జి.వి.రవికుమార్, ఇతర సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా తీర్చిదిద్దేందుకే రైతన్న మీకోసం

### రైతన్నా మీకోసం సేవలను సద్వినియోగం చేసుకోవాలి వ్యవసాయ అధికారి చింతల భారతి



**మక్కువ, మార్చి 16 (మేజర్ న్యూస్) :** రైతును రాజుగా తీర్చిదిద్దేందుకే రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని మక్కువ మండల వ్యవసాయ అధికారి చింతల భారతి సూచించారు. మండలంలోని రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతన్నా మీకోసం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతన్నా మీకోసం సేవలను మండలంలోని 17 సచివాలయాల పరిధిలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యసాధనలో భాగంగా వ్యవసాయ రంగంలో ఐదు ప్రధాన దిశల్లో కార్యాచరణ అమలు చేస్తుందన్నారు. నీటీ భద్రత, డిమాండ్ ఆధారిత సాగు, ఆధునిక వ్యవసాయ సాగు, రైతుల ఉత్పత్తికి విలువ పెరిగే ఫుడ్ ప్రాసెసింగ్, రైతుకు అవసరమైన అన్ని అవసరాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విత్తనం అందించే నుంచి విక్రయం వరకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహిస్తుందని రాష్ట్ర ముఖ్య మంత్రి సందేశం రైతులందరికీ తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకుల ఆధ్వర్యంలో వివిధ శాఖల సిబ్బందితో ఒక సమూహంగా ఏర్పడి రైతుల ఇళ్ల వద్దకే వెళ్లి రైతన్నా మీకోసం కార్యక్రమం ఉద్దేశాన్ని వివరిస్తామన్నారు. గ్రామంలో రైతుల సంఖ్యని బట్టి మూడు నుండి ఐదు మంది రైతులను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసుకుని మాట్లాడటం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో వివిధ సచివాలయాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా "పది" పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

**– పరీక్ష కేంద్రశీను పరిశీలించిన ఎంపిడిఓ పైడితల్లి, తహసిల్దార్ పి.బాల – 415 మంది విద్యార్థులు హాజరు ఎంఈఓ పి.జోగారావు**





**గరుగుబిల్లి, మార్చి 16, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పదవతరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాల్లో సోమవారం ప్రశాం తంగా పబ్లిక్ పరీక్షలు ప్రారంభమ య్యాయ.గరుగుబిల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలతో పాటు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల మరియు కళాశాలలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నా యని మండల విద్యాశాఖ అధికారి పి జోగారావు తెలిపారు. అదే విధంగా రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో పబ్లిక్ పరీక్షలు జరుగుతు న్నాయన్నారు.మండలంలోని గరు గుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరి యు కళాశాలలో, రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 415 మంది విద్యా ర్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. గరుగుబిల్లి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల, రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పబ్లిక్ పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ను అమలు చేయడం జరిగింద న్నారు. గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను సోమవారం మండల తహసిల్దార్ పాము బాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లిలు పరిశీలించారు.ఈసందర్భం గా పబ్లిక్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూప రింటెండెంట్ లకు తహసిల్దార్ పి బాల, ఎంపీడీవో జి పైడితల్లిలు పదవతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వ హణకు సంబంధించి పలు వివరా లు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద త్రాగు నీటి సౌకర్య మును ఏర్పాటు చేయ డంతో పాటు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి పి.జోగారావు పేర్కొన్నారు.

## దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి

**– ఎన్.సి.డి పిఓ డా. జగన్ మోహన్**




**సీతానగరం, మార్చి16 (మేజర్ న్యూస్) :** దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని ప్రతీ నెలా పర్యవేక్షణ చేసి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు ఆదేశించారు. బూర్జ గ్రామంలో సంచార చికిత్సా శిబిరాన్ని సోమవారం తనిఖీ చేశారు. ఆరోగ్య తనిఖీలు, చికిత్సా వివరాలు రికార్డులో పరిశీలించారు. ప్రజల ఆరోగ్యపర మైన సమస్యలను స్పష్టంగా అడిగి తెలుసుకోవాలన్నారు. హెల్త్ వెల్నెస్ కేంద్రం పరిధిలో ఎంత మంది దీర్ఘకాలిక రోగులు ఉన్నారు. వారికి ఆరోగ్య పరీక్షలు, పర్యవేక్షణ తీరుపై ఆరా తీసి ఆన్లైన్ నమోదు పరిశీలించారు. ఎన్.సి.డి సర్వే నివేదికలు పరిశీలించారు. అక్కడ వైద్య పరీక్షలకు వచ్చిన వారితో ఆయన మాట్లాడి అందుతున్న సేవలపై తెలుసుకున్నారు. బిపి, షుగరు నిర్ధారణ అయినవారికి సరిపడా మందులు అందజేసి సక్రమంగా వేస్తున్నారా అని వైద్య సిబ్బంది పర్యవేక్షించాలని, ప్రతీ నెలా వారి ఆరోగ్యం మెరుగు తీరును గమనించాలన్నారు. మందులు, ఓఆర్ఎస్ లభ్యత తనిఖీ చేశారు. వేసవి జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పిం చాలన్నారు. కేంద్రంలో ఉన్న వేసవి జాగ్రత్తలను సూచించే కర పత్రాలను పరిశీలించారు. విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, పెండింగ్ ఉన్న ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గాయిత్రి, 104 సిబ్బంది ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల : విద్యుత్ శాఖ ఏఈఈ బడే శ్రీనువాసనాయుడు వెల్లడి



**గరుగుబిల్లి, మార్చి 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.గోపాలరావునాయుడు ఆదేశాల మేరకు గరుగుబిల్లి సబ్ స్టేషన్ పరిధిలో మెయింటినెన్స్ పనులు కారణంగా గృహాలకు మరియు రైస్ మిల్లులకు మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు. ఈమేరకు గరుగు బిల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని గరుగుబిల్లి, పెద్దూరు, రావుపల్లి, కొత్తపల్లి, కొత్తూరు, హిక్కింవలస, గొట్టివలస, తులసిరామి నాయుడు వలస గొల్లవాని వలస ,చినగుడబ, పెదగుడబ, వల్లరిగుడబ, దళాయి వలస, ఉద్దవోలు, పోలినాయుడు వలస గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. గరుగుబిల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో మెయింటెనెన్స్ పనులు కారణంగా విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్న నేపథ్యంలో వినియోగదారులు ఈ విషయ మును గమనించాలని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బడే శ్రీను వాసనాయుడు వెల్లడించారు.

# భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు పొట్టి శ్రీరాములు

## – ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, మార్చి 16 (మేజర్ న్యూస్) : తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీఓ రామకృష్ణ రాజు ఆధ్వర్యంలో జరగగా, ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కర్రోతు బంగార్రాజుతో పాటు విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు పూలమాలవేసి నివాళ్లర్పించారు. బంగార్రాజు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన ధీశాలి పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన చేసిన బలిదానం కేవలం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పునాది వేసిందని గుర్తు చేశారు. సమాజ హితమే పరమావధి: "మనిషి కేవలం తన కోసం మాత్రమే కాకుండా, సమాజం కోసం బ్రతికినప్పుడే మరణించినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లెంక అప్పలనాయుడు, పోతల రాజప్పన్న, కాళ్ల రాజశేఖర్, తాడ్డి సత్యనారాయణతో పాటు పలువురు మండల అధికారులు మరియు ప్రజలు పాల్గొని అమరజీవికి స్మృత్యంజలి ఘటించారు.

### బాడంగి ఎంపీడీవో కార్యాలయంలో

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

బాడంగి, మార్చి 16, మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలను బాడంగి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో శంబంగి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంబంగి రామకృష్ణ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను త్యాగం చేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగస్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా ఆంధ్రప్రదేశ్ రాజధాని పరిధిలోని తుళ్లూరులో 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించినట్లు తెలిపారు.

ఈ విగ్రహానికి "స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్" అనే నామకరణం చేయడం ఆయన త్యాగనిరతికి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



మండల ఉప అభివృద్ధి అధికారి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు అర్పించారు.

# 'మిషన్ శక్తి' ద్వారా భద్రత అభివృద్ధి



నెల్లిమర్ల, మార్చి 16 (మేజర్ న్యూస్) : మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిత అధికారి కె.వి. బాలమణి నేతృత్వంలో నెల్లిమర్ల వెలుగు కార్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'మిషన్ శక్తి–సంకల్ప హబ్' 20 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు, మండల సమాఖ్య సిబ్బందికి ప్రభుత్వ పథకాలు, చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సదస్సులో భాగంగా మహిళలు, బాలికల రక్షణ, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను అధికారులు వివరించారు: మిషన్ శక్తి, సంకల్ప హబ్, మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రత కోసం మిషన్ శక్తి అందిస్తున్న తోడ్పాటును వివరించారు. బాలల సంరక్షణ (వత్సల్య) గర్భిణులు, బాలింతలు, పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు 'పోషణ అభియాన్' ప్రాముఖ్యతను తెలియజేశారు. కౌమార దశలోని బాలికల ఆరోగ్యం, పరిశుభ్రత వారి హక్కుల పట్ల అవగాహన కల్పించారు. హింసకు గురయ్యే మహిళలకు ఒకే చోట వైద్యం, న్యాయ సహాయం, కౌన్సిలింగ్ ఆశ్రయం కల్పించే వన్ స్టాప్ సెంటర్ సేవల గురించి వివరించారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టం అమలుపై స్పష్టతనిచ్చారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని సూచించారు. కార్యక్రమంలో ఒనస్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ విజయ లక్ష్మి, కౌన్సిలర్ ఎల్.సి.సి.సి నరసింగ రావు, సూపర్ వైజర్, మహిళా పోలీసు మండల సమాఖ్య సీసీలు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆణిముత్యం అమరజీవి పొట్టి శ్రీరాములు



పూసపాటిరేగ, మార్చి 16, మేజర్ న్యూస్: తెలుగుజాతి ఉన్నంతకాలం చిరస్మరణీయంగా పొట్టి శ్రీరాములు నిలిచిపోతారని ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి శ్రీనివాసరావు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం జాతి ఎన్నటికీ మరిచిపోదన్నారు. అటువంటి త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, పరిపాలన అధికారి వైయస్సార్ నాయుడు, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

## – 1258 విద్యార్థులకు ఒక్క విద్యార్థి గైర్హాజరు

## – ఎంఇఓ సూర్యనారాయణ మూర్తి



నెల్లిమర్ల, మార్చి 16 (మేజరు న్యూస్) : మండల వ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు అత్యంత క్రమశిక్షణతో, ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. సోమవారం జరిగిన పరీక్షకు సంబంధించి మండల విద్యాశాఖ అధికారి యు.ఎస్.ఎన్. మూర్తి వివరాలు వెల్లడించారు. మొత్తం 1258 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, కేవలం ఒక్క విద్యార్థి మాత్రమే గైర్హాజరయ్యారు. మిగిలిన 1257 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. పరీక్షా కేంద్రాల వివరాలు మండలం లోని వివిధ ప్రాంతాల విద్యార్థులకు అందుబాటులో ఉండేలా మొత్తం ఏడు కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. 1.ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల (నెల్లిమర్ల) 2.జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల(నెల్లిమర్ల) 3.రామతీర్థం ఉన్నత పాఠశాల 4. అలుగోలు ఉన్నత పాఠశాల 5. సతివాడ ఆదర్శ పాఠశాల 6. పారసాం ఉన్నత పాఠశాల 7. మొయిద ఉన్నత పాఠశాల పర్యవేక్షణ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు విద్యాశాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఎంఇఓ సూర్యనారాయణ మూర్తి కేంద్రాలను సందర్శించి, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను (మంచినీరు, గాలి, వెలుతురు) పర్యవేక్షించారు. ఇన్విజిలేటర్లు మరియు సిబ్బందికి కాపీయింగ్ రహిత పరీక్షల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మొత్తానికి, విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా నెల్లిమర్ల మండల విద్యాశాఖ యంత్రాంగం అన్ని జాగ్రత్తలు తీసుకుంది.

# వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం




బొబ్బిలి, మార్చి 16 (మేజర్ న్యూస్) : వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బొబ్బిలి ఎన్నికల ఉప తహసిల్దార్ బి.గౌరీశంకర్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవ నేపథ్యంలో బొబ్బిలి వినియోగదారుల మండలి అధ్యక్షులు లెంక సత్యం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో వినియోగ దారుల హక్కులు పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా హాజరైనమండల ఉప తాసిల్దార్ గౌరీ శంకర్ కారుణ్యఫౌండషన్ అధినేత జెసి రాజులు హాజరై వినియోగదారుల హక్కుల పై అవగాహన కల్పించారు. గౌరీ శంకర్ మాట్లాడుతూ వినియోగ దారుల హక్కులైన సమాచారం పొందే హక్కు, రక్షణ పొందే హక్కు, తదితర హక్కులపై అవగాహన కల్పించారు.జె సి రాజు మాట్లాడుతూ వినియోగదారుల సంఖ్య పెరుగుతున్నప్పటికి హక్కులపై వారికి సరైన అవగాహన లేక దోపిడీకి గురవుతున్నారన్నారు. వినియోగదారులకు వారి హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు .సామాన్యుల హక్కులను కాపాడటం వారిలో అవగాహన పెంచటమే వినియోగదారుల దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు...మేలుకో వినియోగ దారుడా మేలుకో అనే నినాదాన్ని విస్తృతం చేయాలన్నారు. ఉత్పత్తులు, సేవలు గురించి సరైన సమాచారాన్నిపొందటం తెలుసుకోవడం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ అధ్యక్షుడు వేము రెడ్డి లక్షంనాయుడు, ఐటిఐ ఇంచార్జి ప్రిన్సిపాల్ యుగంధర్, సిబ్బంది సిహెచ్ రాజు, పొట్టయ్య, శివ కాంత్, త్రినాధ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

- పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, మార్చి 16 (మేజర్ న్యూస్) :** అమరావతిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భారీ విగ్రహ ఆవిష్కరణ, లైవ్ టెలికాస్ట్‌లో ఎమ్మెల్యే బేబీనాయన సోమవారం వీక్షించారు.బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు హాజరై పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల ఆమరణ నిరాహారదీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని నిర్మించారు. వారి 125వ జయంతి సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా తుళ్లూరు లో విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని బొబ్బిలి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "లైవ్ టెలికాస్ట్" ద్వారా, గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన), అధికారులు, టీడీపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎంపీపీ శంబంగి లక్ష్మి , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు అల్లాడ భాస్కరరావు, చింతల రామకృష్ణ, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ సుంకరి సాయి రమేష్ , బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు మరియు 6వ వార్డు కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు, పలు గ్రామాల సర్పంచులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కళా వెంకటరావు



**చీపురుపల్లి, మార్చి 16 (మేజర్ న్యూస్) :** పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు మండల పరిషత్ కార్యాల యంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరా వతిలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు స్టాట్యూ ప్రారంభించిన కార్యక్ర మాన్ని కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైవ్ షో లో తిలకించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజేశ్వ, డీడీఓ కొత్తకోట హేమసుందరరావు, ఎంపీపీ ఇప్పిలి అప్పలనరసమ్మ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఎంపిడిఓలు ఇప్పలవలస సురేష్, బాలసుబ్రమణ్యం, భాస్కరరావు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, టీడీపీ నాయకులు కె త్రిమూర్తులరాజు, రౌతు కాము నాయుడు, రామచంద్రుడు, ఇజ్జిరోతు రాంబాబు, వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయం ఆవరణలో స్వచ్ఛరథం ప్రారంభించారు. కాగా మండలంలోని పంచాయతీలకు కేటాయించిన పారిశుధ్య పనిముట్లు, కార్మికుల భద్రత సామాగ్రిని పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**లక్క వరపు కోట, మార్చి 16 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండల కేంద్రం లోని రెండు కేంద్రాలలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఎల్ కోట జడ్పీ హైస్కూల్‌లో అలాగే మోడల్ స్కూల్ ఈ రెండు కేంద్రాలలో మొత్తంగా 422 మంది పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 417 మంది మాత్రమే మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షలకు హాజరయ్యారని మొత్తంగా 5 మంది గైర్హాజరు అయినట్లు ఏంఈఓ సిహెచ్ కూర్మారావు తెలిపారు ఈ పరిక్షల సందర్భంగా కట్టు దిట్ట మైన ఏర్పాట్లు జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు ఏర్పాటు చేశామని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా మంచి నీరు టాయిలెట్లు, వైద్య సిబ్బంది ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. బుధవారం హిందీ పరీక్ష ఉంటుందని తెలిపారు.

# పట్టపగలే వృక్ష సంపదను హరించారు

- వాల్టా చట్టాన్ని ధిక్కరించారు - అధికార సిబ్బంది అండదండలతో జరిగినప్పటికీ చర్యలు శూన్యం
- బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే గ్రీన్ ట్రిబ్యునల్ తీసుకువెళ్తానంటున్న ఫిర్యాదుదారుడు
- తాసిల్దార్ కార్యాలయంలో మరోసారి ఫిర్యాదు చేసిన గౌతమ్ రెడ్డి



**పూసపాటిరేగ, మార్చి 16, మేజర్ న్యూస్ :** వాల్టా చట్టాన్ని ధిక్కరించి పట్టపగలే వృక్ష సంపదను అనుమతులు లేకుండా తొలగించడం పై సమస్య జటిలంగా మారింది. మండలంలోని కుమిలి పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్సీ, బీసీ వరుసతో గృహాల సముదాయంలో ఉన్న 35 ఏళ్ల నాటి టేకు, జీడి మామిడి, నీలగిరి వృక్షాలు పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు అండదండలతో గ్రామానికి చెందిన కొందరు నాయకులు నరికి వేశారు అంటూ కుమిలి పంచాయతీకి చెందిన కూటమి నాయకుడు దల్లి గౌతమ్ రెడ్డి మరోసారి తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న రెవిన్యూ సర్వే విభాగం ఉపతాసిల్దార్ కళ్యాణి, ఆర్ ఐ మాధురీలకు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికే గౌతమ్ రెడ్డి వాల్టా చట్టాన్ని ధిక్కరించి విలువైన వృక్ష సంపదను ఎటువంటి అనుమతులు లేకుండా తొలగించడంతో కలెక్టరేట్లోని గ్రీవెన్స్ ఫిర్యాదు చేయడంతో పాటు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాలు కూడా గౌతమ్ రెడ్డి ఫిర్యాదు చేశారు. తాసిల్దార్ కార్యాలయం కు గౌతమ్ రెడ్డి ఫిర్యాదు సమయంలో ఈ విషయాన్ని తాసిల్దార్ ఎన్వి రమణ దృష్టికి తీసుకువెళ్లగా అప్పట్లో పంచాయతీ కార్యదర్శి వృక్షాలను తొలగించేందుకు తనకు అనుమతులు కావాలంటూ తాసిల్దార్‌కు రాత పూర్వకంగా విన్నవించగా, అటవీ శాఖ అనుమతులు పొందాలంటూ ఆ లెటర్లో పేర్కొన్నట్లు ఫిర్యాదుదారుడు గౌతమ్ రెడ్డికి తాసిల్దార్ రమణ స్పష్టం చేశారు. వాల్టా చట్టం ప్రకారం గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శితో పాటు వీఆర్వో కూడా పూర్తి అధికారాలు ఉండగా, మండల స్థాయిలో తాసిల్దార్ తో పాటు ఈవో పిఆర్‌డి, ఎస్సై కూడా చట్టాన్ని పరిరక్షించే బాధ్యత ఉంది. కానీ పట్టపగలే విలువైన వృక్ష సంపదను పంచాయతీ కార్యదర్శి అండదండలతో బొలెరో వ్యాన్లో చెట్లను నిబంధనలకు విరుద్ధంగా నరికివేసి చెట్లను ఎక్కించే సమయంలో ఫిర్యాదుదారుడు గౌతమ్ రెడ్డితో పాటు అతని అనుచరులు అప్పట్లో అడ్డుకోవడమే కాకుండా అధికారులకు ఫిర్యాదులు కూడా చేశారు. అయినప్పటికీ అధికారి యంత్రాంగం మాత్రం బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు వెనుకంజ వేస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఇటీవల కొన్ని రోజుల కిందట కుమిలి ఆర్ అండ్ బి రహదారుల మరమ్మత్తుల నిర్వహణ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దృష్టికి ఫిర్యాదుదారుడు గౌతమ్ రెడ్డి మరో మారు ఫిర్యాదు చేయగా వేదిక సమీపంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు తో పాటు తాసిల్దార్ ఎన్వి రమణ లపై కూడా ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాల్టా చట్టాన్ని దిక్కరించి వృక్ష సంపదను నరికి వేసిన బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానంటూ ఎమ్మెల్యే తాసిల్దార్ రమణ పై ఒకంత ఆగ్రహాన్ని అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఇటువంటి చర్యలు లేకపోవడంతో తాజాగా ఫిర్యాదుదారుడు గౌతమ్ రెడ్డి సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు అప్పటికి అధికారులు చర్యలు తీసుకోకుంటే గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేస్తానని గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు.

## స్థానిక గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**తెర్లాం, మార్చి 16 (మేజర్ న్యూస్) :** అమరజీవి త్యాగశీలి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తద్వారా ఈనాడు మనము ఆంధ్రులు గా అవతరించామంటే అది ఆయన చలువేనన్నారు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన వ్యక్తిగా కొనియాడారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం ఆహింస హరిజనోద్ధ రణ వంటి ఆశయాలను అనుసరించి మహోన్నత వ్యక్తిగా ఆయన భావించారు. ఈయన 1901 మార్చి 16న నెల్లూరు జిల్లా పడమటపల్లి గ్రామంలో జన్మించారని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక అంగన్వాడి కేంద్రం -5 కార్యకర్త వై. శ్రీదేవి నెమలాం క్రాఫ్ట్ ఉపాధ్యాయులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే విజిలెన్స్ కేసులు తప్పవు

స్టాండింగ్ కమిటీ సమావేశంలో కమిటీ సభ్యుడు రాజేశ్ హెచ్చరిక



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నిబంధనలు ఉల్లంఘించి కాంట్రాక్టర్లకు సహకరిస్తే విజిలెన్స్ కేసులు తప్పవని నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్‌వివి రాజేశ్వరరావు (రాజేశ్) హెచ్చరించారు. పదవీకాలం ముగియడంతో ఇకనుంచి ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని చెప్పారు. పాలకవర్గంలో ఉండటం వల్ల విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయలేకపోయామని, పదవీకాలం పూర్తి కావడంతో తప్పులు జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రతి అధికారి బాధ్యతారాహిత్యంగా పనిచేయాలని హితవు పలికారు. తప్పు చేసిన కాంట్రాక్టర్లను ఉపేక్షించబోమని హెచ్చరించిన రాజేశ్ కాంట్రాక్టర్లకు సహకరించి ఇబ్బందులు తెచ్చుకోవద్దని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఇకనుంచి కాంట్రాక్టర్ల పనితీరుపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని చెప్పారు. కొంతమంది కాంట్రాక్టర్లు రింగ్‌గా ఏర్పడి కుయుక్తులు పన్నడానికి సిద్ధపడుతున్నారని తెలిపారు. కాంట్రాక్టర్ల ఆటలు సాగనివ్వమని ఆయన హెచ్చరించారు. మరో సభ్యుడు అల్లు చాణక్య మాట్లాడుతూ నగర పాలక సంస్థ అధికారులు జాగ్రత్తగా పనిచేయకపోతే విజిలెన్స్ విచారణ ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు. అధికారులు సమయస్ఫూర్తితో పనిచేయాలని హితవు పలికారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, స్టాండింగ్ కమిటీ సభ్యులు సుంకరి నారాయణస్వామి (బాబు), రేగాన రూపాదేవి, కమిషనర్ బి,బాలస్వామి, ఈఈ పిఎస్ వివి ప్రసాద్, డీఈలు శ్రీనివాసరావు నరసింహారెడ్డి, ఏసీపీలు ఐవి రమణమూర్తి, హరిబాబు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుడు, నిత్యస్మరణీయుడు పొట్టి శ్రీరాములు



**విజయనగరం టౌన్, మార్చి 16, మేజర్ న్యూస్ :** తెలుగు వారి ఔన్యత్యానికి ప్రతీక, త్యాగధనుడు, పొట్టి శ్రీరాములు నిత్య స్మరణీయుడని మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కె వెంకటలక్ష్మీపతిరాజు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో కోటలో గల మోతీమహల్‌లో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వంటి నిస్వార్థపరులైన దేశభక్తులు పది, పన్నెండుమంది తన అనుచ రులుగా ఉంటే స్వరాజ్యాన్ని ఏనాడో సాధించి ఉండేవాణ్ణి అని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ప్రస్తావించారు. తన ప్రాణాన్ని తృణప్రాయం గా త్యజించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు పట్టుదలను, కార్యదీక్షను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముందుగా మహారాజా అటానమస్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం సాంబశివరావు జ్యోతి ప్రజ్వలనం చేసి మాట్లాడుతూ స్వార్థ రాహిత్యం, పట్టుదల, నిరాడంబరత, మొక్కవోని నమ్మకం, ఆగని పరిశ్రమ, సూక్ష్మమైన బుద్ధి వంటి అంశాలు పొట్టి శ్రీరాములు నుండి నేటి యువత అలవరుచుకోవాలని అన్నారు. సమితి అధ్యక్షులు గురుప్రసాద్ మాట్లాడుతూ పురాణాలలో మనం విన్న దధీచి,శిబి చక్రవర్తి కంటే పొట్టి శ్రీరాములు గొప్పవాడని, త్యాగనిరతికి ప్రతీకగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు, పొట్టి శ్రీరాములు జీవితవిశేషాలపై ప్రత్యేకంగా పేపర్ ప్రెజెంటేషన్ విద్యార్థులకు పతకాలను, బహుమతులను, ప్రశంసాపత్రాలను ప్రదానం చేసారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. సుమారు 110 మంది విద్యార్థులు చేసిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు, వనితావాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు సుభద్రాదేవి, లక్ష్మీ రామదాసు, దాసరి పద్మ, సమైక్య భారతి సమన్వయర్త కన్నయ్య, అధ్యక్షులు సత్యనారాయణ,ధవళ సర్వేశ్వరరావు, కాగుపాటి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల తెలుగు విభాగం అధిపతి డాక్టర్ ఎన్ సూర్యకాంతి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**లక్కవరపు కోట, మార్చి 16 (మేజర్ న్యూస్) :** గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు నిర్వహించనున్న "గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం" పోస్టర్ ను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సోమవారం ఎల్.కోటలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పశుసంపదను కాపాడుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ఉచిత టీకా కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మార్చి 16 నుండి ఏప్రిల్ 29, 2026 వరకు జరిగే ఈ కార్యక్రమంలో 4 నెలల వయస్సు పైబడిన ప్రతి ఆవు, గేదెకు తప్పనిసరిగా టీకా వేయించాలని రైతులకు సూచించారు. గాలికుంటు వ్యాధి వల్ల పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడమే కాకుండా, దూడలు మరణించే ప్రమాదం ఉందని, తద్వారా రైతులు ఆర్థికంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా పశువులకు ఇయర్ ట్యాగ్స్ వేయించుకుని, మొబైల్‌కు వచ్చే ఓటీపీ ద్వారా టీకా నమోదును పూర్తి చేయించుకోవాలని కోరారు. పశు పోషకులు మరియు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు పశుసంవర్థక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో అధిక పంట దిగుబడి : ఎంఏఓ జి.సూర్యప్రకాశ్

**బాడంగి, మార్చి 16 (మేజర్ న్యూస్) :** రసాయన ఎరువుల



వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబిస్తే తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన, అధిక పంట దిగుబడిని సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి జి.సూర్యప్రకాశ్ తెలిపారు. సోమవారం మండలంలోని 14 రైతు సేవా కేంద్రాల్లో నిర్వహిస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా ఆనవరం, రేజేరు, వాడాడ, రామచంద్రపురం తదితర గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 90 మంది రైతుల సాగు వివరాలను అధికారులు సేకరిస్తారని, దీనికి రైతులు సహకరించాలని కోరారు. ఈ వివరాల ఆధారంగా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాలను ప్రభుత్వం సబ్సిడీతో అందించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామ వ్యవసాయ అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## రైతులు లాభసాటి పంటలపైనే దృష్టిసారించాలి : రైతన్న మీకోసంలో ఏవో అమరా శివ



**రామభద్రపురం, మార్చి 16 (మేజర్ న్యూస్) :** రానున్న కాలంలో లాభసాటి పంటలపైనే రైతులు దృష్టిసారించాలని మండల వ్యవసాయాధికారి అమరా శివ తెలిపారు. మండల పరిధిలోని మ ఎచ్చర్లవలస గ్రామంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పంటల నుంచి ఉద్యానపంటలకు రైతులు మారడం ఎంతో అవ సరమని తెలిపారు. రానున్న ఖరీఫ్ సీజన్లో ఏయే పంటలు సాగుచేయాలన్నదానిపై యాక్షన్ ప్లాన్ తయారు చేశామని తెలిపారు. అలాగే నీటి సంరక్షణా పద్ధతులు, డ్రోన్ వాడకం, ఏపీఎఫ్ఆర్ నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా యూరియా నిల్వలు తగ్గే అవకాశం ఉన్నందున = యూరియా వాడకం తగ్గించాలని సూచించారు. ఈ ఏడాది వర్షాధార పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలపడంతో అధిక నీటి వనరులు ఉండే పంటలను తగ్గించి ఆర తడి పంటలు సాగుచేయాలని తెలిపారు. అలాగే మండలంలో అన్నదాతా సుఖీభవ, పీఎం కిసాన్ యోజన కింద ఒక్కొక్క రైతు అకౌంటులో రూ.6వేలు జమయ్యాయని, దీంతో ఈ ఏడాది రూ.20వేలు ప్రతీ రైతు కుటుంబానికి అందించామని తెలిపారు.

## గృహిణి నుంచి మేయర్‌గా...
## స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేయర్ విజయలక్ష్మి భావోద్వేగం



**విజయనగరం, కార్పొరేషన్ (మేజర్ న్యూస్) :** ఓ సాధారణ గృహిణి నుంచి మేయర్ గా సేవలు అందించే భాగ్యం కల్పించిన నగర ప్రజలకు రుణపడి ఉంటానని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశంలో ఆమె భావోద్వేగంతో మాట్లాడారు. పదవీకాలం ముగిసిన నేపథ్యంలో రాజకీయ ఆరంగేట్రం నుంచి మాట్లాడిన ఆమె రాజకీయం తెలియని కుటుంబం నుంచి మేయర్ గా ఎంపిక చేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన అయిదేళ్ల పదవీకాలంలో ఎవరిని ఎప్పుడూ ఇబ్బందులు పెట్టలేదని, తన ద్వారా ఎవరైనా ఇబ్బందులు పడితే క్షమించాలని ఆమె కోరారు. ఒక సాధారణ గృహిణిగా ఉంటూ మొదటి మేయర్ గా ఆదరించిన నగర ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. తన అయిదేళ్ల త్యాగధనుడు, నిత్యస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

## వ్యాయామ పరికరాలు అందించాలి



**విజయనగరం, మేజర్ న్యూస్ :** నగరంలో 42వ డివిజన్ పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ నడక మైదానానికి వాకర్స్ ఉద్యమకారులైన తోషిని వాల్, ఆల్వార్ దాస్, పీ.వీ.జీ. రాజు పేరు పెట్టాలని, అలానే పిల్లలకు క్రీడా పరికరాలు, యువతీ యువకులకు బహిరంగ వ్యాయామశాల పరికరాలు కేటాయించాలని సోమవారం విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ గ్రీవెన్స్‌లో డి.ఈ. శ్రీనివాసరావు కు సామజికవేత్త, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు), క్లబ్ సభ్యులు కోట్ల సత్యనారాయణ, వై.నలమహారాజు, లాలిశెట్టి రవితేజ, లోపింటి కళ్యాణ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణా రావు మాట్లాడుతూ 42వ డివిజన్ పరిధిలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ నడక మైదానంలో చాలామంది స్థానిక ప్రజానీకం నడుస్తూ, వ్యాయామం చేస్తున్నారని, తరుచుగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సభ్యులు అనేక వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, వైద్యశిబిరాలు, శ్రమదాన కార్యక్రమాలు చేపడుతున్నామని, దీనిపై పిల్లలకు క్రీడా పరికరాలు, నడక సభ్యులకు, స్థానిక యువతీయువకులకు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేస్తే మరింత బాగుంటుందని చెప్పారు. దీనిపై విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ డి.ఈ శ్రీనివాసరావు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా పరిశీలించి, పరిష్కారదిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

## 18న క్యాన్సర్‌పై ఉచిత వైద్య శిబిరం

**రామభద్రపురం, మార్చి 16 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 18న ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుప త్రి, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కోఆర్డినేటర్ గానుగుల సుమన్ తెలిపారు. ఆ రోజు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 3:30 వరకు క్యాన్సర్పై స్త్రీ, పురుషులు అందరికి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా స్త్రీలకు ప్రత్యేకంగా గైనిక్ స్క్రీనింగ్ పరీక్షలు, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఇతర క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయనున్నామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## పొట్టి శ్రీరాములు జీవితం చిరస్మరణీయం

**గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు**
**పొట్టి శ్రీరాములు చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మధు**



**గరుగుబిల్లి, మార్చి16 (మేజర్ న్యూస్) :** అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం చిరస్మరణీయమని మండల కేంద్రం శాఖ గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు అన్నారు. మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో సోమవారం అమర జీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈసందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం జరి గిన సమావేశంలో శాఖా గ్రంధాల యం నిర్వాహకులు మధుసూదన రావు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయుటకు ప్రధాన కారణం పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీకి ప్రియ శిష్యులని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటల మార్పిడి, సంపద సృష్టిపై రైతులకు అవగాహన : ఏఓ శ్యాం సుందర్



**బొబ్బిలి, మార్చి 16 (మేజర్ న్యూస్) :** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మెట్టవలస మరియు చింతాడ గ్రామంలో రైతులతో సోమవారం సమావేశము మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రైతులకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగముగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన పంచ సూత్రాలను రైతులకు చదివి వినిపించారు. వీటిలో నీటి ఎద్దడి, పంటల మార్పిడి, అగ్రీటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు సంపద సృష్టి మరియు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు పై అవగాహన కల్పిస్తూ అదేవిధంగా రాబోయే ఖరీఫ్ పంట కాలానికి ఎరువుల సరఫరా పై అవగాహన కల్పించడం ఈ సంవత్సరం ఎలినీనో ప్రభావం రాబోయే పంట సీజన్ పై ఏ విధమైన ప్రభావం ఉంటుందనేది అవగాహన కల్పిస్తూ రైతు యాప్ ఏపీ ఎయిమ్స్ అనగా సమస్త వ్యవసాయ సమాచారం రైతు చేతిలో ఉండే విధంగా తీర్చిదిద్దబడ్డ ఈ యాప్ కోసం రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.మధుసూదన్ రావు పాల్గొనడం జరిగింది.

## టీబీ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– బొబ్బిలి టీబీ యూనిట్ సూపర్వైజర్ శ్రీదేవి**



**రామభద్రపురం, మార్చి 16 (మేజర్ న్యూస్) :** టీబీ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి టీబీ యూనిట్ సూపర్వైజర్ ఆర్.శ్రీదేవి కోరారు. వరల్డ్ టీబీడే వారోత్సవాల్లో భాగంగా మండలంలోని నేరెళ్లవలస ఆశ్రమ పాఠశాలలో బీబీ వ్యాధిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అలాగే విద్యార్థులకు టీబీ స్క్రీనింగ్ చేసి శాంపిల్స్ సేకరించారు. 2 వారాలకు మించి దగ్గు ఉంటే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. టీబీ వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఉచితంగా మందులు కూడా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.చినలచ్చయ్య, వార్డెన్ సోములు, ఎంపీహెచ్ సుజాత, ఎంఎలెచ్పి స్వర్ణలత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# పాడి రైతులు గాలి కుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

**– టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీరామారావు – కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ అలజంగి స్రవంతి**
**– వచ్చే నెల 29వ తేదీ వరకు టీకా కార్యక్రమం : డాక్టర్ స్రవంతి**



**గరుగుబిల్లి, మార్చి 16, మేజర్ న్యూస్ :** పాడి రైతులు పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకా లను వేయించడంతోపాటు గాలి కుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా సోమవారం మండల పశుసంవ ర్ధకశాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధిటీకాల కార్యక్రమ మును మండల పరిధిలోని మరు పెంట గ్రామంలో ఎంపీపీ ఉరిటి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకముకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎంపీపీ రామా రావుతోపాటు మండల పశుసంవ ర్ధక శాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతి, తెలుగుదేశం పార్టీ నాయ కులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీపీ రామారావు మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని పేర్కొ న్నారు. ఈమేరకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను రైతులు పశువుల కు విధిగా వేయించాలని ఎంపీపీ రామారావు కోరారు. మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతి మాట్లాడుతూ గాలి కుంటువ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. అదేవిధంగా వ్యాధి సోకిన పాడిపశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించ వచ్చున్నారు. జాతీయ పశువ్యాధి నియంత్ర ణ పథకంలో భాగంగా పశువులకు టీకాలు వేయడం జరు గుతుందన్నారు. ఈకార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసు కోవా లని డాక్టర్ అలజంగి స్రవంతి కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

**– ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు – సంతోషపురం,రావుపల్లి గ్రామాల్లో రైతన్నా..మీకోసం**
**– మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న**





**గరుగుబిల్లి, మార్చి 16, మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రైతన్నా...మీకోసం కార్యక్రమమును ప్రభుత్వం ప్రారంభించడం జరిగిం దని మండల పరిధిలోని సంతోష పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం,రావుపల్లి గ్రామ పంచాయతీల్లో సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జోత్స్న ఆధ్వర్యంలో రైతన్నా... మీకోసం కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోషపురం గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకా డమీ డైరెక్టర్ అంబటి రాంబాబుతో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న, అగ్రికల్చర్ అసిస్టెంట్ గోవిందు ప్రవల్లిక తదితర సిబ్బంది ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ లో సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతన్న మీకోసం కార్యక్రమమును నిర్వహించడం జరుగు తుందన్నారు. రైతు సంక్షేమ మే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని పేర్కొన్నా రు. వ్యవసాయ అభివృద్ధికి ఊతమి చ్చే పంచ సూత్రాలతో పాటు ఖరీఫ్ సీజన్లో సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతులు ఆర్థికంగా ఎదిగేం దుకు రైతన్నా మీ కోసం కార్యక్రమ మును ప్రభుత్వం అమలు చేస్తుం దన్నారు. రైతన్నా మీకోసం కార్యక్ర మంలో భాగంగా రైతులను కలిసి ప్రభుత్వం అన్నదాతల కోసం అమలు చేస్తున్న పథకాలను గురించి వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి పడాల రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులు దత్తి పరిశినాయుడు, కిల్లాడ తిరుపతిరావు, గాడి సూరి నాయుడు, గాడి వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**పాడి రైతులంతా పశు వ్యాది నియంత్రణ పథకం**

# సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కళా వెంకటరావు





**గుర్ల, మార్చ్ 16 (మేజర్ న్యూస్) :** పాడి రైతులు అంతా జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సద్వినియోగం చేసుకోవాలని నియోజక వర్గ శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు తెలిపారు సోమవారం ఆయన చేతులు మీదగా జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం పోస్టర్ ను పశు సంవర్ధక శాఖ అధికారులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం ప్రపంచం లోనే పాడి పరిశ్రమ ద్వారా పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. పాడి రైతులే పాడి సంపదను వృద్ధి చేస్తూ పశువులు కంటికి రెప్పల కాపాడుకుంటారని అన్నారు.

వాటికి ఏ కాలంలో ఏ వ్యాధులు వస్తాయో వాటి కనుగుణంగా వైద్యం కూడా అందిస్తారు. పాడి సంపదను కాపాడేందుకు ప్రభుత్వం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా పశువుల్లో వచ్చే గాలి కుంటి వ్యాధి నియంత్రణ టీకాలు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల నుండి 29 వరకు నిర్వ హిస్తారని పాడి రైతులు అందరూ తమ పశువులకి ఈ వ్యాధి నిరోధక టీకాలు వేయించి పశువుల్లో వ్యాధి నిరోధించే శక్తిని పెంచే పాల దిగుబడిలో ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు. లేక దూడలు సంరక్షణ ద్వారా మరణాల రేటు తగ్గించడం ద్వారా రైతులందరూ ఆదాయం వృద్ధి చేసుకోవాలన్నారు.

పశు వైద్యాధికారులకు. సహాయ సహకారాలు పాటించి మరింత అభివృద్ధి పథంలోకి పయనించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా సోమవారశీ రెండు గ్రామాలలో వ్యాధి నిరోధిక టీకాలు కార్యక్రమం నిర్వహించారు. తెట్టంగి గ్రామంలో పశు వైద్యాధికారి ఎస్ సతీష్ ఆధ్వర్యంలో 620 పశువులుకు తెల్ల మధుర పంచాయతీ బెల్లాన పేట గ్రామంలో పశు వైద్యాధికారిని కే శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో 120పశువులుకు టీకాలు పంపిణీ చేశారు. గుర్ల సహాయ సంచాలకులు డాక్టర్ టీ.రమణాచలం నేతృత్వంలో టీకాలు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

**అరకులోయ, మార్చి 16, మేజర్‌న్యూస్:** మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు సోమవారం తనిఖీ చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పరీక్షా కేంద్రాలను వారు సందర్శించారు. మండలంలోని రవ్వలగుడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల, అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, స్థానిక గిరిజన సంక్షేమ కేంద్రీకృత బాలుర ఆశ్రమోన్నత పాఠశాల, ఏపీ ఆర్పివిటిజి బాలుర పాఠశాల,కొత్తభళ్ళుగుడ బాలికల పాఠశాలల్లో బాలబాలికలు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. ఈ మేరకు ఆయా పరీక్షా కేంద్రాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.పరీక్షా కేంద్రాల తనిఖీ అనంతరం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ. విద్యార్థులకు సిఐ,ఎస్ఐ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ప్రజలు గుంపులుగా నిలబడరాదని, పరీక్ష సమయంలో లౌడ్ స్పీకర్లు,డిజెలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యక్రమాలు స్టేజ్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడ రాదని, పరీక్ష కేంద్రాల వద్ద వాహనాలను అనవసరంగా నిలిపి వేయరాదని, ట్రాఫిక్



కు అంతర్యం కలగకుండా సహకరించాలని,జెరాక్స్, ఫోటో కాఫీ దుకాణాలు పరీక్ష సమయంలో మూసి వేయాలని,అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 135 ఫిర్యాదులు

**- ప్రతి ఫిర్యాదు క్షుణ్ణంగా పరిశీలించిన సీపీ - బాధితుల సమస్యల లపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు - ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపండి : సీపీ శంఖబత్రబాగ్చి**






**విశాఖ క్రైం, మార్చి 16, మేజర్‌న్యూస్:** విశాఖ కమిషనరేట్ పరిధిలో ఉన్న ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని,వేగవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నగర వాసుల్లో విశేష స్పందన వస్తుంది.సోమవారం పీజీఆర్ఎస్ వేదికలో నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి మొత్తం 135 ఫిర్యాదులను సోమవారం స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు. భూ వివాదాలు,కుటుంబ తగాదాలు,మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, బెదిరింపులు,ట్రాఫిక్ సమస్యలు,పాత కేసుల పురోగతిపై ఫిర్యాదులు వంటి అనేక అంశాలపై ప్రజలు తమ సమస్య ను వ్యక్తం చేశారు.ప్రతి ఫిర్యాదును సీపీ డా. శంఖబ్రతబాగ్చి వ్యక్తిగతంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు.సమస్యల స్వభావాన్ని తెలుసుకుని, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేస్తూ,చట్టపరంగా వేగంగా పరిష్కారం చూపాలని సూచించారు.నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలే పోలీస్ శాఖకు ప్రథమ ప్రాధాన్యం. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా కమిషనర్ కార్యాలయంలోనే సమస్యలకు పరిష్కారం చూపడమే ఈ వేదిక లక్ష్యం అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అనేక పాత కేసులు మళ్లీ పరిశీలనకు వచ్చాయని,నిజమైన బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలు--పోలీసుల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డీసీపీ,ఏడీసీపీ లు,ఏసీపీలు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొని, ఫిర్యాదుల పరిష్కారంపై వెంటనే చర్యలు చేపట్టడానికి సంబత స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి

**- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



**మధురవాడ, మార్చి 16, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు చదువుతున్న చంద్రంపాలెం హైస్కూల్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. సోమవారం సాయంత్రం హైస్కూల్ ను ఆయన సందర్శించారు. విద్యార్థులు ఆడుకునే గ్రౌండ్ లో వర్షపు నీరు నిలవకుండా ఒకటి, రెండు రోజుల్లో చేపట్టబోయే పనులు స్కూల్ పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులు భోజనం చేయడానికి వీలుగా స్కూల్లో డైనింగ్ హాల్ సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా స్కూల్లో సెక్యూరిటీని పటిష్టం చేసి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. దీంతో పాటు పోలీస్ పెట్రోలింగ్ తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. హైస్కూల్ నీటి అవసరాల కోసం బోరు తవ్వించడంతో పాటు మున్సిపల్ వాటర్ కనెక్షన్ కూడా ఇవ్వాలని.. సంప్ ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. స్కూల్లో స్టేజ్ కావాలని హెడ్ మాస్టర్ కోరగా పరిశీలిస్తామని గంటా తెలిపారు. కార్యక్రమంలో యువ నాయకుడు గంటా రవితేజ, రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయ్ భాస్కర్, సమగ్ర శిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ డీఈఓ సోమేశ్వరరావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, హెడ్ మాస్టర్ ఎం. వెంకట్రావు, సమగ్ర శిక్ష ఈఈ నరసింహారావు, డీఈలు మణికుమార్, సురేష్, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, యార్లగడ్డ జీవన్ కుమార్, కె. అచ్యుతరావు, మాన్యాల సోంబాబు, పిల్లా వెంకట్రావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, మామిడి దుర్గారావు, బోయి రమాదేవి, డివీస్ మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి



**అరకులోయ, మార్చి 16, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) చట్టాన్ని బలహీనపరచే చర్యలకు పాల్పడుతోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాచిపెంట.శాంత కుమారి విమర్శించారు. పథకం పేరులోని మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగించిందని నేపథ్యంలో ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ యాత్ర చేపట్టినట్టు ఆమె తెలిపారు.ఈ యాత్రలో భాగంగా ఈనెల 17వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు మాడగడ గ్రామంలో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు ఆమె చెప్పారు.ఈ మేరకు బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శతక.బుల్లిబాబు,అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శెట్టి.గంగాధర్ స్వామితో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ హట్టగుడ, దళపతిగుడ,మాడగడ తదితర గ్రామాల్లో గిరిజనులతో సమావేశమై విస్తృతంగా ప్రచారం చేసినట్టు ఆమె తెలిపారు.గ్రామీణ కార్మికులకు ఉపాధి హామీ కల్పించే ఈ చట్టాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకుందాం, గ్రామీణ పేదల హక్కులను కాపాడుకుందాం అనే నినాదంతో ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. షర్మిలరెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా కాంగ్రెస్, విద్యార్థి విభాగం,కార్మిక విభాగం,కిసాన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పాచిపెంట.శాంతకుమారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లగంజి. సోమేశ్వరరావు, పాంగి. గంగాధర్, కన్నూరి ప్రవీణ్, కిల్లో.జగన్నాథం, టి. భీమరావు, మజ్జి.అర్జున్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# హుకుంపేట మండలంలో ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ముగింపు...



**హుకుంపేట, మార్చి 16, మేజర్‌న్యూస్:** అడ్డుమండ పంచాయతీ లోని సన్యసమ్మపాలెం, అడ్డుమండ గ్రామాలతో పాటు, గడి కించుమండ, చీడిపుట్టు, బారపల్లి, కొంతెలి, పాటిమామిడి, బర్మన్నగూడ, వంటి గ్రామాలలో సందర్శించి ఆదివాసి జేఏసీ బృందం 2 రోజుల సత్యాగ్రహ యాత్ర ముగించడం జరిగింది, ఆదివాసులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేస్తామని ఆదివాసులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, ఆదివాసి ప్రాంతం లో 100% ఉద్యోగాలు ఆదివాసి నిరుద్యోగులకు భర్తీ చేయాలని జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు.

## ఏపి పీజీఈ సెట్ దరఖాస్తు గడువు పెంపు

**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపి పీజీఈ సెట్ దరఖాస్తు గడువుపెంపు చేసారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపి పీజీఈ సెట్ (ఏపీ పీజీఈ సెట్ -2026) దరఖాస్తు గడువు మార్చి 20 వరకు పొడిగించినట్లు ఏపీ పీజీఈ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు తెలిపారు. ఆన్లైన్లో స్వీకరిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆలస్య రుసుముతో దరఖాస్తులను ఈ క్రింది విధంగా సమర్పించవచ్చు. మార్చి 23 వరకు వెయ్యి ఆలస్య రుసుముతో, మార్చి 26 వరకు రూ 2 వేలు ఆలస్య రుసుముతో మార్చి 28 వరకు రూ 4 వేలు ఆలస్య రుసుముతో, ఏప్రిల్ 1 వరకు రూ 10 వేలు ఆలస్య రుసుముతో దరఖాస్తుదారులు స్వీకరిస్తారు. దరఖాస్తులలో దొర్లిన తప్పులను ఏప్రిల్ 3వ తేదీన సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తారు. ఏప్రిల్ 15 నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చునని, ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 28, 29, 30 తేదీల్లో జరుగుతాయని తెలిపారు.పూర్తి వివరాల కోసం, అభ్యర్థులు వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న కన్వీనర్ కార్యాలయాన్ని సంప్రదించండి. అర్హత కలిగిన విద్యార్థులు వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా, ఎమ్ .టెక్ , ఏ మ్ .ఫార్మసీ మరియు ఫార్మసీ .డి కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తారు. ఈసెట్ -2026) దరఖాస్తు గడువు మార్చి 20 వరకు పొడిగించినట్లు ఏపీ పీజీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు తెలిపారు. ఆన్లైన్లో స్వీకరిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆలస్య రుసుముతో దరఖాస్తులను ఈ క్రింది విధంగా సమర్పించవచ్చు. మార్చి 23 వరకు వెయ్యి ఆలస్య రుసుముతో, మార్చి 26 వరకు 2 వేలు ఆలస్య రుసుముతో మార్చి 28 వరకు రూ 4 వేలు ఆలస్య రుసుముతో, ఏప్రిల్ 1 వరకు రూ 10 వేలు ఆలస్య రుసుముతో దరఖాస్తుదారులు స్వీకరిస్తారు. దరఖాస్తులలో దొర్లిన తప్పులను ఏప్రిల్ 3వ తేదీన సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తారు. ఏప్రిల్ 15 నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చునని, ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 28, 29, 30 తేదీల్లో జరుగుతాయని తెలిపారు.పూర్తి వివరాల కోసం, అభ్యర్థులు వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు. ఏ పి ఎస్ సి ఏపీఈ .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ లేదా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న కన్వీనర్ కార్యాలయాన్ని సంప్రదించండి. అర్హత కలిగిన విద్యార్థులు వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా, ఏం .టెక్ , ఏం .ఫార్మసీ మరియు ఫార్మసీ .డి కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తారు.

## విశాఖ బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచార్య విజయమోహన్ కు సత్కారం



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ ను జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఘనంగా ఒక హోటల్లో ఘనంగా సత్కరించారు. ఇటీవల అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ, ఆంధ్రాయూనివర్సిటీ సంయుక్తంగా ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాడీబిల్డింగ్ పోటీలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఆచార్య విజయమోహన్ ను ఘనంగా సత్కరించారు. ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా 115 యూనివర్సిటీల నుంచి 155 మంది జట్టు మేనేజర్స్ కోచ్లు, 509 మంది క్రీడాకారులు పోటీలకు హాజరవ్వగా 8 విభాగాల్లో ఈపోటీలు నిర్వహించి పతకాలుతో పాటు మెమొంటోలు సర్టిఫికేట్లు అందించారు. ఈ నేపధ్యంలో విశాఖ జిల్లాలో ఉన్న ఆంధ్రాయూనివర్శిటికి మంచి పేరుతో పాటు జిల్లా పర్యాటక ప్రాంతంగా వీరంతా సందర్శించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వై. శ్రీనివాసరావు, చీఫ్ పాట్రన్ కె. వేణుగోపాల్, ఫౌండర్ ప్రెసిడెంట్ కె. గుర్నాదరావు, రాష్ట్ర కార్యదర్శి టి. రాము, ఐబిబిఎఫ్ నేషనల్ ఎ జడ్జి, జాయింట్ సెక్రటరీ । జోగా కిరణ్, వైస్ ప్రెసిడెంట్ ఎన్.ఎ. నాగేశ్వరరావు, కోచ్,జాతీయ బాడీబిల్డింగ్ జడ్జ్ డాక్టర్ ఆర్.ఎ.రత్నాకర్ రావు, తదితర క్రీడాకారులు. కోచ్లు, పాల్గొన్నారు.

# పెందుర్తి జోన్ అభివృద్ధికి నిరంతర కృషి

**- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, మార్చి 16,** పెందుర్తి అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన పెందుర్తి జోన్ 96 వార్డులో పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి తో పాటు విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా ప్రకటించి అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు. సుమారు రూ. 147 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ ను, సుమారు రూ. 188.90 లక్షల వ్యయంతో పెద్ద చెరువు వాకింగ్ ట్రాక్ బ్యూటిఫికేషన్ మొదలైన అభివృద్ధి పనులను ప్రారంభించామని, అలాగే పెందుర్తి ఎస్టి హాస్టల్ నుండి ప్రశాంతి నగర్ వరకు సుమారు రూ. 198.40 ఎస్ డబ్ల్యు డ్రైన్, గోకాడ చెరువు నుండి సాలిపేట గెడ్డ వరకు సుమారు రూ. 198.10 లక్షల వ్యయంతో ఎస్ డబ్ల్యు డ్రైన్, వెలంపేట ప్రధాన రోడ్డు నుండి కన్యకాపరమేశ్వరి గుడి వరకు సుమారు రూ. 48.50 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి, పెందుర్తి జంక్షన్ నుండి తాండ్రపాపారాయుడు కళ్యాణమండపం వరకు సుమారు రూ. 49.50 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణం, మిగిలిన బి.ఆర్.టి.ఎస్ సర్వీస్ రోడ్డులో సుమారు రూ. 169 లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పెందుర్తి 96 వ వార్డు లో కోట్లది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హెచ్. శంకరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్, ఉప కార్య నిర్వహణ ఇంజనీరు ప్రవీణ్, సహాయక ఇంజనీర్ శివ ప్రసాద్, కమిటీ చైర్మన్ వేగి దివాకర్, పెందుర్తి బిజెపి ఇంచార్జ్ గొర్లి రాము నాయుడు , వేగి పరమేశ్వర రావు,వార్డ్ టిడిపి అధ్యక్షుడు పెంటకోట రాజేంద్ర ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి ఆళ్ల రమేశ్, కిల్లి రమేష్, పీలా జితేంద్ర,శరగడం బుజ్జి,చిన్ని, వానపల్లి నరసింగరావు ,వానపల్లి సత్యనారాయణ, ఈశ్వరరావు, పెంటకోట శ్రీను, కర్రి గణేష్, సువ్వాడ గణేశ్, అచ్చెన్నాయుడు ,దిలీప్, వడ్డాది అప్పారావు, జోనల్ కమిషనర్ శంకరరావు,ఈఈ దిలీప్, డిఈ ప్రవీణ్, ఏఈ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 17న ఏయూలో శతాబ్ది కళా ఉత్సవ్

**- సంగీత, నృత్య విభాగాల ఆధ్వర్యంలో నిర్వహణ**

**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 17వ తేదీ(మంగళవారం) సాయంత్రం 4 గంటల నుంచి బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా సంగీత, నృత్య విభాగం ఆధ్వర్యంలో శతాబ్ది కళా ఉత్సవం నిర్వహిస్తున్నట్లు సంగీత విభాగాధిపతి ఆచార్య సరస్వతి విద్యార్థి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం. ఎన్ హరేందిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శతాధిక వృద్ధులు, ప్రముఖ వయోలిన్ విద్వాంసులు, సద్గురువులు పద్మశ్రీ డాక్టర్ అన్నవరపు రామస్వామి హాజరవుతున్నారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మార్గదర్శకంలో నిర్వహిస్తున్న ఈ శతాబ్ది కళా ఉత్సవంలో భాగంగా పలువురు ప్రముఖ సంగీత, నృత్య కళాకారులను గురు సత్కారంతో సత్కరిస్తారు. బీచ్ రోడ్డులోని ఏయు కన్వెన్షన్ సెంటర్ వేదికగా సుమారు నాలుగు గంటల పాటు సంగీత నృత్య విభాగం విద్యార్థులు భక్తి సంగీతం, ప్రముఖ సంగీత వాగ్గేయకారులైన ముత్తుస్వామి దీక్షితులు వారి నొట్టు స్వరాలు, జానపద గేయాలు మొదలగునవి ఆలపిస్తారు. నృత్య విభాగంలో కూచిపూడి సాంప్రదాయ నృత్యాలు, కథక్ నృత్యం, ఉత్తరాంధ్ర ప్రసిద్ధమైన థింసా నృత్యం, దశావతార నృత్యం, జానపద నృత్యం, శ్రీనివాస కళ్యాణం మొదలైన అంశాలను ప్రదర్శిస్తారు. అన్నమయ్య వంటి వాగ్గేయకారుల గీతాలను వేదికపై విద్యార్థులు ఆలపిస్తారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.


# ఏపి పీజీఈ సెట్ దరఖాస్తు గడువు పెంపు

**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపి పీజీఈ సెట్ దరఖాస్తు గడువుపెంపు చేసారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపి పీజీఈ సెట్ (ఏపీ పీజీఈ సెట్ -2026) దరఖాస్తు గడువు మార్చి 20 వరకు పొడిగించినట్లు ఏపీ పీజీఈ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు తెలిపారు. ఆన్లైన్లో స్వీకరిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆలస్య రుసుముతో దరఖాస్తులను ఈ క్రింది విధంగా సమర్పించవచ్చు. మార్చి 23 వరకు వెయ్యి ఆలస్య రుసుముతో, మార్చి 26 వరకు రూ 2 వేలు ఆలస్య రుసుముతో మార్చి 28 వరకు రూ 4 వేలు ఆలస్య రుసుముతో, ఏప్రిల్ 1 వరకు రూ 10 వేలు ఆలస్య రుసుముతో దరఖాస్తుదారులు స్వీకరిస్తారు. దరఖాస్తులలో దొర్లిన తప్పులను ఏప్రిల్ 3వ తేదీన సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తారు. ఏప్రిల్ 15 నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చునని, ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 28, 29, 30 తేదీల్లో జరుగుతాయని తెలిపారు.పూర్తి వివరాల కోసం, అభ్యర్థులు వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న కన్వీనర్ కార్యాలయాన్ని సంప్రదించండి. అర్హత కలిగిన విద్యార్థులు వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా, ఎమ్ .టెక్ , ఏ మ్ .ఫార్మసీ మరియు ఫార్మసీ .డి కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తారు. ఈసెట్ -2026) దరఖాస్తు గడువు మార్చి 20 వరకు పొడిగించినట్లు ఏపీ పీజీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు తెలిపారు. ఆన్లైన్లో స్వీకరిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆలస్య రుసుముతో దరఖాస్తులను ఈ క్రింది విధంగా సమర్పించవచ్చు. మార్చి 23 వరకు వెయ్యి ఆలస్య రుసుముతో, మార్చి 26 వరకు 2 వేలు ఆలస్య రుసుముతో మార్చి 28 వరకు రూ 4 వేలు ఆలస్య రుసుముతో, ఏప్రిల్ 1 వరకు రూ 10 వేలు ఆలస్య రుసుముతో దరఖాస్తుదారులు స్వీకరిస్తారు. దరఖాస్తులలో దొర్లిన తప్పులను ఏప్రిల్ 3వ తేదీన సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తారు. ఏప్రిల్ 15 నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చునని, ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 28, 29, 30 తేదీల్లో జరుగుతాయని తెలిపారు.పూర్తి వివరాల కోసం, అభ్యర్థులు వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు. ఏ పి ఎస్ సి ఏపీఈ .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ లేదా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న కన్వీనర్ కార్యాలయాన్ని సంప్రదించండి. అర్హత కలిగిన విద్యార్థులు వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా, ఏం .టెక్ , ఏం .ఫార్మసీ మరియు ఫార్మసీ .డి కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తారు.

# పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**- వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** వీఎంఆర్డీఏలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కి వచ్చి అందజేసిన వినతుల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం వీఎంఆర్డీఏ కార్యాలయం 3 వ అంతస్తు సమావేశమందిరంలో మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ తో కలిసి ప్రజా దర్బార్ లో పాల్గొని, ప్రజల నుంచి వినతులు అందుకున్నారు. ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతి సమస్య గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వినతులను, ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ముందుగా ప్రతీ సమస్యకు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. న్యాయ సంబంధిత సమస్యలను మినహాయించి, మిగిలిన వాటిని అన్ని పరిశీలించాలని కోరారు. వినతుల పరిష్కారంలో సిబ్బంది జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. ఈ ప్రజా దర్బార్ కి మొత్తం 10 వినతులు రాగా, వాటిలో పరిపాలన పరమైన వినతులు అత్యధికంగా 7 వరకు రావటంతో మరో మూడు మిగతా విభాగాలకు చెందిన వినతులు వచ్చాయి. కార్యక్రమం లో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రణాళికాధికారిణి శిల్పా, ఎస్టేట్ అధికారి దయానిధి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన ఆంధ్ర క్రికెటర్లు

**- జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న మిథిల్ రాజ్ - అత్యుత్తమ తొలి ప్రదర్శనకు శ్రీ చరణ్ని కు గౌరవం - ప్రపంచ యువ కప్ విజేత జట్టులో ఎండి శబనం కు ప్రత్యేక సత్కారం - విజేతలను అభినందించిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని, సెక్రెటరీ సతీష్ బాబు**




**విశాఖ స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్వహించిన వార్షిక అవార్డుల కార్యక్రమం ఆదివారం న్యూఢిల్లీలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ క్రికెట్ మండలి అధ్యక్షుడు జై షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్ర క్రికెట్ సంఘం కార్యదర్శి సన సతీష్ బాబుతో పాటు ఆంధ్ర క్రికెట్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన క్రికెటర్లు విశేష ప్రతిభ కనబరుస్తూ ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నారు. తమ ప్రతిభ, అంకితభావంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. భారత మహిళా క్రికెట్ దిగ్గజం మిథిల్ రాజ్ యికు జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని ఆమె జై షా చేతుల మీదుగా స్వీకరించడం ఆంధ్ర క్రికెట్‌కు గర్వకారణంగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ తొలి ప్రదర్శన చేసిన క్రీడాకారిణిగా శ్రీ చరణ్ని కు అవార్డు లభించింది. అలాగే ప్రపంచ యువ క్రీడాకారుల కప్ విజేత జట్టులో సభ్యురాలైన ఎండి శబనం కు ప్రత్యేక సత్కారం లభించింది. ఈ విజయాలపై ఆంధ్ర క్రికెట్ సంఘం అధ్యక్షుడు కేశినేని చిన్ని మరియు కార్యదర్శి సనా సతీష్ బాబు ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన క్రికెటర్లు జాతీయ స్థాయిలో గౌరవాలు పొందడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. విజేతలకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రం నుంచి ప్రతిభావంతమైన క్రికెటర్లను ప్రోత్సహిస్తూ క్రికెట్ అభివృద్ధికి ఆంధ్ర క్రికెట్ సంఘం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# జీవీఎంసీలో ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

**- పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం**

**- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు మరువలేనవని చరిత్రలో ఎన్నటికీ నిలిచి ఉంటాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి రమణమూర్తి, పి.నల్లనయ్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహా నాయకుడు అమరజీవి పొట్టి శ్రీరాములని కొనియాడారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస మార్గాలను ఎంచుకొని హరిజనోద్ధరణ ఆశయ సాధన కొరకు జీవితాంతం కృషి చేశారని, భాషాపరంగా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం అవసరమని అందుకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను ఆంధ్ర రాష్ట్ర కోసం అర్పించారని తెలిపారు. ఆయన చేసిన కృషికి చిహ్నంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతిలో 6.8 ఎకరాలలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని నేడు ప్రారంభించారని తెలిపారు. ఈ కాంస్య విగ్రహ ఆవిష్కరించడం తెలుగువారి ఆత్మగౌరవానికి, నిరంతర స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి.విజయ భారతి, సిసిపి ఏ ప్రభాకర్ రావు, డిసిఆర్ శ్రీనివాసరావు, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, కార్యదర్శి బివి రమణ, ఎగ్జామ్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, హార్టికల్చర్ అధికారి వాసుకి, ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, సిటీ వెటర్నరీ ఆఫీసర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



**మునగపాక, మార్చి 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక, నాగులపల్లి, గణపర్తి పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక ఎస్సై పి ప్రసాదరావు ఆధ్వర్యంలో 144 సెక్షన్, భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు, పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ఇతరులు ఎవరూ ఉండకుండా సిబ్బంది పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు, అలాగే మండల తహసిల్దార్ పి.సత్యనారాయణ, ఎస్సై పి ప్రసాద్ రావు, విద్యార్థులకు మంచినీరు, హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళని, అందుబాటులో ఉంచి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది లీలా కృష్ణ, రమణ,మూర్తి,గణేష్, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు



**గొలుగొండ, మేజర్‌న్యుస్:** గొలుగొండలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులను పోలీసులు తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఈ కేంద్రంలో మొత్తం 250 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రామారావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి విద్యాశాఖ అధికారులు అవసరమైన ఏర్పాట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు.

# ఏసీఏ బి గ్రౌండ్ లో "పిడిఎఐ" జోనల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ 2026



**మధురవాడ, మార్చ్ 16, మేజర్‌న్యూస్:** ఫిజికల్లి డిసేబిలిటీ ఆల్ ఇండియా జోనల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ 2026 మార్చ్ 23 నుంచి 27 వరకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కేశినేని శివనాథ్(చిన్ని), కార్యదర్శి సాన సతీష్ బాబు, మరియు అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వారి ఆశీస్సులు తో ఫిజికల్లి డిసేబిలిటీ ఆల్ ఇండియా జోనల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్--2026 మార్చ్ 23 నుండి 27 వరకు విడిసిఏ బి గ్రౌండ్‌లో నిర్వహించబడనున్నట్లు ఏసీఏ డిసేబిలిటీ క్రికెట్ కమిటీ చైర్మన్ రామన్ సుబ్బారావు, సభ్యుడు మరియు డీసీసీఏపీ కార్యదర్శి యడ్లపల్లి సూర్యనారాయణ తెలిపారు. ఈ విషయాన్ని వారు విడిసిఏ బి గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా ఐదు జోన్లకు చెందిన జట్లు పాల్గొననున్నాయి. వాటిలో సెంట్రల్ జోన్, ఈస్ట్ జోన్, నార్త్ జోన్, సౌత్ జోన్, వెస్ట్ జోన్ జట్లు తమ ప్రతిభను ప్రదర్శించనున్నాయి. టోర్నమెంట్‌లో పాల్గొనే దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులకు రాష్ట్రస్థాయి క్రీడాకారులకు సమానంగా వసతి, భోజనం, స్థానిక రవాణా, డ్రెస్సులు, ట్రోఫీలు తదితర అన్ని సదుపాయాలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సమకూరుస్తుందని వారు తెలిపారు. దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులకు ఇంతటి సదుపాయాలు కల్పిస్తున్నందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సాన సతీష్ బాబు మరియు అపెక్స్ కౌన్సిల్ సభ్యులకు డిఫరెంట్లీ ఏబుల్ క్రికెట్ కౌన్సిల్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీఏపీ ఎడ్వైజర్ రమణ, విశాఖ జిల్లా డిఫరెంట్లీ ఏబుల్ క్రికెట్ కమిటీ కార్యదర్శి వి. నరేష్ పాల్గొన్నారు.

# సిటీ ఇన్నోవేషన్ క్లస్టర్ కాంక్లేవ్ పోస్టర్ ఆవిష్కరణ




**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 16, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం సిటీ ఇన్నోవేషన్ క్లస్టర్ ఇన్స్టిట్యూట్ ఇండస్ట్రీ–ఇన్వెస్టర్స్ కాంక్లేవ్ పోస్టర్ను ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. పి. రాజశేఖర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ విద్యాసంస్థలు, పరిశ్రమల అధిపతులు, పెట్టుబడిదారులు మరియు స్టార్టప్ వ్యవస్థాపకులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ప్రాంతీయ ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేసే ప్రయత్నంలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ కాంక్లేవ్ను నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థులు పరిశోధకులలో ఆవిష్కరణలు, వ్యవస్థాపకత మరియు పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన చెప్పారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మార్గదర్శకత్వంలో, ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన 'ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్' మరియు సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 18వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. విద్యాసంస్థలు–పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని పెంచడం మరియు ఈ ప్రాంతంలోని స్టార్టప్ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కాంక్లేవ్ లో భాగంగా ప్యానెల్ చర్చలు, ప్రోటోటైప్ ప్రదర్శనలు, స్టార్టప్ ఇంటరాక్షన్లు మరియు నెట్వర్కింగ్ సెషన్లు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమంలో అకడమియా, పరిశ్రమలు, ప్రభుత్వం మరియు ఆవిష్కరణ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపాల్ ఆచార్య కె.సీతామాణిక్యం, డీన్లు ఆచార్య జి. ఎం.జె రాజు, ఆచార్య కె.రమా సుధ, యూనివర్సిటీ ఆచార్యులు, ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ అధికారులు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి యువజనోత్సవాల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల ప్రతిభ



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 16, మేజర్‌న్యూస్:** భారత విశ్వవిద్యాలయాల సంఘం మరియు సత్యభామ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 14వ తేదీ వరకు ఐదు రోజులపాటు చెన్నైలోని సత్యభామ విశ్వవిద్యాలయం లో నిర్వహించిన 39వ అంతర్ విశ్వవిద్యాలయాల జాతీయ యువజనోత్సవాలలో పాల్గొని, రంగోలిలో ద్వితీయ స్థానాన్ని, వక్తృత్వ పోటీలో నాల్గవ స్థానాన్ని సాధించి ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ పోటీలలో 142 విశ్వవిద్యాలయాల నుండి సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ఉత్సవాలలో రంగోలి పోటీలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విభాగానికి చెందిన పి. వేలాంగిణి – జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొంది షీల్డ్ ను, సిల్వర్ మెడల్ ను, మెరిట్ సర్టిఫికెట్ ను కైవసం చేసుకున్నారు. అదేవిధంగా వక్తృత్వ పోటీలో హిందీ విభాగానికి చెందిన ఇ. వికాస్ కుమార్ నాలుగవ స్థానాన్ని పొంది ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని పొందారు. ఈ జాతీయ స్థాయి యువజనోత్సవాలకు ఆంధ్ర విశ్వవిద్యాలయ టీం మేనేజర్ గా సెయింట్ ఆన్స్ కళాశాల సీనియర్ అధ్యాపకురాలు వై. అనసూయా దేవి వ్యవహరించారు. వీరిని సోమవారం జరిగిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్, ప్రిన్సిపాల్ ఆచార్య జాలాది రవి, హిందీ విభాగాధిపతి ఆచార్య ఎన్.సత్యనారాయణ, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల డీన్ ఆచార్య ఎస్. హరినాథ్, అసోసియేట్ డీన్ డాక్టర్ మేరీ సౌజన్య, ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి ఆచార్య డి.సింహాచలం తదితరులు అభినందించారు. యూనివర్సిటీ విద్యార్థులు అవకాశాలను వినియోగించుకుని, తమ ప్రతిభను చాటి, విశ్వవిద్యాలయ కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలని ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ ఆకాంక్షించారు.

# పంచాయితీ గ్రామాల్లో లో రైతన్న మీకోసం



**అనందపురం, మార్చి 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటుచేసిన రైతన్న మీకోసం కార్యక్రమం హలో భాగంగా సోమవారం ఆనందపురం మండలంలో గిడిజాల గండిగుండం కుసులివాడ గొట్టిపల్లి బోని మామిడిలోవ పెద్దిపాలెం వెల్లంకి గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సంధ్య రత్నప్రభ గొట్టిపెల్లి గ్రామాన్ని సందర్శించి ప్రకృతి వ్యవసాయం వినియోగం నీటి ఆధారిత పంటలు ఆవశ్యకత వ్యవసాయానికి కావలసిన మెలకువలు కీటకాలను నుండే వ్యవసాయాన్ని ఎలా కాపాడుకోవాలి ఎటువంటి మందులు పిచికారీ చేయాలి అనే విషయాలను రైతులకు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో రైతులు అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర బైకుల దొంగ అరెస్టు



**అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలపై అనకాపల్లి సీఐ జీ. ప్రేమ కుమార్ పర్యవేక్షణలో అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.సంతోష్ కుమార్ కి రాబడిన సమాచారం మేరకు పసుపులేటి రాము తండ్రీ మావూళ్ళు (లేట్), 25 సంవత్సరాలు, కాపు, బోర్వెల్ ఆపరేటర్, రెసిడెంట్ ఆఫ్ రావులపాలెం గ్రామం, మండలం, తూర్పు గోదావరి జిల్లా నేటీవ్ ఆఫ్ వాంబే కాలనీ, సీ–30, ఎస్ఎఫ్–3, అజిత్ నగర్, విజయవాడ అను నేరస్తుడిని సోమవారం ఉదయం సుమారు 11.00 గంటలు సమయంలో అనకాపల్లి పట్టణం, కొత్తూరు బ్రిడ్జి వద్ద అరెస్ట్ చేసి, ఆ నేరస్తుడి దగ్గర నుండి అనకాపల్లి కొత్తూరు బ్రిడ్జ దగ్గర అతని వద్ద నుండి బజాజ్ పల్సర్ 220 బైక్ నెంబర్ ఏపీ 39 ఎస్ఎఫ్ 4993 బ్లాక్ అండ్ రెడ్ కలర్ బైక్, గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రావణాపల్లి రిజర్వేయర్ దగ్గరలో దొంగతనం చేసిన ఒక ఏపీ 39 ఎస్ యూ 5564 నెంబర్ గల బజాజ్ కంపెనీకి చెందిన పల్సర్ బ్లాక్ కలర్ బైక్ ను స్వాధీనపర్చుకుని అతనిని కోర్టులో హాజరుపరుస్తున్నామని, అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో నిందితుడుపై ఆరు కేసులు ఉన్నాయని ఎస్ఐ సంతోష్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

# పద్మనాభం లో మార్చి 18వ తేదీన వైయస్ షర్మిల రెడ్డి పర్యటన



**పద్మనాభం, మార్చి 16, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కోరాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ విశాఖ జిల్లా అధ్యక్షుడు హాసిని వర్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి పేదవాడి కడుపు కొట్టి పెద్దవాడికి జేబు నింపే విధంగా ఈ పథకం పేరు మార్చి విబిజీ రాంజీ అని పేరు పెట్టి ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియని విధివిధానాలతో ఈ పథకాన్ని ముందుకు నడపాలని ప్రస్తుత ఎన్డీఏ గవర్నమెంట్ చూస్తుందని ఒకప్పటి మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకంలో ఉన్న అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రజలకు ఉపయోగపడేలా ఈ ఉపాధి హామీ పథకాన్ని నడపాలని దాని కొరకు ప్రజల వంతు వైయస్ షర్మిల రెడ్డి భీమిలి ఆనందపురం పద్మనాభం మూడు మండలాల్లో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ లబ్ధిదారులతో కోరాడ గ్రామంలో సభ వేదిక ఏర్పాటు చేసి మాట్లాడనున్నట్లు హాసిని వర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి ఎస్ రామకృష్ణ, పద్మనాభం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎమ్ వి వి సత్యనారాయణ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్ కరాటే కోచ్ గా గౌరీ ప్రియ ఎంపిక



**ఆరిలోవ, మార్చి 16, మేజర్‌న్యూస్:** ఇంటర్ యూనివర్సిటీ కరాటే ఛాంపియన్షిప్ 2025–26 పోటీలకు ఆరిలోవ శ్రీకాంత్ నగర్ కు చెందిన కె.గౌరీ ప్రియ ఉమెన్ కరాటే కోచ్ గా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఎస్ఏజిఈ యూనివర్సిటీలో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు భోపాల్ లో జరగనున్న కారాటే పోటీలకు ఉమెన్స్ కోచ్ గా గౌరి ప్రియ వ్యవహరించనున్నారు. దీనితో గౌరీ ప్రియను ఏ.యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎం.విజయ మోహన్. హెచ్ ఓ డి డాక్టర్ పల్లవి,కె.చిన్నారావు ప్రశాంశించారు. స్థానిక శ్రీకాంత్ నగర్ కాలనీ వాసులు వివిధ కరాటే మాస్టర్లు గౌరీ ప్రియాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అపోలో లోక్లిష్టమైన హైబ్రిడ్ శస్త్ర చికిత్స విజయవంతం



**ఆరిలోవ, మార్చి 16, మేజర్‌న్యూస్:** గుండెలో అవరోహణ బృహద్ధమని లో చీలిక కు సంబంధించిన ప్రమాదకరమైన వ్యాధికి నగరంలో మొదటిసారిగా అపోలో ఆసుపత్రి వైద్యులు క్లిష్టమైన హైబ్రిడ్ శస్త్ర చికిత్స జరిపి విజయం సాధించారు. ఈ విషయమై హెల్త్ సిటీలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వైద్య బృందం వివరాలను వెల్లడించారు. ఈ వ్యాధి వలన సాధారణంగా తీవ్రమైన ఛాతీ,వెన్నునొప్పి మరియు అధిక రక్తపోటుతో ఉంటుదని వైద్యులు తెలిపారు. ఈ లక్షణాలతో బాధపడుతున్న రోగికి డేవిడ్(43) కు శస్త్రచికిత్స చేసి అయోర్టిక్ రూటు మార్చి రోగి స్వంత అయోర్టిక్ వాల్వు అలాగే ఉంచారు.తరువాత రోగికి మళ్లీ ఛాతి నొప్పి, అధిక రక్తపోటు సమస్యలు కనిపించగా,.దీనికి పరిష్కారంగా హైబ్రిడ్ ఇంటర్వెన్షన్ చేయాలని నిర్ణయించి ఈ శస్త్రచికిత్సను డాక్టర్ చక్రధర్ పెద్ద ఆధ్వర్యంలో నిర్వహించారు.మొదటి దశలో మెడ రక్తనాళాలను డీబ్రాంచింగ్ చేసి మెదడు మరియు పై అవయవాలకు రక్త సరఫరా సురక్షితంగా ఉండేలా చేశారు.తరువాత క్యాథ్ ల్యాబ్లో స్టెంట్ గ్రాఫ్ను అమర్చి డిసెక్షను విజయవంతంగా సరిచేశారు.రోగి శస్త్రచికిత్స అనంతరం మంచి ఆరోగ్యంతో కోలుకొని 5 రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యారని వైద్యులు తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రధర్ పీడాడ, డాక్టర్ బారువా, డాక్టర్ పాణిగ్రహి, డాక్టర్ జైదీప్ త్రివేది, డాక్టర్ భార్గవి, అపోలో హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ మరియు ఇతర వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 'దివ్యాంగ శక్తి' పథకం ఈ నెల 18నుంచి అమలు




విశాఖసిటీ , మార్చ్ 16 మేజర్ న్యూస్: ఈనెల 18వ తేదీ సాయంత్రం నుంచి ఏపీఎస్ఆర్టీసీలో 'దివ్యాంగ శక్తి' పథకం అమలు చేయబడనున్నట్లు విశాఖపట్నం రీజనల్ మేనేజర్ శ్రీ బి. అప్పలనాయుడు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయిలో ఈ పథకాన్ని ప్రారంభించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో కూడా స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ప్రకారం 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత ఉన్న దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించబడుతుంది. ముఖ్యంగా సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఉంటుందని తెలిపారు. దివ్యాంగులు సంబంధిత ఏపీఎస్ఆర్టీసీ కౌంటర్ల వద్ద అవసరమైన ధృవపత్రాలు సమర్పించి ప్రత్యేక ఐడెంటిటీ కార్డు పొందవచ్చని, ఆ ఐడీ కార్డు ఆధారంగా కండక్టర్లు జీరో టికెట్ (దివ్యాంగ శక్తి టికెట్) జారీ చేస్తారని పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి విశాఖ జిల్లాలోని డ్రైవర్లు, కండక్టర్లకు ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగనున్నాయని చెప్పారు. జిల్లాలో ప్రధాన ప్రారంభోత్సవ కార్యక్రమం మద్దిలపాలెం సిటీ డిపోలో జరగనుందని, రాష్ట్రస్థాయి కార్యక్రమం అనంతరం సాయంత్రం సుమారు నాలుగు గంటల తరువాత ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని రీజనల్ మేనేజర్ అప్పలనాయుడు వెల్లడించారు.

# రేపటి నుంచి భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ తల్లి మహోత్సవాలు



భీమిలి, మార్చి 16, మేజర్‌న్యూస్: భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి తోలేళ్ళు(17-03-2026) సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ కార్యాలయం నందు అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రేపటినుండి ఎంతో వైభవంగా ప్రారంభమవుతున్న భీమిలి ఉత్సవాలకు అమ్మవారి భక్తులంతా కుటుంబ సభ్యులతో విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకోవాలని, గ్రామ పెద్దలు యువకులు వాలంటీర్స్ గా ఉంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలియజేసారు. 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు నూకాలమ్మ గుడి స్టేజ్ వద్ద, గంటస్తంభం స్టేజ్ వద్ద, బీచ్ దగ్గర గ్రంథాలయం స్టేజ్ వద్ద, చిన్న బజార్ స్టేజ్ వద్ద సినీ సెలబ్రిటీస్ తో డాన్స్ బేబీ డాన్స్ మరియు ఆర్కెస్ట్రా వంటి ప్రోగ్రాములు ఉన్నాయని, వాటితో పాటుగా అనేక నేల వేషాలు బల్ల వేషాలు కూడా ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు, గ్రామ పెద్దల యువకులు పాల్గొన్నారు.

# పెందుర్తి మహిళా పోలీసులతో సమీక్షా సమావేశం..

**– ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి, సీఐ సతీష్ కుమార్**





పెందుర్తి, మార్చి 16, మేజర్‌న్యూస్: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ గ్రామ -- స్వచ్ఛ వార్డు మహిళా పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ కె.వి. సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం చినముషిడివాడలోని రాజ్యలక్ష్మి కళ్యాణమండపంలో జరిగిన ఈ సమావేశంలో ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణతో పాటు పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా లేబర్ క్యాంపుల వివరాలు సేకరించడం, సీసీ కెమెరాల ఏర్పాటు, పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ, పటాకుల తయారీ మరియు నిల్వలపై సమాచారం సేకరణ వంటి అంశాలపై మహిళా పోలీసులకు మార్గదర్శకాలు ఇచ్చారు. అలాగే "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, గుర్తుతెలియని మృతదేహాలపై సమాచారం ఇవ్వడం, మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగించే వ్యక్తులు,గంజాయి సేవించి అల్లర్లు సృష్టించే వ్యక్తుల వివరాలు సేకరించడం, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమాచారం అందించడం వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు మరింత దగ్గరగా ఉండి వారి సమస్యలను వెంటనే తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి మహిళా పోలీసు తన పరిధిలో ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని,మహిళా పోలీసుల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచాలని చెప్పారు. ఈ సమావేశంలో మహిళా పోలీసులు పాల్గొని తమ పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు, సేకరించిన సమాచారాన్ని సీఐ సతీష్ స్పష్టంగా వివరించారు. అనంతరం వారికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు సీఐ అందిస్తూ వారికి భరోసా ఇచ్చారు.

# నగరవ్యాప్తంగా కట్టుదిట్టమైన తనిఖీలు

**– మాదకద్రవ్యాల రవాణాపై ప్రత్యేక నిఘా – ప్రధాన కూడళ్లలో పోలీసుల విస్తృత తనిఖీలు – విజిబుల్ పోలీసింగ్‌తో నేరాలకు చెక్ – సీపీ చర్యలకు ప్రజల నుంచి అభినందనలు – రాత్రి వేళల్లో కూడా గస్తీ పెంపు – పోలీసులతో ప్రజలు సహకరించాలన్న విజ్ఞప్తి**





విశాఖ క్రైం, మార్చి 16, మేజర్‌న్యూస్: విశాఖ నగరంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడంతో పాటు మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టే లక్ష్యంతో విశాఖ నగర పోలీసులు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ మరియు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల తో నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ చర్యలు కొనసాగుతున్నాయి. నగరంలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు, కాలనీలు మరియు సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలు నిర్వహిస్తూ నగరంలో నేరాల నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. పోలీసుల విజిబుల్ పోలీసింగ్ చర్యల వల్ల నగర ప్రజల్లో భద్రతా భావం పెరిగిందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కూడా పోలీసులు గస్తీ నిర్వహించడం వల్ల నేరాలు తగ్గే అవకాశముందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నగర భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టిన కమిషనర్ శంఖబ్రత బాగ్చి తీసుకుంటున్న చర్యలకు ప్రజలు విశేషంగా స్పందిస్తూ పోలీసులకు అభినందనలు తెలుపుతున్నారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా పోలీసులతో సహకరించాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద ఘటనలు లేదా వ్యక్తులపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# ఎట్టకేలకు దిడ్డి వద్ద చెక్ డ్యామ్ నిర్మాణం



రావికమతం, మార్చి 16, మేజర్‌న్యూస్: మండలంలో మేడివాడ పంచాయతీ దిడ్డి వద్ద నాలుగు లక్షల రూపాయల నిధులతో చెక్ డ్యామ్ నిర్మాణం అవుతుంది. ఏడాదిలో 300 రోజులు నీరు పారే కొండగెడ్డ కు అడ్డంగాచెక్ డ్యామ్ నిర్మించిన ఎడల 80 ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని రైతులు గత కొంతకాలంగా ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు. ఇటీవల చోడవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన మేడివాడ గ్రామానికి చెందిన గొర్లె సాంబశివ ఇదే విషయాన్ని ఎమ్మెల్యే కేఎస్ఎన్‌రాజు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు డుమా పిడికి ఈ విషయాన్ని తెలియజేశారు. గ్రౌండ్ రిపోర్ట్ తెప్పించుకున్న డుమా పీడీ చెక్ డ్యామ్ వలన అదనంగా పంటలు సాగవుతాయని ధ్రువీకరించి నిధులు మంజూరుకు శాఖ పరమైన ఆదేశాలు జారీ చేశారని శివ తెలిపారు. ఈ మేరకు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

# స్ఫూర్తి ప్రదాతలు వెటరన్ క్రీడాకారులు

### – నగర పోలీస్‌కమిషనర్ శంఖబ్రత బాగ్చి

**ఆరిలోవ, మార్చి16, మేజర్‌న్యూస్:** ఔత్సాహికులకు స్ఫూర్తిని కలిగించే వెటరన్ క్రీడాకారులను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. వృద్ధాప్యంలో కూడా యువ క్రీడాకారులకు ధీటుగా అనేక విభాగాల్లో పతకాలు సాధించడం గొప్ప విషయమన్నారు.మధ్య ప్రదేశ్‌లోని జబల్పూర్, థాయ్ లాండ్‌లో నిర్వహించిన నేషనల్, ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో పతకాలు సాధించిన వెటరన్ క్రీడాకారుల అభినందన కార్యక్రమం విశాఖలో ఒక ప్రైవేట్ హోటల్లో నిర్వహించారు. వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ హాజరై పతకాలు సాధించిన వెటరన్ క్రీడాకారులను,పలువురు జర్నలిస్టులను సత్కరించారు.ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ లు అందచేసి ఆశీర్వదించారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. వృద్ధాప్యం అన్నది శరీరానికే తప్ప, మనసుకి కాదన్నారు. నేడు రాష్ట్రాన్ని, దేశాన్ని ఏలుతున్న నాయకులు కూడా వయసు రీత్యా పెద్దవారేనన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. విశిష్ట అతిథి , టస్టు ఛైర్మన్ డాక్టర్ కమల్ బైద్ మాట్లాడుతూ వెటరన్ క్రీడాకారులకు సంపూర్ణ తోడ్పాటును అందిస్తున్నామన్నారు. అలాగే ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. జాతీయ,అంతర్జాతీయ పోటీల్లో వెటరన్ క్రీడాకారులు పతకాల పంట పండించడం అభినందనీయమన్నారు.వారిని స్ఫూర్తిగా తీసుకుని యువతరం కూడా క్రీడల్లో రాణించాలని అన్నారు. తమ ట్రస్టు ద్వారా మరిన్ని



కార్యక్రమాలను చేపట్టడానికి కృషి చేస్తామన్నారు. ట్రస్టీ నందూరి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇండియా మాస్టర్స్ సెక్రటరీ జనరల్ డాక్టర్ మంగ వరప్రసాద్, ట్రస్టీ సిహెచ్ శ్రీనివాసరాజు , వెటరన్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాత్రికేయులకు సత్కారం కాలంతో పరుగులు తీస్తూ, తమ వార్తలతో సమాజాన్ని జాగృతం చేసే పాత్రికేయుల సేవలు నిరుపమానమని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా పలువురు జర్నలిస్టులను వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రస్టు ఛైర్మన్ కమల్ బైద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి , ట్రస్టీ నందూరి రామకృష్ణ తదితరులు సత్కరించారు. కేవీ శర్మ(విశాఖ సందేశం), వివిఎస్ జగన్‌మోహన్(విశ్వ చిత్రకళ), కొణతాల శ్రీనివాస్(విశాఖ వాయిస్), ఎన్ అరుణ్ భాస్కర్(హరి) (ది ఇన్వెస్టిగేషన్) , ధవళేశ్వరపు రవికుమార్(లక్ష్యం), మేడిశెట్టి హరనాథ్(అక్షర పోరాటం), ఆర్ వెంకటరావు(మనపౌర సమాచారం) ,జీ ప్రసాద్(జర్నలిస్ట్ పవర్),పీ రవిశంకర్(నవతరం) తదితరులు సత్కారం అందుకున్నారు.

# ఈపీడీసీఎల్ లో 'పొట్టి శ్రీరాములు' జయంతి వేడుకలు

**విశాఖపట్నం, మార్చి 16, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ని పురస్కరించుకొని ఆ మహనీయునికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఘనంగా నివాళులర్పించింది. సోమవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి మాట్లాడుతూ.. గాంధీజీ ఆశయాలకు ఆకర్షితుడై ఇంజనీర్ ఉద్యోగాన్ని సైతం వదిలి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న పొట్టి శ్రీరాములు తుది శ్వాస వరకు జాతి ఐక్యత కోసం పోరాడి అమరజీవిగా చరిత్రలో నిలిచారన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి



శ్రీరాములు జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి.సూర్యప్రకాష్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.వి.రామకృష్ణ ప్రసాద్, సీజీఎం లు, వి విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, బి.అశోక్ కుమార్, ఎస్.రాజబాబు, ఎస్.విజయ్ ప్రతాప్, వి.జనార్ధనరావు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చేపల సాగులో చిట్టివలస మేటి

**భీమిలి, మార్చి 16, మేజర్‌న్యూస్:** మత్స్య సాగులో విశాఖ జిల్లాలోని చిట్టివలస పెద్ద చెరువు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఢిల్లీ రాష్ట్ర మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్వేత పేర్కొన్నారు. హర్యానా, ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న లిఫిక్ ( ఫిషరీస్ బిజినెస్ ఇంకబాషన్ సెంటర్ ) ఇన్క్యూబేషన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం భీమిలి మండలంలో ప్రత్యేక 'ఎక్స్‌పోజర్ విజిట్' నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన మత్స్యకారులు, పారిశ్రామికవేత్తల బృందం ఇక్కడి సాగు పద్ధతులను పరిశీలించింది.

### - తాటితూరు సొసైటీ పనితీరు అమోఘం

ఈ పర్యటనలో భాగంగా బృందం సభ్యులు తాటితూరు ఇన్లాండ్ ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీని సందర్శించారు. సహకార సంఘాల నిర్వహణలో, చేపల పెంపకంలో ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు అవలంబిస్తున్న ఆధునిక మెలకువలు తమను ఎంతో ఆకట్టుకున్నాయని ఇతర రాష్ట్రాల ప్రతినిధులు తెలిపారు. సింగనబంద, పొట్నూరు, పాండ్రంగి సొసైటీల పరిధిలోని చెరువులను సందర్శించి, అక్కడ చేపల ఎదుగుదల, మేత యాజమాన్యం మరియు వ్యాపార మెళకువలను అడిగి తెలుసుకున్నారు.



### - అనుభవాల మార్పిడి వేదికగా విజిట్

జమ్మూ కాశ్మీర్, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చిన మత్స్యకారులు, ఎగుమతిదారులు తమ ప్రాంతాల్లోని సాగు విధానాలను స్థానిక మత్స్యకారులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ మత్స్యకారుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు లిఫిక్ సంస్థ అందిస్తున్న సాంకేతిక సహకారాన్ని, శిక్షణ కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు (న్యూఢిల్లీ) మనోహర్, తుషార్, జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డి. మురళి, ఈశ్వర రాజు, మత్స్యశాఖ సహాయకులు , వివిధ సొసైటీల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ఇలాంటి పర్యటనలు మత్స్యకార రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తాయని అధికారులు ఆకాంక్షించారు.

## ఈపీడీసీఎల్ ఉద్యోగి కుటుంబానికి రూ.1 కోటి బీమా పరిహారం అందజేత



**విశాఖసిటీ, మార్చి 16, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు మరణించిన ఏపీఈపీడీసీఎల్ ఉద్యోగి కుటుంబానికి కార్పొరేట్ ప్రమాద బీమా కింద రూ.1 కోటి పరిహారం అందజేశారు. కాకినాడ సర్కిల్‌కు చెందిన పెద్దాపురం సెక్షన్‌లో జేఎల్‌ఎం గ్రేడ్–×× (ఎనర్జీ అసిస్టెంట్) గా పనిచేసిన అరుమిల్లి రామకృష్ణ గత ఆగస్టులో జరిగిన ప్రమాదంలో మరణించారు. ఆయనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ శాలరీ సేవింగ్స్ ఖాతాకు అనుబంధంగా ఉన్న ప్రమాద బీమా పరిహార మొత్తమైన రూ.1,00,00,000 (ఒక కోటి రూపాయలు) ను ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ గారి చేతుల మీదుగా నామినీ అయిన ఆయన తల్లి ఎ. సూర్య కుమారి గారికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట సమయాలలో ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాంకులతో కుదుర్చుకున్న కార్పొరేట్ శాలరీ ఖాతాలకు సంబంధించిన బీమా పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. సంస్థ ఉద్యోగుల సంక్షేమం పట్ల ఏపీఈపీడీసీఎల్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్.హరిబాబు, ఎస్‌బీఐ అమరావతి డీజీఎం అశోక్ వి. సోనునే, విశాఖపట్నం ఏజీఎం ఎస్.శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్లు ఏ.శ్రీనివాస్, ఎల్.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 37 వినతులు

### – ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్



**విశాఖసిటీ, మార్చి 16, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి విద్యుత్ సంబంధిత సమస్యలు 37 వచ్చినట్లు ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమంలో వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా విద్యుత్ సరఫరాకు సంబంధించి లో–వోల్టేజ్, విద్యుత్ లైన్ల మార్పు, విద్యుత్ బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, విద్యుత్ కనెక్షన్ మంజూరు, రూఫ్ టాప్ సోలార్, విద్యుత్ బిల్లులో పేరు మార్పు తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని సీఎండీ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు 9493681912 కు చాట్ చేయడం ద్వారా కూడా తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ టి.వి.సూర్యప్రకాష్, సీజీఎం వి.విజయలలిత, జీఎంలు ఎం.ఝాన్సీ, వి.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి



**-ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, మార్చి 16, మేజర్‌న్యూస్:**ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి మరువలేనిదని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సి వి ఏ పి ఆముదాలవలస యూనిట్ లో సోమవారం ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. ఆయన కృషితేనే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారని, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం పునరంకితమవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్ పర్సన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలి



**ఆమదాలవలస, మార్చి 16, మేజర్‌న్యూస్:**పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడి జి. నారాయణరావు, కొత్తవలస పశు వైద్య అధికారి డాక్టర్ బి. నీలిమ రైతులకు సూచించారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం లో భాగంగా 16 నుండి ఈనెల 29 వరకు అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసేందుకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. గాలికుంటు వ్యాధి టీకాలను పశువులకు సోమవారం కొత్తవలస, ఆమదాలవలస పశు వైద్య కేంద్రాల వద్ద వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి సోకిన పశువులకు జ్వరం రావడం నోటి నుండి చొంగలు వదలడం నోటి వెంబడి, కాలి గిట్టల మధ్య పుండ్లు రావడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి బారిన పడే పశువులు ఎండను తట్టుకోలేవని ఆహారం తీసుకోలేక నిరసించి పోతాయన్నారు. పాలిచ్చే ఆవులు పాల దిగుబడి తగ్గుతుందని, వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోయే ప్రమాదం ఉందని సూచించారు. పాలు తాగే లేక దూడలు మరణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. వ్యాధిని గుర్తించిన వెంటనే పశు వైద్యం సంప్రదించి వైద్య సేవలు అందిస్తే ఈ గాలికుంటు వ్యాధి నుండి పశువులు కోలుకుంటాయని చెప్పారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసి గాలికుంటు వ్యాధి టీకాలను వేసి పశువులు ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ టీకా కార్యక్రమంలో కొత్తవలస మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు గురుగుబెల్లి మోహనరావు వైద్య సిబ్బంది లలిత కుమారి పాల్గొన్నారు.

## టెక్కలి బీజేపీ కార్యాలయంలో ఘనంగా




**టెక్కలిమార్చి 16, మేజర్‌న్యూస్:**ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా టెక్కలి బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టెక్కలి మండల బీజేపీ అధ్యక్షుడు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు తెలుగు ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ మోర్చా ఉపాధ్యక్షులు బూర్ నరేంద్ర, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, నాగేంద్ర, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవిందపురం పిహెచ్సిలో 16 మందికి హెచ్ పివి వ్యాక్సిన్



**- హెచ్ పి వి వ్యాక్సిన్ తో క్యాన్సర్ కు చెక్ - వైద్యాధికారిణి డాక్టర్ వాహిని ప్రియాంక**

**వజ్రపుకొత్తూరు సంతబొమ్మాళి,మార్చి16,మేజర్‌న్యూస్** :వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ వాహిని ప్రియాంక, డాక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో 14 ఏళ్ల 16 మంది బాలికలకు సోమవారం హెచ్ పివి వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వాహిని ప్రియాంక మాట్లాడుతూ స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్‌కి కారణమైన హెచ్‌పీవీ నివారణకు వ్యాక్సినేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని తెలిపారు . హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) కారణంగా మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వస్తుందని, దీన్ని నివారించడానికి 14 ఏళ్లు నిండి 15 ఏళ్లలోపు బాలికలకు ఉచితంగా ఒక్క డోస్ టీకా అందిస్తున్నామన్నారు . టీకా వేసుకోవడం వలన హెచ్‌పీవీ వైరస్ కారణంగా స్త్రీలలో వచ్చే ప్రాణాంతక గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చని వివరించారు. ఇది స్వచ్ఛంద వ్యాక్సినేషన్ కార్యక్రమం కాబట్టి తల్లితండ్రులు అంగీకారంతో బాలికలకు టీకా ఇస్తామన్నారు. వ్యాధి సోకిన తర్వాత చికిత్స కోసం ఇబ్బంది పడడం కంటే ముందుగానే నివారించుకోవడం ఉత్తమమన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ నుంచి దాదాపు 98శాతం మేరకు రక్షణ కల్పిస్తుందని ఆమె సూచించారు. బాలికల ఆరోగ్య భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎవరికైనా హెచ్ పివి వ్యాక్సిన్ పై సమాచారం కావాలనుకుంటే గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులను, సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రేజేటి సుబ్రహ్మణ్యం, స్థానిక నాయకులు ఈశ్వర రావు, రమణ, గోపి, పాపారావు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కూటమి పాలనలో కుదేలైన రేషన్ వ్యవస్థ

**- కన్నీరు పెడుతున్న అన్నదాత - మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ధ్వజం**




పాతపట్నం ,మార్చి 16,మేజర్ న్యూస్:రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం పూర్తిగా గాలికి వదిలేశారని, ముఖ్యంగా పేదవాడికి అందాల్సిన రేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారగా, సాగు చేసిన పంటకు గిట్టుబాటు ధర లేక అన్నదాత కన్నీరుమున్నీరవుతున్నారని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జగనన్న ప్రవేశపెట్టిన 'ఇంటి వద్దకే రేషన్' విధానం ద్వారా వలంటీర్లు, ఎండీయూ ఆపరేటర్లు లబ్ధిదారుల ఇంటి ముంగిటకే సరుకులు అందించేవారని గుర్తు చేశారు. గతంలో మండలాలు, జిల్లా స్థాయిలో పనిచేసే ఆహార సలహా కమిటీలను ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించింది. మూడు నెలలకోసారి సమీక్షలు లేకపోవడంతో వ్యవస్థ అస్తవ్యస్తమైంది. పాతపట్నం నియోజకవర్గంలోని 217 రేషన్ షాపులపై అధికారుల పర్యవేక్షణ లోపించిందని, దీనివల్ల 81,204 మంది కార్డుదారులకు సరైన తూకంలో సరుకులు అందడం లేదన్నారు. రేషన్ వాహనాలను నిలిపివేయడంతో ముసలివారు, వికలాంగులు మళ్లీ పాత రోజుల్లాగే పనులు మానుకుని గంటల తరబడి క్యూలలో వేచి చూడాల్సి వస్తోందన్నారు. మొక్కజొన్న సాగు చేసిన రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. పంట చేతికొచ్చి రైతులు అమ్మకానికి సిద్ధంగా ఉన్నా, ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను తెరవకపోవడం దుర్మార్గమన్నారు. దళారీలు తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ రైతును నిలువునా ముంచుతున్నారని, దీనివల్ల ఎకరాకు రూ. 28,000 వరకు రైతు నష్టపోతున్నారని తెలిపారు. సాగు సమయంలో యూరియా అందించడంలో విఫలమైన ప్రభుత్వం, ఇప్పుడు మద్దతు ధర కల్పించడంలోనూ చేతులెత్తేసిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతును రాజును చేసింది. కానీ నేడు కూటమి ప్రభుత్వం రైతులను, పేదలను నట్టేట ముంచుతోంది.

## తిండిమి గ్రామంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం



**పాతపట్నం, మార్చి 16, మేజర్ న్యూస్:**తిడ్డిమీ గ్రామ పంచాయితీ పరిధిలో గల తిడ్డిమీ, సవర తిట్టిన గ్రామాలలో సోమవారం నాడు పశు సంవర్ధక శాఖ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రతినిధి తూలుగు ప్రవీణ్ మరియు టిడిపి నాయకులు శివాల చిన్నయ్య కలిసి ప్రారంభించారు. పాడి ఆవులు మరియు దూడలతో కలిపి మొత్తం 245 పశువులకు పశుసంవర్ధక శాఖ శాఖ సిబ్బంది గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. టీకాల కార్యక్రమాన్ని కొరసవాడ పశు చికిత్సలయం పశు వైద్యాధికారి డాక్టర్ పారసెల్లి అనిల్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొంచాడ హిమగిరి, కొంచాడ రుద్ర, కొత్తూరు వెంకట్రావు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 125 వ జయంతి ఘనంగా నిర్వహించారు





**– అనంతరం సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు**

**అచ్చుతాపురం మార్చ్ 16 మేజర్ న్యూస్:**అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఎలమంచి నియోజకవర్గం పరిశీలకులు బొండ జగన్నాథం , రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చుతాపురం మండలంలో ఈమధ్య అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న వారికి సీఎం సహాయ నిధి నుండి చెక్కులను అందించడం జరిగింది. అనంతరం అన్నదాత సుఖీభవ 3 వ విడత గా 6000 రూపాయలు రైతులకు నేరుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందించారు. ఈ అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని స్థానిక రైతులకు వివరించడం జరిగింది. అచ్చుతాపురం మండలం కు సంబంధించి 12,11,530 రూపాయలు విలువగల చిక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి లబ్ధిదారుల వివరాలు అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామానికి చెందిన గండి రమాదేవి కు 25000 రూపాయలు అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామానికి చెందిన నీరుకొండ నర్సింగరావు కు 100716 రూపాయలు అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామానికి చెందిన లాలం రాజుబాబు కు 152189 రూపాయలు అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామానికి చెందిన లాలం కొండలరావు కు 156299 రూపాయలు అచ్యుతాపురం మండలం ఏం జె పురం గ్రామానికి చెందిన గౌతు నర్సింగరావు కు 48114 రూపాయలు అచ్యుతాపురం మండలం ఏం జె పురం గ్రామానికి చెందిన పెనుగొండ రామమూర్తి కు 41450 రూపాయలు అచ్యుతాపురం మండలం గొర్లి ధర్మవరం గ్రామానికి చెందిన గొర్లి రమణమ్మ కు 41200 రూపాయలు అచ్యుతాపురం మండలం గొర్లి ధర్మవరం గ్రామానికి చెందిన గొర్లి బాలరాజు కు 35514 రూపాయలు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన శిష్టి వెంకట రామారావు కు 33066 రూపాయలు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన పిల్లా కల్యాణి కు 30028 రూపాయలు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన శిష్టి లక్ష్మీ కు 30028 రూపాయలు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన అప్పికొండ మేరీ తులసి కు 23613 రూపాయలు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన నారపురెడ్డి అనుష కు 23920 రూపాయలు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన కొల్లాటి మణి కు 25655 రూపాయలు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన గంగిరెడ్డి లక్ష్మీ కు 20000 రూపాయలు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన శిష్టి సంధ్య కు 23920 రూపాయలు అచ్యుతాపురం మండలం చీమలపల్లి గ్రామానికి చెందిన కర్రి తాతారావు కు 41601 రూపాయలు . అచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామానికి చెందిన పంచదార్ల చినమ్మలు కు 43584 రూపాయలు అచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామానికి చెందిన పంచదార్ల సింహాచలం కు 23920 రూపాయలుఅచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామానికి చెందిన సీరందాసు సుధీర్ కు 41981 రూపాయలు. అచ్యుతాపురం మండలం ఆవ సోమవారం గ్రామానికి చెందిన ఆనాల సూర్య కాంతం కు 153430 రూపాయలు అచ్యుతాపురం మండలం ఆవ రాజం గ్రామానికి చెందిన తేటకాల పవన్ కుమార్ కు 52134 రూపాయలు అచ్యుతాపురం మండలం పూడి మడక గ్రామానికి చెందిన వాడమొదల మణికంఠ కు 23400 రూపాయలు అచ్యుతాపురం మండలం పూడి మడక గ్రామానికి చెందిన మెరుగు బంగారమ్మ కు 50796 రూపాయలు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీలా తులసీరామ్,ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, పోనమల్ల కొండబాబు,వడిసిల శ్రీనివాసరావు, పతివాడ చిన్నయ్య నాయుడు,లాలం రాజు, సరగడం జగ్గప్పరావు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలు పరిష్కరించాలి



**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు**

**అచ్చుతాపురం మార్చ్ 16 మేజర్న్యూస్:**రైతుల సమస్యల పరిష్కరించాలని అచ్చుతాపురం మండల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల మహాసభ తిమ్మ రాజుపేట గ్రామంలో భీముని వెంకటేశ్వరరావు కాండ్రేగుల రామ సదాశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ఇటీవల రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు పై ప్రభుత్వం పీడీ



యాక్ట్ పెట్టి 45 రోజులు పాటు జైల్లో ఉండి వచ్చిన అప్పలరాజును సత్కరించారు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో రైతుల భూములను లాక్కొని రైతులకు భూములు లేకుండా కార్పొరేట్లకు ధారాధత్వం చేస్తున్నారు రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను మరింత దుర్భర పరిస్థితుల్లోకి నెట్టుతున్నారు యుద్ధం పేరుతో రైతులు పండించే వాణిజ్య పంటలకు ధరలకు అమ్ముకుంటున్నారని యూరియా దొరక్క ఎరువులు ధరలు పెరిగిపోతున్నాయి విద్యుత్ సంస్కరణ పేరుతో విద్యుత్ ధరలు పేరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విత్తన బిల్లు ,వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు ఆయ్యేశీత వరకు రైతుల అంతా పోరాడాలని జిల్లాలో మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని కొండకర్ల ఆవను ఆధునికరించి రైతులు, మత్స్యకారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకొని బెల్లం రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అనకాపల్లి టు అచ్చుతాపురం రోడ్డు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని రైతులు నిర్వాసితులు ఐక్యంగా రైతు సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు ,రైతు సంఘం నాయకులు దొడ్డి కృష్ణ, తనకాల జగ్గారావు, సన్యాసిరావు, బ్రహ్మాజీ కె సోమునాయుడు, ఎస్ రాము నాయుడు ఎస్ అప్పారావు బి శ్రీనివాసరావు ఎం.రవణ తది తరులు పాల్గొన్నారు.

## పార్టీ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత



**రావికమతం మార్చి 16 మేజర్న్యూస్ :** రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న మహిళలకు తమ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మండల కేంద్రం ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం స్థానిక సంస్థలకు చెందిన మహిళ ప్రజా ప్రతినిధులు సర్పంచ్, ఎంపీటీసీ లను ఆయన సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిపాలనలో మహిళల రక్షణ, సంక్షేమం కోసం చట్టాలను రూపొందించే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం ఉండాలని టిడిపి పార్టీ కోరుకుంటుదన్నారు. ఈ కారణంగానే చట్టసభలలో మహిళల రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి తమ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందని చెప్పారు రానున్న స్థానిక ఎన్నికలలో వార్డ్ మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు పోటీ పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండనాయుడు రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, టెలికం అడ్వైజరీ బోర్డు మెంబర్ గల్లా రాజేశ్వరరావు, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గుటాల చిన్న, మేడివాడ సూపర్ సర్పంచ్ వి మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడుదాం

**– మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు పిలుపు**



**దేవరాపల్లి, మార్చి 16, (మేజర్న్యూస్) :** ఎస్సీ, ఎస్టీల హక్కుల సాధనకై ఐక్యంగా కలిసి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని రైవాడ అతిథి గృహం వద్ద సోమవారం సంఘ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను 25 శాతంకు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో (సెక్షన్ 41) స్టేషన్ బెయిల్ రద్దు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన 28 రకాల ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తక్షణమే మంజూరు చేసి దళిత, గిరిజన వాడాలను అభివృద్ధి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రజలంతా అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మచ్చా రామారావు, ఉల్లి శ్రీను, కాటపల్లి సన్యాసిరావు, తెరపల్లి శ్రీరామ్, పల్లా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైట్స్ డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా రెండు వందల మంది అభ్యర్థులు హాజరు

**అచ్చుతాపురం మార్చ్ 16 మేజర్న్యూస్:**2026 మార్చి 16న క్రైట్స్విద్యా సంస్థలు మరియు వరుణ్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుండి 200



మందికి పైగా అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు.వీరిలో ఇంటర్వ్యూల అనంతరం సుమారు 50 మంది అభ్యర్థులు వివిధ పోస్టులకు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులు తమకు మంచి ఉద్యోగావకాశాలు లభించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ జాబ్ మేళాలో క్రైట్స్ విద్యా సంస్థల కరెస్పాండంట్ రెడ్డి చిరంజీవి వరుణ్ గ్రూప్ హెచ్ ఆర్ మేనేజర్ శ్రీ కె వి ఎస్ వి . ప్రసాద్ మరియు నరసింహ పాల్గొన్నారు

# వైసిపి పాయకరావుపేట బీసీ సెల్ అధ్యక్షులుగా కేసనకుర్తి వెంకట సత్యనారాయణ నియామకం.



**పాయకరావుపేట మార్చి 16 మేజర్‌న్యూస్:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట బీసీ సెల్ అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకులు కేసనకుర్తి వెంకట సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా కేసనకుర్తి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు పదవి కల్పించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు, రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు, జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, జడ్పిటిసి లంకా సూర్యనారాయణ, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, పార్టీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, ధనిశెట్టి బాబూరావు, జగతా శ్రీను, వైస్ ఎంపీపీ దనిశెట్టి మాధవి తిరుమలేశ్వరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు దనిశెట్టి సత్య మహేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**దేవరాపల్లి, మార్చి 16, (మేజర్‌న్యూస్)** : మండలంలోని బేతపూడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయం ఎస్ఓ కె.లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి ప్రవేశం కోసం 40 సీట్లు, ఇంటర్ ప్రథమ సంవత్సరానికి 40 సీట్లు ఉన్నాయని ఎస్ఓ పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థునులు ఏప్రిల్ ఒకటో తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాల కోసం స్థానిక విద్యాలయంలో సంప్రదించాలన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**అచ్యుతాపురం,, మార్చి 16 మేజర్‌న్యూస్:**పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పరీక్ష మొదలైంది. మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు పరీక్ష జరిగింది. మండలంలో పదవ తరగతి పరీక్షలకు 747 మంది విద్యార్థులుగాను 741 మంది హాజరుకాగా, 06 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అచ్యుతాపురం ఉన్నత పాఠశాలలో 284 మంది, హరిపాలెం జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాలలో 229 మంది, అచ్యుతాపురం గురుకుల బాలికల పాఠశాలలో 234 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మొదలయ్యాయి. నేటి నుంచి ఏప్రిల్ 1 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. నిర్దేశించిన సమయం కంటే ముందే విద్యార్థులు, వారికి తోడుగా తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాల వద్దకు వచ్చారు. గురుకుల బాలికల పాఠశాల వద్ద అచ్యుతాపురం ఎస్ఐ సుధాకర్ రావు, సిబ్బంది విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తర్వాత ఒక్కరిని పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించారు.

# అనకాపల్లి జిల్లా ఖేలో ఇండియా రగ్బీ జట్టు



**అచ్చుతాపురం మార్చ్ 16 మేజర్ న్యూస్:**రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా రగ్బీ పోటీల్లో పాల్గొనేందుకు అనకాపల్లి జిల్లా నుంచి 6 స్కూల్ జట్టులు సోమవారం భోగాపురం గ్రౌండ్ పాల్గొన్నాయి సెలక్షన్ కం టోర్నమెంట్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన1) అనిమిరెడ్డి అర్చన 2) ఎస్ కావ్య 3) ఎస్ లావణ్య 4) లాలం చైత్ర 5) వి.శరణ్య 6) కే.శివాని 7) జి సుధా 8) సిహెచ్. లికిత 9) పి. పవిత్ర 10) కే.హేమ 11) వైష్ణవి 12 ఎస్ . శ్రీ హాసిని స్టాండ్ బై లో కె.యశస్విని, కే .గంగా గ్రీస్మ , వై యోషిణి స్టాండ్ బై తో కూడిన 15 మంది ఎంపిక చేయడం జరిగింది అని నేషనల్ కోచ్ వెంకట్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జగదీష్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ పిల్లలకు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆయన కోరారు అదేవిధంగా క్రీడలు ద్వారా అనేక రంగాల్లో ప్రథమ స్థానం ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని ఆయన తెలిపారు అనంతరం జిల్లా జట్టుకి శుభాకాంక్షలు తెలియజేశారు వీరంతా మార్చి 19,20 తేదీన కర్నూల్ జిల్లా లో జరగబోతున్న రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా పోటీలకు వెళున్నారని అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎన్ వి జగదీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వెంకట్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి గణేష్ కోశాధికారి కూంద్రపు రమేష్, పి ఈ టి లు కిరణ్ ,శంకర్ శ్రీను ఎంపికైన క్రీడాకారులనుఅభినందించారు

# దేవరాపల్లి మార్కెట్లో చింతపండుకు తగ్గని గిరాకీ



**దేవరాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్** : దేవరాపల్లి వారాంతపు సంతలో చింతపండుకు విపరీతమైన గిరాకీ కనిపించింది. ఏజెన్సీ ప్రాంతాల నుంచి సరుకు తక్కువగా రావడంతో కొనుగోలు దారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చింతపండును కొనుగోలు చేశారు. సరఫరా తగ్గిపోవడంతో ధరలు కూడా గణనీయంగా పెరిగాయి.సంతలో పది కిలోల చింతపండు రూ.800 నుంచి రూ.1000 వరకు అమ్ముడైంది. సాధారణంగా దేవరాపల్లి మండలంలోని పలు గ్రామాల రైతులతో పాటు అనంతగిరి మండలంలోని ఏజెన్సీ గ్రామాల నుంచి గిరిజనులు చింతపండును తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. అయితే ఈ ఏడాది ఏజెన్సీ ప్రాంతాల్లో పంట తగ్గిపోవడంతో మార్కెట్‌కు సరుకు రాకపోవడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు పేర్కొన్నారు.

# కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గంలో రాంమూర్తి



**కొత్తూరు మార్చి 16(మేజర్ న్యూస్ ):**రాష్ట్ర కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా కొత్తూరు మండలానికి చెందిన మండా రామ్మూర్తి ని రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు సి హెచ్ కుమారస్వామి నియమించినట్లు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు తెలియ జేశారు. రాష్ట్ర కార్యవర్గం లో చోటు కల్పించెందుకు రామ్మూర్తి పేరును అధిష్టాన వర్గానికి సిఫార్స్ చేసినట్లు ఆయన వెల్లడించారు.భారతీయ జనతా పార్టీలో రామ్మూర్తి కి ప్రాధాన్యత కల్పించేందుకు బీజేపి అధిష్టానం నిర్ణయించిందని తేజేశ్వరరావు తెలిపారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనతోనే సమాజ పురోగతి



**– అచ్యుతాపురంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**అచ్చుతాపురం మార్చ్ 16 మేజర్‌న్యూస్:**అచ్యుతాపురం:అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్యుతాపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మహిళా



దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సీడీపీఓ కె.ఇందిరాదేవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే సమాజం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రుణ సౌకర్యాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు అభివృద్ధి సాధించేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు వచ్చి పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరెందరికో ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా ఎలా ఎదుగుతున్నారనే విషయాలను ఏపీఎం శ్రీనివాసరావు వివరించారు. గ్రామీణ మహిళా సంఘాలు, మండల మహిళా సమాఖ్య నాయకులు మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.మహిళలు సమాజంలో ఎదుర్కొనే సమస్యలు, వారికి అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని ఓఎస్సీ కౌన్సిలర్ మంజులవాణి వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను సీడీపీఓ కె.ఇందిరాదేవి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు సుహాసిని, పద్మావతి, అపరంజిని, అన్నపూర్ణ, డాక్టర్ శోభాగ్యలక్ష్మి, ఎంఈఓ(2) రజిని, సర్పంచ్ విమలకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం



**నక్కపల్లి మార్చ్ 16 మేజర్‌న్యూస్:**సోమవారం నుండి ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు తొలిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు స్థానిక మండల విద్యాశాఖాధికారి 1 కుంచంగి నరేష్ విలేఖరులకు తెలిపారు. మండలంలో నక్కపల్లి బాలురు ,బాలికల హైస్కూల్,గురుకులం,వేంపాడు ,గొడిచర్ల హైస్కూల్స్ కేంద్రాలుగా 5 సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మండలంలో పరీక్షల నిర్వాహణ పట్ల స్క్వాడ్ ఆఫీసరుగా విచ్చేసిన యలమంచిలి డిప్యూటీ డిఈవో పి.అప్పారావు ఆకస్మికంగా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు వేసవి దృష్ట్యా ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా త్రాగునీరు,వైద్యం,విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని,ఎప్పటికప్పుడు ఏర్పాట్లపై మోనిటరింగు చేస్తున్నామని విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన తెలియజేశారు

# రైతన్న మీకోసం కార్యక్రమానికి శ్రీకారం



**కొత్తూరు, మార్చి 16, మేజర్‌న్యూస్:** రైతన్న సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమానికి మండలంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసీ వర ప్రసాదరావు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రమైన, కొత్తూరు పంచాయితీ కొత్త కొత్తూరు లో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం లక్ష్యం గా ప్రభుత్వం పనిచేస్తుందని పంటలు అధిక దిగుబడులు సాధించేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు ద్వారా వ్యవసాయం చేయాలనీ సూచించారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని లోతుగెడ్డ సూచించారు.రైతులకు సాగునీరు అందించేందుకు కాలువలు సాగునీటి ప్రాజక్టులు నిర్మాణం చేపట్టి వ్యవసాయ రంగం బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో వంశధార ప్రాజక్టు పనులకు నిధులు మంజూరు సక్రమంగా మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేసేందుకు కృషిచేస్తుందని అన్నారు. అదేవిధంగా 2018 లో తెలుగుదేశం ప్రభుత్వం వంశధార వరదలు నుండి రైతాంగానికి నష్టం వాటిల్ల కుండా ఉండేందుకుకరకట్టలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా వైసీపీ ప్రభుత్వం చేసిన పనులు నిలిపి వేసిందని , ఐదు సంవత్సరాలు పనులు చేపట్టలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బత్తిలి నుండి ఆకులతంపర వరకు వరద గట్లు నిర్మానికి మూడువందల కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించిందన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. నూతన టెక్నాలజీ పై వ్యవసాయం చేయడానికి వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించా లని అన్నారు. రైతులకు అవసరమైన సమాచారం తెలుసు కోడానికి ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా పంటలు వివరాలు , మార్కెట్ ధరలు, వాతావరణ పరిస్థితులు తెలుసుకోవచ్చినని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కూటమి నేతలు యల్ లక్ష్మీనారాయణ నాయుడు , టోంపల వెంకటరావు వడమ శ్రీనివాసరావు, పడాల వెంకటకృష్ణ , చోడవరపు జ్ఞానేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎస్ ఎస్ సి తెలుగు పబ్లిక్ పరీక్షలు

**– జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు.**



**అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్:** జిల్లాలోని సోమవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు తెలుగు సబ్జెక్ట్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించబడిందని ?ల్లా పాఠశాల విద్యాశాఖా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సదరు పరీక్ష జిల్లాలోని 102 పరిక్షా కేంద్రాలలో నిర్వహించగా 20,518 మందికి గాను 20,443 మంది హాజరైయ్యారని, 75 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పిఠం అమరావతి వారు నిర్వహించిన ఓపెన్ స్కూల్ తెలుగు పరిక్ష 451 మందికి గాను 390 మంది హాజరై, 61 మంది పరీక్షకు హాజరు కాలేదని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి 7 పరిక్షాకేంద్రాలను, 7 స్క్వాడ్ బృందాలు 41 పరిక్షా కేంద్రాలను తనిఖీ చేయడమైనదని, పరీక్షల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనియ సంఘటనలు జరగలేదని, ప్రశాంత వాతావరణంలో ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలు, ఓపెన్ స్కూల్ మార్చి 2026 జరిగాయని జిల్లా విద్యాశాఖాదికారి, అనకాపల్లి అప్పారావు నాయుడు తెలియజేశారు.

# దేవరాపల్లిలో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభం



**దేవరాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్:** పంచాయతీ దేవరాపల్లిలో సోమవారం సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల వ్యవసాయ అధికారిణి ఎల్.వై.కాంతమ్మ ఆధ్వర్యంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. స్వర్ణాంధ్ర-- 2047 లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, తక్కువ నీటితో సాగు పద్ధతులు, తృణధాన్యాల సాగు మొదలగు అంశాలను గురించి వివరించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రకృతి వ్యవసాయం, పీఎండీఎస్ విత్తనాలు వినియోగించి భూమి సారాన్ని పెంచుకోవాలని సూచించారు. డోర్ టు డోర్ కాంపౌండ్ చేపట్టి రైతులకు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, దీవి శంకరరావు, కొల్లి ఈశ్వరరావు, గవిరెడ్డి దేముడునాయుడు(సింహ), స్థానిక వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను తప్పనిసరిగా వేయించాలి



**పాతపట్నం, మార్చి 16,మేజర్‌న్యూస్:**పాడి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారించేటటువంటి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు తమ యొక్క పాడి పశు వులకు తప్పనిసరిగా వేయించుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. మార్చి 16 వ తేదీ నుండి న ఏప్రిల్ 14 వ తేదీ వరకు పశు సంవర్ధక శాఖ వారు నిర్వహించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి సంబంధించినటువంటి పోస్టర్లను కాగువాడ గ్రామంలో ఆయన ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం నియోజవర్గం పరిధిలో అన్ని గ్రామాలలో గాలికొంటూ వ్యాధి టీకాలను పశుసంవర్ధక శాఖ వారు ఉచితంగా వేసున్నట్లు తెలియజేశారు. ఈ సదవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ూ్రాజుూ అధ్యక్షులు బండి రవి వర్మ, , కాగువాడ సర్పంచ్ నల్లి జగదీశ్వరరావు, టిడిపి నాయకులు మంచు కృష్ణారావు , మడ్డు రామరావు, కూటమి నాయకులు, కొరసవాడ పచ్చ చికిత్సలయం పశు వైద్యాధికారి డాక్టర్ పారసెల్లి అనిల్ పాల్గొన్నారు.

# అమరజీవి త్యాగం తెలుగు జాతికి శాశ్వత ప్రేరణ...

**– ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.**



**నరసన్నపేట మార్చి 16 మేజర్‌న్యూస్** :అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా నరసన్నపేట ఆర్ ఒ బి గెస్ట్ హౌస్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష, అంచెలంచెలుగా సంకల్పం తెలుగు జాతి చరిత్రలో అజరామరంగా నిలిచిపోయిందని కొనియాడారు. పొట్టి శ్రీరాములు మహోన్నత త్యాగానికి గుర్తింపుగా అమరావతిలో 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా ఈ విగ్రహం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.1952లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన విషయం గుర్తుచేసుకున్నారు. ఆయన త్యాగం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమై, చివరకు 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేందుకు మార్గం సుగమమైందని అన్నారు. భాషా ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కూడా ఆయన త్యాగం ప్రధాన కారణంగా నిలిచిందని పేర్కొన్నారు.నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం సాధ్యమైందని, తెలుగు జాతి చరిత్రలో ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని అర్చన అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, నరసన్నపేట, పర్లాం వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు శిమ్మ చంద్రశేఖర్ , కింజరాపు సత్యనారాయణ , మాజీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు , రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బెవర రాము , పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు,పీస కృష్ణ ,సరిపల్లి మధు ,కేలం చిరంజీవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతిరావు , జిల్లా తెలుగు నాడు ఫెడరేషన్ అధ్యక్షులు బలగ ప్రహర్ష , బతకల గోపి మరియు తహశీల్దార్లు, ఎంపీడీవోలు ,అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గర్వకారణం పొట్టి శ్రీరాములు త్యాగం

- ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిన మహానేతకు నివాళి
- 125వ జయంతి సందర్భంగా ఘన నివాళి
- పొట్టి శ్రీరాములు త్యాగం తరతరాలకు స్ఫూర్తి: ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, మార్చి16, మేజర్ న్యూస్** :అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ ఏడు రోడ్ల కూడలి లో గల విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష, అచంచల సంకల్పం తెలుగు జాతి చరిత్రలో అజరామరంగా నిలిచిపోయిందని కొనియాడారు.పొట్టి శ్రీరాములు మహోన్నత త్యాగానికి గుర్తింపుగా నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా ఈ విగ్రహం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.1952లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించారు. ఆయన త్యాగం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమై, చివరకు 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేందుకు మార్గం సుగమమైంది. భాషా ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కూడా ఆయన త్యాగం ప్రధాన కారణంగా నిలిచింది.ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం సాధ్యమైందని, తెలుగు జాతి చరిత్రలో ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పైడి శెట్టి జయంతి, నగర పార్టీ అధ్యక్షులు పాండ్రంకి శంకర్, ూ్రాజుఔ×ణజ డైరెక్టర్ పీఎంజే బాబు, ూ్రామీవీజు కార్పొరేషన్ డైరెక్టర్ ప్రధాన విజయరామ్,ఎస్సీ సెల్ స్టేట్ జనరల్ సెక్రటరీ రమణ మాదిగ, నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు పిరియా మాధవి, టౌన్ జనరల్ సెక్రెటరీ కోరాడ హరిగోపాల్, వార్డు ఇంచార్జీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పట్ల చిన్న చూపు తగదు.

➤విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వమే ఇళ్ళు నిర్మించి ఆదుకోవాలి ➤దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవుల వేణుగోపాల్



**పలాస, మార్చి 16, మేజర్ న్యూస్:**కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పట్ల చిన్న చూపు చూస్తోందని,అది తగదని, విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వమే గృహాలు నిర్మించి అందజేయాలని,జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ఆవుల వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి పోకల మోహన్ రావు డిమాండ్ చేసారు.సోమవారం విభిన్న ప్రతిభావంతుల హక్కుల జాతీయ వేదిక పిలుపు మేరకు పలాస తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.3 డిసెంబర్ 2025న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ఇంద్రదనస్సు ఏడు పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని,ఆ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు వరాలు ప్రకటించిన హామీలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో గల ప్రతీ దివ్యాంగుడుకు కనీసం 40 శాతం దాటిన వారికి ఈ నెల 18 నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని,రాష్ట్రంలో గల దివ్యాంగుల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.సమాజంలో ఆర్థిక ఇబ్బందులను,మానసిక ఒత్తుడులను,ఆరోగ్య సమస్యలను అనుభవిస్తూ సరైన ఉపాధి మార్గాలు లేక దిక్కుతోచని స్థితితో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వాపోయారు. సమాజంలో అందరితో పాటు విభిన్న ప్రతిభావంతులు గౌరవంగా జీవనం కొనసాగించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆర్ బి డబ్ల్యు డి చట్టం ప్రకారం 2016లో చట్టాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని .. కాని ఈ చట్టం వచ్చి సంవత్సరాలు గడిచినా ఇంత వరకు పూర్తిగా పటిష్టంగా అమలు జరగకపోవడం చాలా భాధాకరమైన విషయమని అన్నారు.మండలం మరియు మున్సిపాలిటీకి చెందిన ప్రతి దివ్యాంగుడుకు వివాహంతో సంబందం లేకుండా ఇండ్లస్థలాలు ఇచ్చి,ఇల్లు నిర్మించి అదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ప్రతీ దివ్యాంగుడుకు టిట్కో గృహాలు మొదటి అంతస్తులోనే మంజూరు చేయాలని,ప్రభుత్వ సంస్థలలో,ప్రైవేటు సంస్థలలో 5 శాతం ఉద్యోగాలకు కేటాయించి విభిన్న ప్రతిభావంతులను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.విభిన్న ప్రతిభావంతుల సామర్థ్యం బట్టి చదువులకు ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేయాలని, విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన ప్రత్యేక దివ్యాంగుల శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దివ్యాంగులకు సుప్రీంకోర్టు అదేశాల మేరకు ఆర్డినెన్స్ 1095 ప్రకారం ప్రతీ దివ్యాంగుడుకు ఇండ్ల స్థలాలు ఇచ్చి,ఇల్లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అది అమలు కావటం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు వస్త్రాలను పంపించడం జరిగిందని దివ్యాంగుల హక్కల చట్టం 2016 భారత రాజ్యాంగం 253 ప్రకారం ప్రతీ దివ్యాంగుడుకు ఇండ్ల స్థలం అందజేసి

# అమరజీవి మహోన్నతుడు



**మెలియాపుట్టి. మార్చి 16. మేజర్న్యూస్:**తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆత్మార్పణం చేసిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎంపీడీవో పీ .నరసింహ ప్రసాద్ అన్నారు. సోమవారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఆయన మాట్లాడుతూ....ఆంధ్రరాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం ఎంతో గొప్పదన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనలో భాగంగా తెలుగువారికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల అకుంఠిత ఆమరణ నిరాహార దీక్ష చేసిన పోరాటయోధుడు అతడేనన్నారు. గాంధీజీ బాటలో నడుస్తూ అహింసా మార్గంలో జీవిస్తూ తెలుగు ప్రజల కోసం తన జీవితాన్ని అర్పించిన త్యాగధ నుడు పొట్టి శ్రీరాములు అన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కల్పిస్తూ సంఘ సంస్కర్తగా పొట్టి శ్రీరాములు కృషి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో 58 రోజులు పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షకు చిహ్నంగా 58 అడుగులు కాంస్య విగ్రహాన్ని ప్రతి ష్టించి భావితరాలకు అమరజీవి త్యాగాన్ని తెలియజేసేలా శాశ్వత స్మృతివనం ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎంపీడీవో అప్పయ్య,ఎంఈఓ ఎస్. దేవేంద్రరావు, అనపాన నాగిరెడ్డి, జి. రామకృష్ణ, వనజాక్షి, మోహన్, వాసుదేవ్ ,అశోక్ ,సుహాసిని ,ప్రియాంక, సీనియర్ అసిస్టెంట్ హేమలత, జూనియర్ అసిస్టెంట్ హేమలత, కిరణ్ ,మురళి , శాంతమ్మ, మహిళ పోలీస్ భారతి, భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నాణ్యతను తల్లిదండ్రులకు తెలియజేయండి..



– ఎంఈఓ ఉప్పాడ శాంతారావు

**నరసన్నపేట, మార్చి 16, మేజర్న్యూస్:** నరసన్నపేట మండలంలోని పెద్ద పేట ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు సోమవారం తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల బోధన సామర్థ్యాలను పరిశీలించిన ఆయన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఉపాధ్యాయులు ఆసక్తికర బోధన అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు ఉమ్మడిగా కృషి చేయాలని, పాఠశాలలో విద్యార్థులను చేర్పించే విధంగా తల్లిదండ్రులను ఒప్పించాలన్నారు. మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు పనిచేస్తున్న విధానాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అనంతరము పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బలగలో మెగాజాబ్ మేళా

– యువతకు బంగారు అవకాశం: ఎమ్మెల్యే గొండు శంకర్




**శ్రీకాకుళం మార్చి 16 మేజర్న్యూస్:**మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ (డిఎల్టిసి) ఐటిఐ బలగ కేంద్రంలో ప్రముఖ టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ కంపెనీ ఆధ్వర్యంలో భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ మేళాలో ఐటిఐ, ట్విట్టర్ (ఫిట్టర్) మరియు మెకానికల్ ట్రేడ్స్‌లో చదివిన పురుషులు, స్త్రీలు పాల్గొనవచ్చని తెలిపారు. అదేవిధంగా టెన్త్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన మహిళలకు కూడా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కనీసం 18 సంవత్సరాలు వయస్సు పూర్తైన అభ్యర్థులు మాత్రమే హాజరుకావాలని సూచించారు.అర్హత కలిగిన అభ్యర్థులు తమ అడ్రస్ ప్రూఫ్, ఐడెంటిటీ ప్రూఫ్, అలాగే పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ జాబ్ మేళా ద్వారా మంచి సంస్థలో ఉద్యోగం పొందే అవకాశం లభిస్తుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభను చాటుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ ఆకాంక్షించారు. ఈ జాబ్ మేళా యువత భవిష్యత్తుకు దారితీసే కీలక వేదికగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**మెలియాపుట్టి. మార్చి 16. మేజర్న్యూస్:**రైతులు రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాకుళం టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్యనిర్వహణ కార్యదర్శి) అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మెలియాపుట్టి రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అభివృద్ధి కొరకు ప్రభుత్వం పంచ సూత్రాలు కార్యక్రమం ద్వారా రైతుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. రైతుల ఇంటి వద్దకు అధికారులతో కలిసి వెళ్లి రైతుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే రైతన్న మీకోసం కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకము ద్వారా రైతుల పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం 6000 రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలు పాటించి నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు తమ పంటలు పండించి అధిక ఆదాయం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏ ఈ ఓ. చిన్నింటి. ప్రభావతి, వి .ఎ ఏ.జరిత, మండల తెలుగు యువత అధ్యక్షులు బస్వ. పరమేష్ రెడ్డి, వీఆర్వో రాజ్ కుమార్,కొత్త . హిమంత్ , అనపాన.సురేష్ రైతులు కాళ్ళ కృష్ణారావు, బోను రాజారావు, బోనుఢిల్లీ, బోను కృష్ణారావు, బోను. రామారావు, పారమ్మ, జర్జాపు. సూరి, కొల్లి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరా నిలుపదల..



**నరసన్నపేట ,మార్చి 16, మేజర్న్యూస్ :** నరసన్నపేట మండలంలోని ఉర్లం 33 కెవి విద్యుత్ సబ్స్టేషన్, 33/11కేవీ దేవాది సబ్ స్టేషన్ లో 11కేవీ గోపాలపెంట ఫీడర్ పై ఆర్ డి ఎస్ ఎస్ వర్క్స్ నిమిత్తం ఫీడర్ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో గోపాలపెంట , పోతయ్యవలస , మడపం , బుచ్చిపేట గ్రామాల్లో ఉదయం 8:00 గం. నుండి మధ్యాహ్నం 2:00 గం. వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున తదితర ప్రాంతాల్లో విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించగలరని . ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ,జు.నరసింహ కుమార్ , ఎపీడీసీఎల్ , టెక్కలి డివిజన్ తెలియచేసినారు.

# బిజెపి ఆధ్వర్యంలో జనతా వారధి..

– ప్రజా సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఫిర్యాదు..



**శ్రీకాకుళం మార్చి 16 మేజర్‌న్యూస్** :ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం లభించేలా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు లిసిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం మంగళవారం నిర్వహించారుశ్రీకాకుళం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా సమస్యలను స్వీకరించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు..ఈ కార్యక్రమం లో జిల్లాలోని సమస్యలను,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు తెలియజేసి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని తెలిపారు.అలాగే జిల్లా లో బీజేపీ నాయకుల సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు అన్నిటిని బీజేపీ జనతా వారధి జిల్లా కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పనిచేస్తారు అని అన్నారు. ముఖ్యంగా ఈరోజు మా రాష్ట్ర పార్టీ సూచన మేరకు వసంత నవరాత్రులు,శ్రీరామనవమి ఉగాది ఉత్సవాల సందర్భంగా జిల్లాలో రామాలయాలు,అమ్మవారి మరియు గ్రామదేవత ఆలయాల్లో ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని, అలాగే ఉగాది సరుకుల కొనుగోలు జరిగే ప్రాంతాల్లో తగిన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రంఅందజేశారు..అనంతరం జిల్లా పరిషత్ లో 17 ప్రజా సమస్యలను పార్టీ లెటర్ హెడ్ ద్వారా వినతిపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి ,జిల్లా ప్రధాన కార్యదర్శి, జనతా వారధి కన్వీనర్ చింతు పాపారావు,జిల్లా ఉపాధ్యక్షులు బైరి అప్పారావు , జనతావారధి కో కన్వీనర్స్ నారాయణాశెట్టి కల్పన శ్రీనివాస్,ఎర్రగుంట్ల జగన్మోహన్ ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, జనతా వారధి కో కన్వీనర్ ధన్నాన మదన్ ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కిల్లి లక్ష్మణరావు ,బీజేపీ నాయకులు సెవ్వనా వెంకటేశ్వరరావు ,పండి యోగేశ్వరరావు ,సింగిడి వాసు,తదితరులు పాల్గున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కళింగ కోమట్లను ఓబిసి జాబితాలో చేర్పించాలి



**కోటబొమ్మాళి, మార్చి 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగాకళింగ కోమట్లను ఓ బి సి జాబితాలో చేర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని బి సి మంత్రి సవితను రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు కోరారు. సోమవారం సచివాలయంలోని మంత్రి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శ్రీకాకుళం జిల్లాలోని కళింగ కోమట్లను బి సి ధ్రువ పత్రాలు మంజూరు చేస్తున్నారని విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలోనూ, శ్రీకాకుళం జిల్లా నుంచి వలసలు వెళ్ళిన వారికి బి సి ధ్రువ పత్రాలు మంజూరి చేయడం లేదని, వారికి కూడా బి సి ధ్రువ పత్రాలు మంజూరి చేయాలని మంత్రి దృష్టికి గోవిందరాజులు తీసుకువచ్చారు.అలాగే కళింగ కోమటి కార్పోరేషన్ కు నిధులు కేటాయించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాలన్నీ నెరవేర్చే దిశగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం మంత్రిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే అమరావతి లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణలో కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీకాకుళం జిల్లా కళింగ కోమటి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# తెలుగు ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములు

**పలాస, మార్చి 16, మేజర్‌న్యూస్:**తెలుగు ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించిన త్యాగధనుడు,అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన త్యాగం చిరస్మరణీయమని పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల పలాస క్యాష్యు అసోసియేషన్ హాల్‌లో సోమవారం జరిగిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు నివాళి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ గతం మర్చిపోతే భవిష్యత్తు ఉండదు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాలని అన్నారు.పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని,వారి చరిత్రను మన పిల్లలకు,భవిష్యత్ తరాలకు తెలియ జేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె నొక్కిచెప్పారు.తెలుగు భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహారదీక్షకు గుర్తుగా మన రాజధాని అమరావతిలో 58 అడుగుల త్యాగమూర్తి విగ్రహం ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం గర్వకారణమని శిరీష పేర్కొన్నారు.ఇది ఆయన త్యాగానికి దక్కిన సరైన గౌరవమని కొనియాడారు.పొట్టి శ్రీరాములు ఒక కులానికో,ఒక మతానికో,ప్రాంతానికో చెందిన నాయకుడు కాదని,ఆయన యావత్ తెలుగు జాతి కోసం,సామాన్యుల హక్కుల కోసం పోరాడారని గుర్తుచేశారు.ముఖ్యంగా దళితుల హక్కుల కోసం,వారికి సమాన అవకాశాలు



కల్పించడం కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.నాయకులను కుల, మతాలకు అంటగడుతున్న నేటి రాజకీయ పరిస్థితులు బాధాకరమని, శ్రీరాములు వంటి నిస్వార్ధ నాయకులే మనకు ఆదర్శమని అన్నారు.తెలుగు జాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు పేరు నిలిచి ఉంటుందని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ తన ప్రసంగాన్ని ముగించారు. ఆమెతో పాటు పలువురు ముఖ్య నాయకులు,పలాస క్యాజు అసోసియేషన్ బృందం,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాల విక్రయ కేంద్రాల తనిఖీ



**కోటబొమ్మాళి, మార్చి 16, మేజర్‌న్యూస్:**ఇటీవలి కాలంలో రాజమండ్రిలో జరిగిన పాల కల్తీ ఉదంతం దృష్ట్యా రెండు రోజుల్లో రాష్ట్రంలోని పాల అమ్మకం దారుల వివరాలు సేకరించి ఇవ్వాలనీ, తనిఖీలు నిర్వహించాలని రాష్ట్ర సంచాలకులు డా. టి.దామోదరంనాయుడు తెలిపారు. దీనిలో భాగంగా నిమ్మాడలోని బల్క్ మిల్క్ కూలింగ్ కేంద్రమును, కోటబొమ్మాళిలోని పాల కేంద్రాలను తనిఖీ చేసి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలింగ్ యంత్రల నిర్వహణ లోపం వలన పాలు కల్తీ అయ్యి రాజమండ్రిలో సుమారు 15 మంది చనిపోయి, ఇంకా ముగ్గురు ప్రాణాపాయములో ఉన్నారని తెలిపారు. కావున రాష్ట్రంలోని లోని అన్ని పాల విక్రయ కేంద్రాలయినటువంటి పాల అమ్మకం దుకాణాలు, పాల కేంద్రాలు అయినటువంటి ప్రైవేట్, కోపరేటివ్ డైరీ సంస్థల దుకాణాలు, పాల సేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్స్ , మిల్క్ ప్లాంట్స్ చివరకు పాల అమ్మకం దారులను కూడా తనిఖీ చేయమని ఆదేశాలు అందినాయి. మరియు వారి వివరాలను కూడా పంపించమని కోరారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా అనుమతి తీసుకోబడిన సర్టిఫికెట్ పొంది ఉండాలి.పాలను నిల్వ చేసి అమ్మేవారు నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డు నిబంధనలకు లోబడియున్న కూలింగ్ పరికరాలను కొనుగోలు చేసి ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. చందక నరసింహులు, సహాయ సంచాలకులు డా. మందా లోకనాథము, నిమ్మాడ పశువైద్యాధికారి డా. ఎల్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు



**పోలాకి, మార్చి 16, మేజర్‌న్యూస్** :పోలాకి మండలం, మబగాం గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. పశువుల గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం (తేదీ:- 16-03-2026 నుంచి 14-04-2026 వరకు) నరసన్నపేట నియోజకవర్గంలోని మబగాం గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువుల ఆరోగ్య రక్షణకు టీకాలు ఎంతో ముఖ్యమని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. గాలికుంటు వంటి అంటువ్యాధులు వ్యాపించకుండా నివారించడంలో ఈ టీకా కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు, పిఎసిఎస్ ఛైర్మన్ దుంగ స్వామిబాబు, పర్లాం డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, రేగాన సత్యనారాయణ, చల్లవానిపేట సర్పంచ్ పంచిరెడ్డి రామచంద్రరావు, డాక్టర్ బి.పద్మప్రియ, మల్లేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా నేతను కోల్పోవడం బాధాకరం

**పలాస, మార్చి 16, మేజర్‌న్యూస్:** తంతి తపాలా ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు కె.గణపతి వంటి మహానేతను కోల్పోవడం బాధాకరమని ఎస్ పి ఎం కె.రాజేష్ అన్నారు.కాశీబుగ్గ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో సోమవారం ఎస్ పి ఎం. కె.రాజేష్ అధ్యక్షతన ఇటీవల అకాల మరణం చెందిన డిపార్ట్మెంట్ తపాలా ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు మరియు జిల్లా డిపార్ట్మెంట్ తపాలా ఉద్యోగుల డివిజన్ కార్యదర్శి కె. గణపతి సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ పట్ల నిబద్ధతతో సభ్యుల



సమస్యల పట్ల అనునిత్యం అధికారులతో చర్చించి ముక్కుసూటిగా ప్రశ్నించే తత్వం కలిగిన మహా నేతను కోల్పోవడం చాలా బాధాకరం అని అన్నారు. శ్రీకాకుళం లో ఈ నెల 22వ తేదీన రాష్ట్ర సంఘ నాయకుల ఆధ్వర్యంలో భారీ సంతాప సభ నిర్వహిస్తున్నట్టు జి డి ఎస్ ఉద్యోగుల రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ .నందికేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు జె. రాము, ప్రకాష్ రావు, చరణ్, సుష్మ, వెంకటరమణ, రాజశేఖర్,అక్కుపల్లి, పలాస,ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తపాలా ఉద్యోగుల పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు బొండా అప్పలరాజు చేయూత



– కొండుపాలెం నుంచి పరీక్షా కేంద్రాలకు ఉచిత ఆటోలు ఏర్పాటు.

**అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండుపాలెం గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు మండల కో–అప్షన్ సభ్యులు, గ్రామ ఎంపీటీసీ బొండా అప్పలరాజు సొంత నిధులతో పరీక్షలకు అవసరమైన మెటీరియల్స్ సమకూర్చడంతో పాటు ఆయా పరీక్షా కేంద్రాలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులకు కల్పించారు. సోమవారం గ్రామం నుంచి 30 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు బొండా అప్పలరాజు కల్పించిన ఉచిత ఆటో సదుపాయంలో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు ఈ విధంగా ఆటో సౌకర్యం కల్పించి టెన్త్ విద్యార్థులకు తన వంతు సాయం చేస్తున్నానని అన్నారు. కొండుపాలెం గ్రామం నుంచి పరీక్షా కేంద్రాలకు సరియైన రవాణా సౌకర్యం లేదని, విద్యార్థులకు పరీక్షల సమయంలో రవాణా సమస్యలు తలెత్తకుండా విద్యార్థులకు ఉచిత ఆటో సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. 2018 నుంచి 2025 వరకు స్కూల్ కమిటీ చైర్మన్ గా బొండా ఉమా అప్పలరాజు ఆధ్వర్యంలో గడచిన ఎనిమిదేళ్లలో విద్యార్థులు ఫస్ట్ క్లాస్లోనే పాసవ్వడం జరుగుతుందని, ఈ ఏడాది కూడా శతశాతం విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లోనే పాస్ అవ్వాలంటూ 30 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన మెటీరియల్ ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ గనిరెడ్డి అప్పారావు(బుజ్జి), గనిరెడ్డి శ్రీరాములు, కసిరెడ్డి ప్రసాద్, గనిరెడ్డి శ్రీను, సాలాపు నర్సింగరావు, బలిరెడ్డి రామకృష్ణ, స్కూల్ హెచ్ఎం ఆనందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుంచి పడి కల్లుగీత కార్మికుడు మృతి



**మాకవరపాలెం మార్చి 16, మేజర్‌న్యూస్:**మాకవరపాలెం మండలంలో సోమవారం విషాద సంఘటన చోటుచేసుకుంది .మండలం లో జీ.వెంకటాపురం గ్రామానికి చెందిన పోలవరపు రాంబాబు (45) అనే కల్లుగీత కార్మికుడు తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. సోమవారం ఉదయం జీవనోపాధి కోసం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో ఈ ఘటనతో విషాద వాతావరణం నెలకొంది.

## ఎంపీడీఓ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి



**మాకవరపాలెం మార్చి16, మేజర్‌న్యూస్** :మాకవరపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చాయసుధ అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. ఆయన చేసిన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, అలాంటి త్యాగమూర్తులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మేరీ జోన్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం



– జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.

**అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్:** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం తన ప్రాణాలనే అర్పించిన మహనీయుడు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరై, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ?ఎస్పీ మాట్లాడుతూ ?తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, భాషా ప్రాతిపదికన ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాలని ఆయన చేసిన ఆమరణ నిరాహార దీక్ష భారత చరిత్రలో అజరామరమన్నారు. మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ సత్యం, అహింస, హరిజనోద్ధరణే ధ్యేయంగా జీవించిన గొప్ప వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారి హక్కుల కోసం పోరాడి, ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్ర సాధనకు మార్గదర్శకులుగా నిలిచిన ఆయన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ నివాళులర్పించిన వారిలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణితో పాటు ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, వెంకట నారాయణ, ప్రేమ్ కుమార్, రమేష్, కృష్ణ, ఎస్సైలు రమణయ్య, సురేష్ బాబు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటిరోజు పది పరీక్షకు ముగ్గురు డుమ్మా



**రావికమతం మార్చి 16 మేజర్‌న్యూస్** : మొదటిరోజు సోమవారం పదవ తరగతి పరీక్షకు ముగ్గురు విద్యార్థులు డుమ్మా కొట్టారని ఎంఈఓ 2 బ్రహ్మాజీ తెలిపారు. మండలంలో 9 హైస్కూలు మూడు ప్రైవేటు స్కూలు కేజీబీవీ మరుపాక మోడల్ స్కూల్ లకు చంద్ర 757 మంది ఈ ఏడాది 10 వ తరగతి పరీక్షలు కు దరఖాస్తు చేసుకున్నారు. వీరులో సోమవారం ముగ్గురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయ్యారని చెప్పారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఎటువంటి అపస్రుతులు దొరలేదని వివరించారు.

## ఘనంగా నూకంభిక ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు.



**అనకాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్:** స్థానిక తాకాశి వీధిలో సుమారుగా 216 సంవత్సరాల చరిత్ర కల్గిన, పుట్టలో స్వయంభూగా వెలసిన శ్రీ నూకంభిక అమ్మవారు జాతర, కొత్త అమావాస్య సందర్భంగా సోమవారం ఆలయ వద్ద తాకాశి వారి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి గరఖలు, అమ్మవారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త తాకాశి కన్నబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాసి కిషోర్, తాకాశి వీధి పంచాయతీ పెద్దలు, ఉత్సవ కమిటీ, సభ్యుల, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, పాల్గొన్నారు. తాకాశి కొండల రావు, తాకాశి సూర్యారావు, బేతి ఈశ్వర రావు, బోయిన వరహాలు, తాడి రామకృష్ణ, గంగుపాం మహేష్ దొర, తాకాశి సత్యం దొర, తాకాశి నాగేష్, తాకాశి విశ్వేశ్వరావు, అదట రమణ బాబు, పలక చంటి, దొండ రామారావు, తాకాశి కిషోర్, తాకాశి నరేష్, తాకాశి అనిల్, కారుకొండి కన్నా, పల్లెల సురేష్, బలిరెడ్డి సత్య, చింతల నవీన్, అశోక్, తాకాశి వీధి ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఏ.కొత్తపల్లిలో నూకాంబిక అమ్మవారి ఉత్సవాలు



**దేవరాపల్లి, మార్చి 16, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామంలో శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర, ఉగాది సంబరాలు ఈనెల 17 నుంచి 19 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకట రమణ తెలిపారు. 17న మంగళవారం 4 గంటల నుంచి తోలేల్లు ఉత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. 18న అమ్మవారికి ధూప దీప నైవేద్యంతో ప్రత్యేక పూజలు జరుగుతాయి అన్నారు. అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి అమ్మవారి అనుపు మహోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందన్నారు. 19న ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, సర్పంచ్ సత్య వెంకటరమణ తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా భారీగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఎం. అలమండ, కాశీపురం, నాగయ్య పేట తదితర గ్రామాలలో నూకాంబిక అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.

## 84వ వార్డు లో అభివృద్ధి పనులు కు శంకుస్థాపన



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 16, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అనకాపల్లి 84 వ వార్డు పరిధిలో సుమారు 10.50 కోట్ల రూ”తో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సారధ్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలు సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జీవీఎంసీ, సిరసపల్లి సీతారామ గుడి వద్ద సిసి రోడ్డు మరియు కాలువ నిర్మించుట, స్మశానవాటికకు ప్రహరీ గోడ కొరకు ప్రారంభోత్సవం, సిరసపల్లి సచివాలయం ముందు ఎన్టీఆర్ కాలనీ జంక్షన్ నుండి పోర్టు కాలనీ బస్ స్టాప్ వరకు కాలువ, మరియు కళ్యాణ మండపం మిగిలి ఉన్న పనుల నిర్మాణం నకు ప్రారంభోత్సవం, లి కేఎన్ఆర్ పేట ఆర్ సీ సి కాలువలు, కమ్యూనిటీ హాల్, వాటర్ ట్యాంక్, జి.వి పైప్ లైన్, ఓపెన్ జిమ్ నిర్మాణం కొరకు శంకుస్థాపన, కొత్తపేట రామాలయం నుండి ఎన్ హెచ్16 రోడ్డు వరకు రోడ్డు మరియు కాలవలు, కల్వర్టులు నిర్మాణం నకు శంకుస్థాపన కొప్పాక నందు ఎస్ డబ్ల్యు కాలవ హిందూ క్రిస్టియన్ స్మశాన వాటిక ప్రహరీ గోడ, ఓపెన్ జిమ్ మరియు సిసి రోడ్లు నిర్మాణం కొరకు శంకుస్థాపన, రింగ్ రోడ్ నుండి మార్కెట్ యార్డ్ గేట్ వరకు బీటీ రోడ్ వెడల్పు చేయడం కాలువలు, ఫుట్ పాత్ కొరకు అభివృద్ధికి శంకుస్థాపన, స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాల్ నుంచి హిమ శేఖర్ డిగ్రీ కాలేజ్ వరకు బిటి రోడ్డు, రీలయింగు మరియు ఆర్ సిసి కాలువ, ఇతర అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో 84వ వార్డ్ కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీల బాబు , జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తి , జీవీఎంసీ అధికారులు, 84 వార్డ్ జనసేన పార్టీ ఇంచార్జ్ చేబ్రోలు దుర్గ ప్రసాద్ , 84 వార్డు కూటమి నాయకులు, పాల్గొన్నారు.